ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

#

*శుక్రవారం, మార్చి 2, 2001*

వాల్యూం -- III సంబరు -- 1

శకసంవత్సరము - 1922, ఫాల్గుణ -11

*FRIDAY, THE 2nd MARCH, 2001*

VOL-- III No. 1

11 - PHALGUN , 1922 - S.E.

**#**


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : పదమూడవ రోజు )
## శుక్రవారము, మార్చి 2, 2001
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరో అవర్

4. సభా కార్యక్రమము

5. అర్జీల సమర్పణ

6. ప్రభుత్వ బిల్లులు
   1. 2001, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్) (సవరణ) బిల్లు
   2. 2001, ఆంధ్రప్రదేశ్ బొర్స్టల్ పాఠశాలల (సవరణ) బిల్లు

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   రాష్ట్రంలో నాఫ్తా ఆధారిత ఐ.పి.పిల నుండి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసినందు వల్ల ఎపిజెన్‌కో ఎ.పి. ట్రాన్స్‌కోలకు వచ్చిన నష్టాలను గురించి

---------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

SRI K.R.SURESH REDDY (Balkonda) : In the name of privatisation, all the Government jobs have fallen vacant. Most of the S.C., S.T. backlog posts are not being filled up. This is a call for social justice.

MADAM SPEAKER: Please resume your setas.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) : అధ్యక్షా, నవంబర్‌లో రూ.89కోట్లను సెంట్రల్ గవర్నమెంట్ ఇక్కడికి పంపిస్తే, ఇప్పటివరకు వీళ్లు ఆ డబ్బును వినియోగించుకోలేదు, స్కాలర్‌షిప్స్ ఇవ్వలేదు.

మేడమ్ స్పీకర్: ప్రతిరోజూ ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తున్నారు. అన్ని పార్టీలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్స్ ఒప్పుకుంటే రోజూ మనకున్న బిజినెస్‌ను పోస్ట్‌పోన్ చేసి ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్‌పై మనం డిస్కస్ చేసుకుందాం . మీరంతా ఓ.కె. అంటే

నాకెటువంటి అభ్యంతరం లేదు. ప్రతిరోజూ ఉదయం గం . 8.30 నిముషములకు క్వశ్చన్ అవర్ మొదలు కావలిసి వుంటే ఏ రోజు కూడా ఆవిధంగా జరగడం లేదు. మీరు ప్రతిరోజు ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్ ఇస్తున్నారు, ఒక్కొక్క రోజు అయితే రెండు, మూడు ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్ కూడా ఇస్తున్నారు.

డా .వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి (పులివెందల) ః అయితే ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్‌కు సంబంధించి వున్న ప్రొవిజన్‌ను రిమూవ్ చేద్దామంటారా మేడమ్ .

MADAM SPEAKER: No, I do not want to remove. ఇచ్చిన టువంటి ఎడ్జోర్న్‌మెంట్ మోషన్స్ చాలా ముఖ్యమైనవని గౌరవసభ్యులందరూ అనుకుంటే వాటిపై డిస్‌కస్ చేయడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డిః రూ.89కోట్లు సెంట్రల్ గవర్నమెంట్ నుంచి నవంబర్‌లో వస్తే ....................

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhar Reddy and others regarding misleading statements by the Government in filling up vacant posts and backlog S.C., S.T. posts and imposing various curbs on the employees on the plea of the administrative reforms has been disallowed. Now let us go to Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కరీంనగర్ జిల్లాలో రోడ్లకు మరమ్మత్తులు

### క్వశ్చన్ నెం . 111(1568)

సర్వశ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి) , జె.రత్నాకర్‌రావు (బుగ్గారం) , ఎ .విఠల్‌రెడ్డి (రామాయంపేట) , డి.శ్రీధర్‌బాబు (ఘనాపూర్) , టి .జీవన్‌రెడ్డి (జగిత్యాల) ః గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) కరీంనగర్ జిల్లాలో మోటారు వాహనాల రాకపోకలకు అనువుగా లేని ఆర్ అండ్ బి రోడ్ల కనీస మరమ్మత్తుల కోసం ఎటువంటి నిధులను కేటాయించని విషయం నిజమేనా?
ఆ) అయితే, సదరు రోడ్లను మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి( శ్రీ కె.విజయరామారావు)**

అ) అవునండీ. 2000-2001లో కరీంనగర్ జిల్లాలోని రోడ్ల నిర్వహణకు నిధులను కేటాయించడమైనది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ బొమ్మా వెంకటేశ్వర్:** ఆనరబుల్ స్పీకర్, ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి 1999-2000 సంవత్సరానికి రాష్ట్రంలో, ప్రత్యేకంగా మా కరీంనగర్ జిల్లాకు ప్రభుత్వంవారు ఒక్క పైసా కూడా కేటాయించలేదు. మానవ శరీరంలో ఎన్ని రంధ్రాలుంటాయో, అన్ని పాట్ హోల్స్ ఈ ఆర్ అండ్ బి రోడ్స్‌లో డెవలప్ అయ్యాయి. రోడ్లకు షార్ప్ ఎడ్జెస్ వుండడం వల్ల టూ వీలర్స్ నడిపే వారు క్రిందపడి చనిపోయిన దుస్సంఘటనలున్నాయి. ఫోర్ వీలర్స్ బ్యాలెన్స్ అవుట్ అవుతున్నాయి. ఎడ్లబండ్లు పోవడానికి వీలు లేని పరిస్థితి వుంది. రోడ్డు ప్రక్కన గ్రావెల్ వుండే పరిస్థితి లేదు. రూ.300 కోట్లు ఖర్చు చేసి వేసిన కరీంనగర్-హైదరాబాదు రాజీవ్ రహదారికి సంబంధించి 100 ఫీట్లుండే బి.టి .రోడ్డును బుషెస్ పెరిగి దాన్ని 40ఫీట్స్‌కు తగ్గించాయి. ఆ జంగిల్‌ను క్లియర్ చేయడానికి డబ్బులు ఇవ్వలేని పరిస్థితి వుంది. కరీంనగర్ వద్ద మానేరు బ్రిడ్జి వుంది. అయితే కొత్త బ్రిడ్జి వచ్చిందని చెప్పి దాన్ని ఎబాండన్ చేశారు. ఆ బ్రిడ్జిలో తుమ్మచెట్లు, ఇతర రకాల చెట్లు పుట్టుకొచ్చాయి. వీటన్నింటిని క్లియర్ చేసి ఆ బ్రిడ్జిని కంటిన్యూ చేయమని కోరాం, కాని దాన్ని మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి లేదు. ఇందుర్తి వద్ద రైతులందరూ కలసి 100 ఫీట్ రోడ్డును డెవలప్ చేశారు, వారికి కూడా డబ్బులు ఇవ్వలేదు. అదేవిధంగా ఆర్‌టిసి బస్టాండ్ ప్రక్కన ఒక ఇరిగేషన్ వెల్ వుంది, దాని మూలంగా 100 ఫీట్స్ వున్న రోడ్ 40 ఫీట్స్ అయింది, అందువల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయి, వాహనాలు అందులో పడిపోయే ప్రమాదం కూడా వుంది. ఈ విషయం గురించి మేము ఎన్నో సార్లు సబంధిత అధికార్ల దృష్టికి తీసుకొచ్చినా చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా ఇఎన్‌సి ను, మంత్రిగారిని కూడా కలిశాము, అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

పంచాయితీ రాజ్ రోడ్స్‌కు సరైన నిర్వహణ ఉండదని చెప్పి వాటిని ఆర్ అండ్ బికి ఇస్తున్నారు. దురదృష్టకరమేమంటే ఆర్ అండ్ బి రోడ్లకన్నా పంచాయితీ రాజ్ రోడ్లే బాగుంటున్నాయి. But the roads taken over by R&B Department are much worse అని అనిపిస్తోంది. కోయల్ మండల్ నుంచి సముద్రాల వరకు పోయే ఒక రోడ్డును ఆర్ అండ్ బి వారు టేకప్ చేశారు. అయితే ఏవో కారణాల వల్ల మళ్లీ తిరిగి దాన్ని పంచాయితీరాజ్ వారికి అప్పజెప్పారు. అదేవిధంగా నార్మల్‌గా రోడ్స్ మెయిన్‌టెనెన్స్ గాని, రోడ్స్ లేయింగ్‌గాని density of population and traffic flow ను బట్టి వుంటుంది గాని but not on the political considerations. అయితే పాప్యులేషన్ బేసిస్, ట్రాఫిక్ బేసిస్ మీద కాకుండా పొలిటికల్ కన్సిడరేషన్స్ మీద రోడ్లు వేయడం జరుగుతోంది . దయచేసి ఆర్ అండ్ బి వారు పంచాయితీ రాజ్ వాళ్లనుంచి టేకోవర్ చేసిన రోడ్లను వైడెనింగ్ చేసి సరిగా మెయిన్‌టెయిన్ చేయాలని కోరుతున్నాను. రోడ్లు సరిగా లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల ప్రక్కన వున్న వెల్స్‌ను పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె . విజయరామారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలో మోటారు వాహనాల రాకపోకలకు అనువుగా లేని ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తుల కోసం ఎటువంటి నిధులను కేటాయించని విషయం నిజమేనా? అని అడిగితే, లేదండీ, నిధులు కేటాయించామని చెప్పాం . కరీంనగర్ జిల్లాలో వాహనాల రాకపోకలకు అనువుగా లేని రోడ్ రాజీవ్ రహదారి కాదు. వారు చెప్పిన విషయాలను నేను నోట్ చేసుకున్నాను, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బుషెస్‌ను క్లియర్ చేయడానికి చర్యలు తీసుకుంటాం . అయితే దీనికి సంబంధించి వేరే ప్రశ్న వేయవలసి వుంటుంది. కరీంనగర్ జిల్లాలో 1999 లో ఆర్ అండ్ బి - పంచాయితీ రాజ్ నుంచి టేకోవర్ చేసిన రోడ్లే చాలా వరకు రాకపోకలకు అనువుగా లేవు. వాటిని రోడ్లు అనుకున్నాం గాని వాటిలో చాలావరకు మట్టి ఫార్మేషన్, మెటల్ ఫార్మేషన్ వుంది. వంతెనలు లేవు, గ్రావెల్ రోడ్సు కొన్ని వున్నాయి. ఆర్ అండ్ బికి బదలాయించబడిన రోడ్లపై బస్సుల రాకపోకలు సవ్యంగా వుండేందుకు ప్రతి డివిజనులో ఆ రోడ్ల మెయిన్‌టెనెన్స్‌కు

సంబంధించి ఆరు అంశాలపైన డబ్బులు ప్రొవైడ్ చేయడం జరిగింది. Money is provided for the maintenance, patch work, earth burns, gravity holders, jungle clearance and C.D. works. వీటి గురించి ఖర్చు పెడుతున్నాం . చిన్నచిన్న ప్రాజెక్ట్స్, కల్వర్ట్స్‌ను బాగుచేసుకోవడం కోసం, white washing of the caution boards వీటన్నింటికీ ఎంత అవసరమో ప్రతి రోడ్‌ను ఎస్టిమేట్ చేసి ఈసారి డబ్బు ఇవ్వడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో ఈ విధంగా ఆర్ అండ్ బి టేకోవర్ చేసిన పంచాయితీ రాజ్ రోడ్లన్నింటికీ కలిపి ఎస్టిమేట్ వేసి సుమారు రూ .90 లక్షలు ఇవ్వడం జరిగింది.

ఉ. 8.40

సుమారు రు.90లక్షలు పంచాయితీ రాజ్ రోడ్సు రిపేర్సుకు, ఆరు ఐటెమ్స్‌కు రోడ్ వైజ్ ఎస్టిమేట్ చేసి ఇవ్వబడింది. జనరల్‌గా ఇంత డబ్బు అని ఇవ్వలేదు. ఎప్పుడైనా ఈ లిస్టు గౌరవసభ్యులకు ఇస్తాను, ఎక్కడైనా పని కాలేదంటే వెంటనే తగిన చర్య తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

శ్రీ జె.రత్నాకర్ రావుః అధ్యక్షా, జగిత్యాల నుంచి రాయకల్, మల్లాపూర్‌కు ఒక రోడ్డు వేశారు. చిట్యాల అనే విలేజ్ దగ్గర సింగిల్ రోడ్ బ్రిడ్జ్ శాంక్షన్ చేశారు. అవతల షుగర్ ఫ్యాక్టరీ ఉంది. బాదన్‌పూర్ దగ్గర ఆదిలాబాద్ వెళ్లడానికి కొత్తగా రోడ్ నిర్మాణం చేస్తున్నారు. కాబట్టి దానిని డబుల్ రోడ్‌గా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పంచాయితీ రాజ్ రోడ్ చాలావరకు ఆర్ అండ్ బి వారు తీసుకున్నారు. ఆ రోడ్సు కొరకు మంత్రిగారు రు.90లక్షలు ఇచ్చామన్నారు. ఇప్పుడు ఒక కిలో మీటరు రోడ్డు వేయాలంటే రు.10లక్షలు అవసరమంటున్నారు. నామమాత్రపు రిపేర్సుతో నడిచే పరిస్థితి లేదు. కాబట్టి ఇంకొంత డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. రాయపట్నం నుంచి వరంగల్, హన్మకొండ వరకు న్యూ టెక్నాలజీతో ఒక రోడ్డు వేశారు. ఆ రోడ్డు బాగానే ఉంది కాని ప్రతి విలేజ్‌లో రెండు, రెండు స్పీడ్ బ్రేకర్స్ పెట్టారు. కొన్నిటిని తొలగిస్తే మంచిదని నా అభిప్రాయం . రాజీవ్ రహదారిలో హైదరాబాదు నుంచి 40 కి.మీ. వరకు అక్కడ రోడ్డు మీద పనికి రాని వస్తువులను పడవేయడం వల్ల దుర్గంధంతో నడవలేని పరిస్థితి ఉంది. దాని మీద చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్‌బాబుః అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో గడచిన ఆరు సంవత్సరాల నుంచి మా ప్రాంతంలో మంతెన నియోజక వర్గంలో నాబార్డు నిధుల నుంచి కాని, వరల్డ్ బ్యాంక్ నిధుల నుంచి కాని రోడ్డు స్ట్రెంతెనింగ్ కాని, వైడెనింగ్ కాని చేయడంలేదు. జిల్లా ఆర్ అండ్ బి అఫిషియల్స్ కూడా మా మారుమూల ప్రాంతాన్ని మరచిపోయారని నేను మంత్రిగారిని కోరుతున్నాను. 1993లో మహదేవపూర్, కాటారం రింగ్ రోడ్ మూడు మండలాలకు సంబంధించింది. సిఆర్ఎఫ్ క్రింద రు.8కోట్లు కేటాయించబడ్డాయి. ఇది ప్రత్యేకమైన రోడ్డు. మారుమూల ప్రాంతంలో, అటవీ ప్రాంతంలో నివసించే జనానికి అవసరమైన రోడ్డు. 15 కి.మీ. అటు, 15 కి.మీ.రోడ్డు ఉన్నది. కాని అది పూర్తి కాలేదు. ఆరు సంవత్సరాల నుండి సెంట్రల్ రిజర్వ్ ఫారెస్టు వారి క్లియరెన్సు గురించి ఆగిపోయింది. ఈ మధ్య గౌరవ ముఖ్యమంత్రిగారు రామగుండం సందర్శించినపుడు కూడా ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. దయచేసి ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు సెంట్రల్ రిజర్వ్ ఫారెస్ట్ గురించి తప్పకుండా ప్రయత్నం చేసి చేస్తారని కోరుతున్నాను. ఇది పూర్తి చేస్తే ఇచ్చంపల్లి ప్రాజెక్టు సైటుకు కూడా చాలా సులభం అవుతుందని చెబుతున్నాను. స్పెషల్ రిపేర్సు క్రింద ఈ సంవత్సరంలో కూడా నా నియోజక వర్గంలో రోడ్లు ఒక్కటి కూడా చేపట్టలేదు. ఆరు సంవత్సరాల నుంచి డిస్ట్రిక్ట్ అఫిషియల్స్‌ను అభ్యర్థిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఈ ప్రాంతం విషయం గురించి ఇక్కడున్న అందరి సభ్యులకు తెలుసు. కాబట్టి దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే ఆ ప్రాంత అభివృద్ధి జరగదని మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి.రాములు (అచ్చంపేట) : అధ్యక్షా, ఈ రోడ్ల తాత్కాలిక మరమ్మత్తుల కొరకు ఈ సంవత్సరం ఎంత డబ్బు కేటాయించబడింది? తాత్కాలికమైన చిన్న చిన్న రోడ్లపై పడ్డ గుంతలు, కంప చెట్లను తీసివేయడానికి గ్యాంగ్‌మెన్లు సక్రమంగా పనిచేస్తే మంచి అవకాశం ఉంటుంది. ఈ రోజు చాలామంది గ్యాంగ్‌మెన్‌లు రోడ్ల మీద పని చేయకుండా అధికారుల ఇళ్లలో పనిచేస్తూ చిన్న చిన్న గుంతలను పూడ్చకుండా, కంప చెట్లను కొట్టి వేయకుండా ఉన్నారు. గ్యాంగ్‌మెన్‌లు సరిగా పనిచేస్తే ఈ చిన్న చిన్న పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది. దయచేసి మంత్రిగారు దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగిన విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.విజయరామారావు: గౌరవ సభ్యులు రత్నాకర్ రావుగారు పిఆర్ రోడ్సు గురించి సరైన అలకేషన్సు లేవని చెప్పారు. కొత్తగా నిర్మించిన రోడ్డు హైదరాబాదు నుంచి 40కి.మీ. సరిగా లేదని చెప్పారు. రాయపట్నం నుంచి వరంగల్‌కు వేసిన రోడ్డు బాగుందని చెప్పారు, చాలా సంతోషము. మరియు స్పీడ్ బ్రేకర్స్ ఎక్కువగా పెట్టారని చెప్పారు. స్పీడ్ బ్రేకర్స్‌ను చాలామంది విలేజర్స్ బలవంతంగా పెట్టిస్తున్నారు. ఒక యాక్సిడెంట్ జరగగానే అది అడగకుండానే స్పీడ్ బ్రేకర్స్ పెట్టిస్తున్నారు.

SRI D.NAGENDER (Asifnagar) : Speed brakers are not advisable.

SRI K.VIJAYARAMA RAO: I too agree with you. But there is a problem in every village. నేషనల్ హైవేలలో అలా చేయడం లేదు. స్టేట్ హైవేలలో ఏదైనా యాక్సిడెంట్ జరగగానే స్పీడ్ బ్రేకర్స్ పెట్టే పరిస్థితి విలేజెస్‌లో ఉంది. దీనిని క్రమబద్ధం చేయడం కోసం స్పెషల్‌గా డిజైన్ చేయించాము. ఆ డిజైన్ ప్రకారం కొత్తగా వేసిన రాయపట్నం, కరీంనగర్ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఐ ౖజబ్బుట్జ్బి జ్టీ టజూౌరీట ఛీౌర్శ్ఛ్జ్బిట్ఛజజజీఛి. అందులో ఒకటి, రెండు ఎక్కువగా ఉంటే తీసివేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు అక్కడ గ్రామాలలో ఉండే వారి కోపరేషన్ తీసుకున్నట్లయితే, మరల త్రవ్వి, మరల పెట్టకుండా చేస్తే బాగుంటుంది. గౌరవ సభ్యులు శ్రీధర్ గారు చెప్పారు. మహదేవపూర్ రోడ్డు గురించి ముఖ్యమంత్రిగారు ఈ మధ్య సిఆర్ఎఫ్ ఫండ్సు గురించి ముఖ్యంగా దూర ప్రాంతాలు, బ్యాక్‌వర్డ్ ఏరియాస్ ఎక్కువ ప్రధానమైన రోడ్లకు సంబంధించినంతవరకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఆర్ఎఫ్ నుంచి ఈ రోడ్డును శాంక్షన్ చేయడం జరిగింది. It is sanctioned only recently.

SRI D.SRIDHAR BABU: It has been sanctioned earlier and it is awaiting forest clearance.

SRI K.VIJAYARAMA RAO: Since the road is sanctioned, I will see that it is laid and for any clearance from the Forest Department, we will try to pursue with them. ఫారెస్టులో కూడా చెట్లు కొట్టకుండా, చెట్ల మొదలు వరకు వేయడానికి పర్మిషన్ ఇస్తున్నారు. There should not be any problem in developing the road in the light of the recent sanction which we have got. రాములుగారు గ్యాంగ్‌మెన్‌ల గురించి చెప్పారు. అధ్యక్షా , మనకు కొత్త పద్ధతులు, మెషినరీ వచ్చిన తరువాత వారి అవసరం పెద్దగా ఉండడం లేదు. ఇంకా దగ్గర దగ్గర నాలుగు వేలకు పైగా వర్క్ చార్జ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఉంది. వీళ్లంతా అక్కడక్కడ ఉన్నందువల్ల పోయిన సంవత్సరం గ్రూప్సుగా తయారుచేసి ఒక్కొక్క రోడ్డుకు డిపార్ట్‌మెంట్సు ద్వారా మెటీరియల్ సప్లై చేసి ఆ రోడ్లలో ప్యాచ్ వర్క్స్ రిపెయిర్స్ చేయమని చెప్పాము. గ్రూప్సుగా చేసిన చోట చేస్తున్నారు. అది చిన్నగా ఫేజ్ అవుట్ చేసి పర్‌ఫార్మెన్స్ మెయింటెనెన్సు సిస్టమ్ రాబోతుంది. అంతవరకు ఈ పద్ధతి కొనసాగిస్తున్నాము. అప్పటి వరకు వీరిని పూర్తిగా ఉపయోగించడం జరుగుతుంది. వారు వేరే పనులు చేస్తూ ఉంటే ఆ విధానాన్ని అరికట్టడం జరుగుతుంది.

## తూర్పు గోదావరిజిల్లా, మండపేటలో బైపాస్ రోడ్డు నిర్మాణం

ప్రశ్న నెం .112(1642– జడ్)

శ్రీ వి.వి.ఎస్.చౌదరి (ఆలమూరు) ః గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, తూర్పుగోదావరి జిల్లా మండపేట వద్ద బై–పాస్ రోడ్డును నిర్మించడం కోసం శంఖుస్థాపన చేశారన్న మాట వాస్తవమేనా?
ఆ. ఇందుకు సంబంధించిన టెండర్లను పిలిచారా?
ఇ. అయితే, ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో ఉంది?

**రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ కె.విజయరామారావు)ః**

అ. అవునండీ.
ఆ. అవునండీ. బి.ఒ.టి క్రింద టెండర్లను పిలవడమైంది.
ఇ. 26–11–2000 తేది నుండి పనిని ప్రారంబించడమైనది. పని జరుగుతున్నది.

శ్రీ కె . విశ్వనాథం (ఉంగుటూరు) : పంచాయతి రోడ్సు నుంచి ఆర్ అండ్ బి . కి తరలించిన రోడ్లను అభివృద్ధి పర్చడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని దానికి నిధులు కేటాయించడానికి ప్రతిపాదన ఏదైనా వుందా? తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . మంత్రిగారు ఇందాక చెప్పారు – కొన్ని కంకర రోడ్లు వేయాలని – కొన్ని ప్రధానమైన రోడ్లు గ్రామాలలో వున్నాయి . వాటిని ఫస్టుపేజ్‌లో తీసుకుని ఈ సంవత్సరం అయినా అభివృద్ధి పర్చడానికి ప్రత్యేకమైన నిధులు ప్రభుత్వం దగ్గర వున్నాయా చెప్పాలి .
ఉ. 8.50

శ్రీ కె . విజయరామారావు : ఇది మండపేటకు సంబంధించిన రోడ్డు గురించి వేసిన ప్రశ్న . బైపాస్ రోడ్సు గురించి చెప్పారు . గౌరవ ఆర్థిక మంత్రిగారు, దీని విషయంలో ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు . కాని, ఈ మండపేట బివొటి . కి సంబంధించినది . ఇది ప్రొగ్రెసులో వుంది .

MADAM SPEAKER: Question No. 113 (1641)is postponed at the request of the Member. Question No. 114 (1529)is postponed at the request of the Member.

## వాహనాలను నడుపడానికి ప్రత్యామ్నాయ ఇంధనముగా ఎల్.పి.జి.

ప్ర.సెం . 115 (1340 .)

శ్రీ కె .ఆర్ . సురేష్ రెడ్డి : గౌరవనీయులైన రవాణాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ ) వాహనాలను నడపడానికి ప్రత్యామ్నాయ ఇంధనంగా ఎల్‌పిజి . గ్యాసును అనుమతిస్తున్న మాట వాస్తవమేనా,.
ఆ) అయితే, తీసుకోవలసిన భద్రతా చర్యలు ఏమిటి, తగినన్ని ఫిల్లింగు స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తారా?

**రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ బి.వి . మోహన్‌రెడ్డి )**

అ ) లేదండి .
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు .

శ్రీ కె . ఆర్ . సురేష్‌రెడ్డి : అధ్యక్షా, గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ వాహనాల సంఖ్య పెరగడం వల్ల which means consumption of petrol has gone up. కాబట్టి, గత మూడు సంవత్సరాల నుంచి ఈ పెట్రోలు కన్‌జంప్షన్ ఈ రాష్ట్రంలో ఎంత శాతం ప్రతి సంవత్సరం పెరుగుతున్నది? అది ఒక ప్రశ్న . రెండవది . దీనికి ఆల్టర్‌నేటివ్‌గా ఎల్‌పిజి . గ్యాస్ గాని, సిఎన్‌జి గాని ఈ వాహనాలకు వాడడానికి కేంద్రప్రభుత్వం అనుమతి ఇచ్చిన మాట వాస్తవమా? వారు అనుమతిస్తే, మన రాష్ట్రంలో ఇంప్లిమెంటు చేయడం లేదు . అందుకు ఈ రాష్ట్రప్రభుత్వానికి వున్న ఇబ్బంధులు ఏమిటి? ఈ రాష్ట్రంలో కుడా ప్రస్తుతం కొన్ని వాహనాలు కేంధ్ర ప్రభుత్వం అనుమతితో ట్రయల్ బేసిస్‌పై కొన్ని ఆటోలుగాని, వేరే వాహనాలు నడుస్తున్న మాట వాస్తవం . ఈ వాహనాలు ట్రయల్ విషయంలో రిజల్ట్సు ఏమిటి? ప్రికాషనరి మెజర్సు ఏమిటి? అది సక్సెస్‌ఫుల్ అయితే మిగతా వాహనాల్లో ఎల్‌పిజి, సిఎన్‌జి గ్యాసుతో నడపడానికి మీకు ఏమైనా ఇబ్బంధులు వున్నాయా?

శ్రీ బి .వి . మోహన్‌రెడ్డి : అధ్యక్షా, మా ప్రయత్నం ఏమిటంటె, పొల్యూషన్‌ను కంట్రోలు చేయాలి . ముఖ్యమంత్రిగారు కూడా ఇందుకు ప్రయత్నం చేస్తున్నారు . పొల్యూషన్‌ను కంట్రోలు చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని ఎన్నో సెమినార్స్‌లలో పెట్టడం జరిగింది . ఎల్‌పిజి గురించి సెంట్రల్ గవర్నమెంటు తన ఏక్టులోని 51 సెక్షన్‌ను సవరించింది . దాని వల్ల ఇప్పుడు, ఈ ఇంధనాన్ని వాడుకోవడానికి అవకాశం ఏర్పడింది . ఇంకా రూల్సు ఫ్రేమ్ కాలేదు . దీనిని ఎల్‌పిజి ద్వారా పొల్యూషన్ కంట్రోలు చేయాలని ప్రభుత్వం ఎఫర్టు చేస్తున్నది . తొందరగా రూల్సు కేంధ్రప్రభుత్వం ఫ్రేమ్ చేస్తే, చర్య తేసుకుంటాము . రూల్సు వచ్చినప్పటికీ ఎంత సైజులో సిలిండరు వుండాలి? కన్‌జంప్షన్ ఎంత వుండాలి? సేఫ్టీ మెజర్స్ ఏవిధంగా వుండాలని, వీటి విషయంలో రూల్సు రావలసి వుంది . మీరు అడిగినట్లు, సిఎన్‌జి గురించి 1994 ఏక్టును సవరించారు . ఎల్‌పిజిని వాడాలని వారు రవాణాశాఖవారిని ప్రోత్సహిస్తున్నారు . బ్యాటరీలు, పోలార్ ఎనర్జి వాడడానికి అవకాశం వుంది . సిఎన్‌జి వాడితే, రాయితీలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది . 5 సంవత్సరాలు టాక్సు ఎగ్జంప్షన్ కూడా కేంధ్రప్రభుత్వం ఇచ్చింది . బస్సు ఆపరేటర్సు ఛార్జి విధించుకోవచ్చుని చెప్పడం జరిగింది . దీనికి రాయితీలు కల్పించారు . ప్రధాన ఉద్దేశం కూడా పొల్యూషన్ తగ్గించడానికి ఈ కార్యక్రమం వుంది . ఇంకా రూల్సు ఫ్రేమ్ కాలేదని ఎల్‌పిజి వాడేవారి మీద చర్య తీసుకోకుండా ప్రోత్సహిస్తున్నాము . తొందరగా రూల్సు తయారు అయిన తరువాత దీనిని ప్రోత్సహిస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

శ్రీ కె . ఆర్ . సురేష్ రెడ్డి : పొల్యూషన్ కంట్రోలు చేయడానికి ఇది ఒక చర్యగా రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు . మొదటి ప్రశ్నగా, ఈ రాష్ట్రంలో పెట్రోలు కన్‌జంప్షన్ ప్రతి సంవత్సరం ఎంత పర్సెంటు పెరుగుతున్నది? ట్రయల్ బేసిస్‌పై వాహనాలు నడుస్తున్నాయి – కాదు అని చెప్పుతున్నారు . ట్రయల్ బేసిస్ మీద నడుస్తున్న మాట వాస్తవమా? దయచేసి చెక్‌చేయండి? రూల్సు ఫ్రేమ్ చేయాలని చెప్పుతున్నారు . రూల్సు కేంద్రప్రభుత్వం చేయాలి . ఆ రూల్సు ఫ్రేమ్ అయిన తరువాత will the State Government be in a position to meet the demand? రేపు, రూల్సు ఫ్రేమ్ అయిన తరువాత డమాండు ఎంత పెరుగుతుంది . ఆ డిమాండును కోప్ అప్ చేయడానికి మీరు తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే రాష్ట్రప్రభుత్వానికి అవగాహన లేకపోయినా, మహారాష్ట్ర, కర్నాటక, డిల్లీలో, గుజరాత్‌లో, చాలా రాష్ట్రాలలో ఎల్‌పిజి ద్వారా చాలా మంది మన రాష్ట్రంలో కుడా దాదాపు 10 వేల వాహనాలను కన్‌వర్టు చేసుకుని ఎల్‌పిజి క్యాస్‌తో నడుపుతున్న మాట వాస్తవం . మేము ఎల్‌పిజి క్యాస్ ఇతో, కేంద్రప్రభుత్వం నుంచి రూల్సు ప్రేమ్ అయిన తరువాత వస్తే ఎంకరేజ్ చేయడానికి తయారుగా వున్నామని, పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రభుత్వ విశ్వాసాన్ని చెప్పారు . 10 వేల వాహనాలు కాకుండా ఇంకా చాలా వాహనాలు పెరుగుతున్నాయి . కాని, మీ డిపార్టుమెంటు వారు , వారి మీద కేసులు పెట్టడం వల్ల వారిని భయపెట్టడం జరుగుతున్నది . దానిని ఆపుతారా? పైగా ఎంకరేజ్ చేస్తామంటున్నారు . Anyway, కేంద్ర ప్రభుత్వం రూల్సు ఫ్రేమ్ చేసేవరకు State Government కేసులు పెట్టడం మానాలి . డిస్‌కరేజ్ చేయవద్దు . ఆ విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం) : ఈరోజు వాహనాలలో, ప్రత్యామ్నాయ ఇంధనం గల వెహికిల్స్‌ను ప్రోత్సహించాలనే ఆలోచనతో పెట్రోలు స్థానంలో ఎల్‌పిజిని ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమా? కేంద్రప్రభుత్వం ఇప్పటికే దీని మీద సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది . అంగీకారం తెలిపిన వెంటనే అనేక మంది అనేక రాష్ట్రాలలో ఎల్‌పిజి కిట్‌లను ఏర్పాటు చేసుకుని వాహనాలను నడుపుతున్నారు . ఏది అయితే ప్రభుత్వ అనుమతి వుందిని ఆలోచన వుందో వినియోగదారులు కిట్లు పెట్టుకుని నడుపుతున్నప్పుడు, ట్రన్సుపోర్టు అధికారులు అనేక మందిపై కేసులు పెట్టి నిరుత్సాహపరుస్తున్నారు . కాని ప్రోత్సహిస్తున్నామని మంత్రిగారు చెప్పుతున్నారు . ప్రోత్సాహకాలు ఒక ప్రక్క ఇస్తున్నా, వాహనాలను నడిపేవారిపై కేసలు పెడుతున్నారు . ఇది ఎంతవరకు న్యాయం – మంత్రిగారు తెలుపాలి? రెండవది . సి ఎన్‌జి గ్యాసును మహారాష్ట్ర, ఢిల్లీలో అనేక వాహనాలలో ఉపయోగిస్తున్నారు . కంప్రెసివ్ నేచురల్ గ్యాస్‌తో నడిపేటటువంటిది రాయితీలు ప్రభుత్వం ఇస్తున్నప్పుడు రాష్ట్రంలో రహదారులు వెంబడి పూర్తిగా ఈ సిఎన్‌జి అవుట్ లెట్స్ ఏర్పాటు చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు తెలియచేయాలి? సిఎన్‌జిని దిగుమతి చేసుకోవడానికి కాకినాడ వద్ద టెర్మినల్ ఏర్పాటు చేస్తున్నారు . రాష్ట్ర ప్రభుత్వం వెహికిల్స్‌లో వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఇస్తుందా?

ఉ. 9-00

శ్రీమతి ఆర్ .శోభ (మదనపల్లి) ః అధ్యక్షా, వెహికల్స్‌ను నడపడానకి ఎల్‌పిజి ఆల్టర్‌నేటివ్ ఫ్యూయల్ అని గౌరవ మంత్రివర్యులు అన్నారు. ఇది పొల్యూషన్‌ను కంట్రోల్ చేయడానికి ఒక ఆల్టరనేటివ్ సోర్స్ అని అన్నారు. పెట్రోల్ యూజ్ చేసేదానికంటె ఎల్‌పిజి యూజ్ చేయడం వల్ల ఎంతవరకు పొల్యూషన్‌ను తగ్గుతుందనేది మంత్రివర్యులు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, ఢిల్లీలో రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్సులలో సిఎన్ జి ను కంపల్‌సరీ చేసి వాడుతున్నారు. ఇక్కడ సిటీలో నడిపే వాటికి దాన్ని ఇంప్లిమెంట్ చేస్తారా?

శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, దీనిని ఇంప్లిమెంట్ చేయాలనే ప్రోత్సహిస్తున్నాం, దీనికి సంబంధించి కేంద్రం రూల్స్‌ను ఫ్రేమ్ చేయవలసి వుంది. మా అధికారులతో నిన్న చర్చ చేశాం, ఎల్‌పిజి ను వాడుతున్న పది వేల వాహనాలకు సంబంధించి హైకోర్టునుంచి ఆదేశాల మేరకు వాటిని ప్రస్తుతం నడుపుతున్నారు. రూల్స్‌ను ఫ్రేము చేయకుండా ఎలా వాడతారు? సేఫ్టీ మెజర్స్ చూసుకోవాలి . ఏవీ చూసుకోకుండా అనుమతిస్తే రేపు ఎప్పుడైనా గ్యాస్ సిలిండర్లు పేలితే దానికి ఎవరు బాధ్యులెవరు? రేపు వారే ఈ విధంగా సిలిండర్స్‌ను ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నిస్తారు. పది, పదిహేను రోజుల్లో రూల్స్ ఫ్రేమ్ అయిన వెంటనే ఎల్‌పిజి ద్వారా వాహనాలను నడిపేందుకు ఏర్పాటు చేస్తాం .

(అంతరాయం)

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి: కేసులు పెడుతున్నారు అధ్యక్షా .

శ్రీ ఎన్ .చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న . ఎందుకంటె ఎల్‌పిజి కాస్ట్ తక్కువగా వున్నది. ఎల్‌పిజి ఎకనామిక్ కాకుండా పొల్యూషన్ టోటల్‌గా కంట్రోల్ అవుతుంది. దానిపైన మనం పర్మిషన్ ఇవ్వకపోతే కొంతమంది హైకోర్టుకెళితే, ట్రయల్ బేసిస్ మీద రన్ చేయమని వాళ్లు డైరెక్షన్ ఇచ్చారు. ఆ డైరెక్షన్ మీద ఆరు నెలలు రన్ చేశారు. ఆవిధంగా రన్ చేస్తే, ఫలితాలు కూడా బాగా వచ్చాయి. అంతేగాకుండా ఇటీవల ఎల్‌పిజిను ఢిల్లీలో, కర్నాటకలో వాడుతున్నారు. ఇలా కొన్ని ప్రదేశాల్లో వాడుతున్నారు. అన్ని చోట్లా దీన్ని ఎంకరేజ్ చేస్తున్నారు. అయితే ఢిల్లీలో మాదిరిగా అవుట్‌లెట్స్‌ను ఏర్పాటు చేసుకోండి, పర్మిషన్ ఇస్తామని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారంటే, దానికి నేను అపోజ్ చేశాను. ప్రధానమంత్రితో కూడా నేను మాట్లాడాను. ఎందుకంటే ఎల్‌పిజి సిలిండర్లు తీసుకొని పోయి ఈరోజు ఆటోలను, కార్లను రన్ చేస్తున్నారు, బాగా పాప్యులర్ అయిన తర్వాత ఆటోమేటిక్‌గా పెట్రోల్ బంకుల మాదిరిగానే, దీనికి అవుట్‌లెట్స్ రావడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఇప్పుడు సిలిండర్సును ఎలా చేయమని నేను ప్రధానమంత్రిగారితో చెప్పాను, అందుకు ఆయన కూడా సానుకూలంగా స్పందించారు. దీన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫైనలైజ్ చేయవలసిన అవసరం వున్నది . నేను కూడా ఈ విషయం గురించి మాట్లాడతాను.. అయితే ప్రధాన సమస్య ఎక్కడ వచ్చిందంటే, ఈ మధ్యన కేసులు పెడుతున్నారని అన్నారు. చట్ట ప్రకారం కేసులు పెడుతున్నారు, పెట్టకపోతే ఎందుకు పెట్టలేదని మరలా వారే అడిగే సమస్య వస్తుంది, రెండు ప్రక్కల సమస్యలున్నాయి కాబట్టి చట్టాన్ని వాయిలేట్ చేయడం కరెక్ట్ కాదు. వారు చెప్పిన దాన్ని త్వరలో చేయడం కోసం నేను ప్రయత్నం చేస్తాను. ఇది కూడా ఒకసారి రెవ్యూ చేసి ఏ మాదిరిగా నిర్ణయం తీసుకోవాలో ఆ మాదిరిగా తీసుకొంటాం . Regarding CNG and LNG, there are very important issues. ఈరోజు చైనాలోని బీజింగు టౌన్ మొత్తం సిఎన్‌జి తోటే వెహికల్స్ నడుపుతున్నారు. అక్కడ ఏ వెహికల్ కూడా డీజిల్, పెట్రోల్ వాడడం లేదు, ఆవిధంగా వంద శాతం పొల్యూషన్‌ను కంట్రోల్ చేశారు. మనకు కూడా అదృష్టవశాత్తు నేచురల్ గ్యాస్ వస్తున్నది. ఇపుడు విజయవాడలో తెస్తున్నాం, అవసరమైతే విజయవాడలో వుండే వెహికల్స్ అన్నీ గ్యాస్‌కు కన్వర్ట్ చేసుకునే ప్రొవిజన్ మనకున్నది. అదేమాదిరిగా ఈరోజు ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా, విశాఖ జిల్లాలకు సంబంధించి నేచురల్ గ్యాస్ కోసం అవుట్‌లెట్స్ తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఆ జిల్లాల్లో వుండే ఇండస్ట్రీస్‌కే కాకుండా, డొమెస్టిక్ కేగాకుండా, వెహికల్స్‌ను కూడా గ్యాస్‌కు కన్వర్ట్ చేసుకునేందుకు అవకాశం వుంటుంది. సిఎన్‌జి, ఎల్ఎన్‌జి వాడకం వల్ల పొల్యూషన్ జీరో అవుతుంది. ఎల్‌పిజి వాడకం వల్ల కొంత హైడ్రో కార్బన్ వస్తుంది. సిఎన్‌జి, ఎల్ఎన్‌జి వాడకానికి సంబంధించి పాజిటివ్‌గా స్పందిస్తున్నాం, త్వరలోనే వాటి వాడకాన్ని ఎంకరేజ్ చేస్తాం . కృష్ణా, గోదావరి బేసిన్‌లో గ్యాస్ ఎక్కువగా వచ్చే అవకాశం వున్నది, ఈ గ్యాస్ వస్తే కుకింగ్‌కు గాని, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు ఉపయోగకరంగా వుంటుంది. ఆ లైన్‌ను

విజయవాడ నుంచి హైదరాబాదుకు తేవాలని గెయిల్ తో మాట్లాడుతున్నాం . ఈ లైన్ వస్తే హైదరాబాదులో అవుట్‌లెట్స్ పెట్టి టోటల్‌గా సిఎన్‌జి, ఎల్ఎన్‌జి వాడకానికి వెళ్లడానికి అవకాశం వుంటుంది.

శ్రీ కె . ఆర్ .సురేష్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుందని చెప్పారు. This is very positive direction. నిన్న యూనియన్ బడ్జెట్‌లో దీనిని ప్రోత్సహించడానికి వారు ఎక్సైజ్ డ్యూటీ తగ్గించారు. ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి స్టేట్ గవర్నమెంట్ వాళ్లు దీన్ని ప్రోత్సహించడానికి ఏదైనా రాయితీ ఇస్తారా?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః హైదరాబాదుకు దీన్ని తీసుకరావడమే biggest concession. ఈరోజు డీజిల్, పెట్రోల్ నుంచి వెహికల్స్‌ను గ్యాస్‌కు కన్‌వర్ట్ చేసుకోగలిగితే చాలా తక్కువ కాస్ట్‌తో వెహికల్స్ రన్ అయ్యే అవకాశం వుంటుంది. అందుకని సిఎన్‌జి ని వెహికల్స్‌కు వాడితే చాలా వరకు పొల్యూషన్ కంట్రోల్ అవుతుంది . వెంటనే హైదరాబాదుకు టెర్మినల్‌ను తేవడానికి, ముఖ్యమైన నగరాలను కవర్ చేయడానికి వీలైనంత త్వరగా యాక్ట్ చేసి, ఫైనలైజ్ చేస్తాం . అన్నింటిలోనూ మళ్లీ కన్‌సెషన్ అనే దానికంటె అవైలబిలిటీ సరిగా పెడితే చాలా లాభాలున్నాయి. వినియోగదారులకు కూడా అది చాలా వరకు ఉపయోగపడుతుంది.

ఉ. 9-10

## ఫైలేరియా వ్యాధి నివారణా చర్యలు

L.A.Q.No; 116(932)

SRI GADDE BABU RAO (Cheepurupalli) : Will the Minister for Medical and Health be pleased to state:-

a) whether any preventive measures have been taken in the districts where phyleria disease is rampant:
b) whether it is a fact that phyleria is rampant in Vizianagaram district also; and
c) If so, the steps taken by the Government so far?

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE (Dr.S.ARUNA)

a) Yes Sir,
   i) In all the Phylaria prone areas, weekly anti larval operations are carried out by treating stagnant water sources, such as, cess pools, cess pits, drains with anti larval chemicals such as Baytex and Abate to prevent the breading of vector mosquitoes.
   ii) Night clinics are being run every week to collect blood from local population for detection of micro phylaria carriers. Individuals carrying the micro-Phylaria are treated with diethyl carbamezine(DEC) .
   iii) Simultaneously, vector mosquitoes are collected from the house-holds of the population ar risk and or micro phylaria carriers for dessecting out and calculating infectivity rates to take appropriate remedial measures.
b) No Sir,
c) Does not arise.

శ్రీ గద్దె బాబురావు:- అధ్యక్షా, బోదకాలు అనేది చాలా భయంకరమైన వ్యాధి. ఈ వ్యాధి వున్న వాళ్ల కాళ్లు, చేతులు వాచి పోవడం, అది జీవితాంతం అలాగే వుండిపోవడం, వాళ్లు ప్రజలలో తిరగడానికి కూడా సిగ్గుపడడం, ఇలా ఈ వ్యాధి వలన చాలా ఇబ్బందులెదురవుతున్నాయి. తమరు కూడా అధికారులను పిలిచి ఈ వ్యాధి గురించి చర్చ చేసి, దీనిని నివారణ చేయమని కూడా గతంలో సజషన్స్ ఇచ్చారు. అలాగే అశోకగజపతిరాజుగారు కూడా విజయనగరం జిల్లాకు సంబంధించిన అధికారులను పిలిచి దీని మీద తగు చర్యలు వెంటనె తీసుకోవాలని మికు వచ్చిన ధరఖాస్తుల మీద చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ఈ బోదకాలు వ్యాధి ఎన్ని జిల్లాలలో వున్నది? ఇది రావడానికి ముఖ్యమైన కారణలేమిటి? ఇప్పుడు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఈ వ్యాధి చాలా తీవ్రంగా వున్న మాట వాస్తవమేనా? విజయనగరం జిల్లాలోని 11 మండలాల్లో చీపురుపల్లి, గరివిడి, భోగాపురం, డెంకాడ, పూసపాటిరేఖ, బలిజపేట, బొబ్బిలి, సాలూరు, పాచిపెంట మొదలగు మండలాల్లో, శ్రీకాకుళం జిల్లాలోని ఏడు మండలాల్లో గార, పాలకొండ, వీరఘట్టం తదితర మండలాల్లో ఈ వ్యాధి ఎక్కువగా వున్నట్లు ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ వ్యాధి గురించి విజయనగరం జిల్లా కలెక్టర్‌గారు సర్వియలెన్స్ యూనిట్‌ను ఈ రెండు జిల్లాలకు పంపించాలని జనవరి 17వ తేదీన హెల్త్ సెక్రటరీగారికి లెటర్ వ్రాసినది వాస్తవమేనా? ఆ యూనిట్ పంపించారా? లేదా? పంపించకపోతే ఎప్పుడు పంపిస్తారు? ఈ బోదకాల వ్యాధికి సంబంధించి నేషనల్ ఫైలేరియా డే అని ప్రతి సంవత్సరం నవంబర్‌లో ఒకరోజు ఆ కుటుంబంలో వున్న వారందిరికీ ట్యాబ్లెట్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పెడుతున్నారు. ఆ ఒక్కరోజు సరిపోవడం లేదని ప్రజల రెప్రజెంట్ చేశారు. అందుచేత నేషనల్ ఫైలేరియా డేస్‌ను పెంచుతారా? ఈ వ్యాధి ఎక్కువగా వున్న మండలాలను గుర్తించి రెడ్ ఎలర్ట్ చేసి ర్యాడికల్ ట్రీట్ మెంట్ చేసే ఆలోచన ఏమైనా వున్నదా?

డా .ఎస్ .అరుణః అధ్యకా, ఈ బోదకాల వ్యాధి మన రాష్ట్రంలో 14 జిల్లాల్లో వ్యాప్తి చెంది వున్నది. ఈ వ్యాధి మైక్రో ఫైలేరియా ప్యారసైట్స్ ద్వారా వస్తుంది. ఎనిమిది రకాలైన మైక్రో ఫైలేరియా క్యారీస్ లో ఈ వ్యాధి ముఖ్యమైనది. ఈ బోదకాల వ్యాధి క్యూలెక్స్ దోమ ద్వారా వృద్ధి చెందుతూ వుంటుంది. ఈ వ్యాధి వున్నదా? లేదా నిర్ధారించడానికి రాత్రిపూట రోగి నిద్రపోయినపుడుగాని, లేక నిద్ర నుంచి లేచినపుడు గాని బ్లడ్ శాంపిల్స్‌ను కలెక్ట్ చేయాలి. ఆదోమ వ్యాధి వున్న వారిని కుట్టిన తర్వాత అది మరలా ఆరోగ్యవంతుడైన వ్యక్తిని కుట్టినట్లయితే వారికి ఆ వ్యాధి వ్యాప్తి చెందుతూ వుంటుంది. ఈ వ్యాధి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా వుందని చెప్పడం జరిగింది. విజయనగరం జిల్లాలో రిపీటెడ్‌గా ఈ వ్యాధి ఉన్నదని న్యూస్ పేపర్లలో రావడం జరిగింది. యాక్చువల్‌గా ఫిగర్స్ చూసినట్లయితే విజయనగరం జిల్లాలో 1997 సంవత్సరంళొ 7046 బ్లడ్ శ్యాంపిల్స్ తీసినపుడు, 97 కేసులు పాజిటివ్‌గా వచ్చాయి. 1998లో 7024 కేసులలో 43 కేసులు పాజిటివ్‌గా వచ్చాయి. 1999 లో7007 కేసుల్లో 94 కేసులు పాజిటివ్‌గా, 2000 సంవత్సరంలో 3029 కేసుల్లో 09 కేసులు మాత్రమే పాజిటివ్‌గా వచ్చాయి. విజయనగరం జిల్లాలో చాలా ఉధృతమైన చర్యలు తీసుకుని ఈ వ్యాధిని తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నాం . ముఖ్యంగా విజయనగరం జిల్లాలో డెంకాడ, భోగాపురం, మాసికరేగు, బలిజపేట, బొబ్బిలి, గరివిడి, చీపురుపల్లి తదితర మండలాల్లో ఈ వ్యాధి వున్నట్లు తెలుస్తున్నది. అలాగే కోనాడ, నాగవరం, పెదపెంక, మాసాపురం, గర్భ, బైలపురం మొదలైన గ్రామాల్లో విస్తృతమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం కూడా విశేషంగా ఆలోచిస్తోంది. ఈ డిఇసి ట్యాబ్లెట్స్‌ను విస్తృతంగా వున్న గ్రామాల్లో ఇవ్వడం జరుగుతుంది. తర్వాత విజయనగరం అర్బన్‌లో ఒక ఫైలేరియా క్లినిక్ ఒకటి వున్నది. ప్రతిరోజూ రాత్రి రెండు సార్లు దీని ద్వారా సర్వే కూడా చేస్తూ వుంటారు. రాష్ట్రం వ్యాప్తంగా 28 ఫైలేరియా యూనిట్స్ వున్నాయి. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లాల్లో ఈ ఉధృతాన్ని తగ్గించడం కోసం జన్మభూమి కార్యక్రమంలో పాపులేషన్ మొత్తానికి కూడా ఈ డిఇసి ట్యాబ్లెట్స్‌ను పంచడానికి ప్రభుత్వం నిర్ణయించి ఆల్ రెడీ శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల్లో ఆ కార్యక్రమం పూర్తి చేశాం . విజయ నగరంజిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి వచ్చే జన్మభూమిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం కోసం యాక్షన్ ప్లాన్ కూడా తయారు చేసున్నాం . ఇవే గాకుండా గౌరవసభ్యులు చెప్పినట్లుగా, ఒకసారి ట్యాబ్లెట్స్ ఇచ్చినట్లయితే అది చాలదు అని చెబుతున్నారు, యాక్చువల్‌గా ఈ డిఇసి ట్యాబ్లెట్స్‌కు సంబంధించి 300 ఎంజి ట్యాబ్లెట్స్ 12 రోజులు ఇచ్చినట్లయితే ఒక సంవత్సరం వరకు ఈ బోదకాల వ్యాధి రాకుండా వుండే అవకాశం వున్నది కనుక ప్రతి సంవత్సరం

దాన్ని రిపీట్ చేయవలసిన అవసరం వున్నది. రాబోయే కాలంలో ఒకటి, రెండు జన్మభూమి కార్యక్రమాల్లో కూడా వాటిని టేకప్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఉ. 9.20

అలాగే రాబోయే కాలంలో ఈ సెంటర్స్‌ను ఏర్పాటు చేస్తాము. అట్లాగే కృష్ణా జిల్లా, పెడనలో ఈ వ్యాధి సోకినట్లుగా గమనించడం జరిగింది. అక్కడ కూడా ఈ యాక్షన్ తీసుకోవడం జరిగింది. పెడనలో కూడా సర్వే చేయడం జరిగింది. పాజిటివ్ కేసెస్ 318కి 68 మాత్రమే వచ్చాయి. వాటికి కూడా వెంటనే డి.ఇ.సి టాబ్లెట్స్ ఇచ్చి ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఈ యూనిట్స్ గుంటూరు, చిత్తూరు జిల్లాలలో కూడా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కూడా 18 జిల్లాలలో కంప్లీట్ చేశారు. ఈ సర్వే యూనిట్‌ని గుంటూరు నుంచి విజయనగరానికి మార్చమని అడిగారు. దానికి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ద్వారా చర్యలు తీసుకుంటున్నాము. ఆ రకంగా కంప్లీట్ గా సర్వే చేసి క్లియర్ పిక్చర్ తెలుసుకుని, రాబోయే కాలంలో మరింత విస్తృతంగా చర్యలు తీసుకోడానికి అన్ని విధాలుగా కృషి చేస్తాము.

శ్రీ జి. బాబూరావుః మేడమ్, ఈ వ్యాధిని గుర్తించడానికి రాత్రి పూట బ్లడ్ శాంపిల్స్ తీసుకోవాలి. నిద్ర పోయేటప్పుడు కానీ నిద్ర లేచిన వెంటనే కానీ బ్లడ్ శాంపిల్స్ తీసుకోవాలి. ఇందుకు సర్వే యూనిట్స్, టెక్నీషియన్స్ అవసరం. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు పంపవలసిన అవసరం ఉంది. ఎప్పటిలోగా పంపుతారు?

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, .........

శ్రీ జి. బాబూరావుః ఈ వ్యాధి వస్తే బాగా లావు అవుతారు. మధ్య మధ్యలో ఇంటర్‌ఫియర్ అయి, అల్లరి చేస్తూ ఉంటారు. ఇర్రిటేషన్ ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, ..

శ్రీ జి. బాబూరావుః నాగేందర్ నిన్ను అనలేదు. నీకు ఫైలేరియా లేదు కదా? ఆ లావు జీవితాంతం ఉంటుంది. బోదకాలు వచ్చిన తరువాత లావు తగ్గదు. వారు చెప్పిందే వినాలి తప్ప, ఒకరు చెప్పేది వారు వినరు. ఈ వ్యాధిని త్వరగా నయం చెయ్యడానికి స్పెషల్ టాబ్లెట్స్ అటువంటి వారికి ఇవ్వాలి.

డా. కె. గణపతి రావు (పునుకూరు) : ఈ వ్యాధి రావడానికి ముఖ్యమైన కారణం దోమలు. వాటి నిర్మూలనకు మంత్రిగారు చర్యలు తీసుకుంటున్నారా? విజయనగరం జిల్లాలో బలిజిపేట మండలం ఉంది. అక్కడ వ్యాధి బాగా ఎక్కువగా ఉన్నట్లుగా మంత్రిగారు చెప్పారు. అక్కడ పెదపెంకి అనే గ్రామం ఉంది. 1200 జనాభా ఉంటుంది. ఇంచుమించు 40 శాతం మందిలో ఈ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు కనుగొన్నారు. అక్కడ పి.హెచ్.సిని కూడా ప్రారంభిస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. కానీ అది నేటి వరకూ అమలు కాలేదు. బాబూరావుగారు చెప్పినట్లు బ్లడ్ శాంపిల్స్ రాత్రి పూట తియ్యాలి. అక్కడ పేరా మెడికల్ స్టాఫ్ లోకల్‌గా ఉండడం లేదు. లోకల్ ఆ ఏర్పాటు చెయ్యాలి. దోమల నివారణకు ఏ విధంగా చర్యలు తీసుకుంటారు?

డా. జి. ఉమ (తెనాలి) : మంత్రిగారు చెప్పినట్లు సింగిల్ డోస్ రెజీమ్ ప్రకారం అయితే వ్యాధి పూర్తిగా నివారణకు పనిక రాదు కనుక ఇచ్చిన డోస్ చాలడం లేదు. పేషెంట్స్ ప్రక్కన ఉండే వారికి కూడా దోమల ద్వారా సంక్రమించే అవకాశం ఉంది కనుక పూర్తి రెజీమ్ ప్రకారం మందు ఇవ్వాలి. ఆ విధంగా చర్యలు తీసుకోడానికి భవిష్యత్తులో ప్రభుత్వం ఆలోచిస్తుందా?

డా. పి. జగన్మోహన రావు (బొబ్బిలి) : విజయనగరం జిల్లాలో ఈ వ్యాధి ప్రబలి ఉంది అనేది వాస్తవం. మంత్రిగారు వారి సమాధానంలో జిల్లాలో అనేక చోట్ల రాత్రి పూట రక్త పరీక్ష చెయ్యడానికి అవకాశం కల్పించామన్నారు. కానీ బొబ్బిలిలో మాత్రం ఆ సదుపాయం ఉన్నట్లు లేదు. బాబూరావుగారు చెప్పినట్లు రాత్రి పూట బ్లడ్ శాంపిల్స్ తియ్యడం ప్రధానం. వారి నివేదికలో చెప్పారు. 1997లో 7,046 కేసులలో రక్త పరీక్ష చేస్తే, 97 కేసులలో మాత్రమే పాజిటివ్‌గా వచ్చిందని అన్నారు. వారూ డాక్టరే. నేనూ డాక్టర్‌నే. దీనిలో నైట్ బ్లడ్ కలెక్షన్ చాలా అవసరం. రాత్రి పడుకున్నప్పుడే బయటకు వస్తుంది. బాబూరావుగారు చెప్పారు. రాత్రి నిద్ర పోయే సమయంలో తియ్యాలి లేదా లేవగానే వెంటనే తియ్యాలి. లోఇన్‌స్టెనెన్స్ అని మంత్రిగారు అన్నారు. కాదు. చాలా ఎక్కువగానే ఉంది. టెస్టింగ్‌లో ఇబ్బంది ఉంది కనుక పాజిటివ్ రేటు రావడం లేదు. క్యూలెక్స్ దోమ వల్ల వస్తుంది. వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి. మలేరియా కూడా దోమవలనే వస్తుంది. వీటి నివారణకు డ్రైనేజి సిస్టం బాగు చెయ్యడం కూడా ప్రధానమైనది. సాలూరు, బొబ్బిలి, విజయనగరం టౌన్స్‌లో డ్రైనేజి సిస్టమ్‌ను బాగు చెయ్యాలి. ముఖ్యమైన విషయం ఏమంటే, పెళ్లి కాని ఆడపిల్లలకు రావడం. నేను ప్రాక్టీస్ చేసేటప్పుడు చాలా మంది చెప్పారు. '' మా జీవితం ఇంక అయిపోయినట్లే, మమ్మల్ని ఎవరూ పెళ్లిచేసుకోరు, ఆత్మహత్య చేసుకోవడమే'' అనే ధోరణిలో మాట్లాడేవారు. బాబూరావుగారు ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ కొంత ఇర్రిటేషన్ ఉండే మాట వాస్తవమే. లేటెస్ట్ స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో మలేరియా నిర్మూలనకు ఏ విధంగా టాబ్లెట్స్ం ఇచ్చేట్లుగా ఇవ్వాలని అనుకున్నారు. కానీ నేను మనవి చేసేది, డి.ఇ.సి టాబ్లెట్స్ కంపల్సరీగా నెలకు ఒకసారి ఇవ్వాలి. లాంగ్ యాక్టింగ్ పెన్సిలిన్ యాంటీబయాటిక్స్ ఇవ్వాలి. ఉబ్బిపోయిన కాలు సైజుని తగ్గించడానికి ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ఉంది. నా ఉద్దేశంలో ఐడెంటిఫై చేసిన వారిలో మరీ ముఖ్యంగా పెళ్లి కాని ఆడపిల్లలకు స్పెషల్ అటెన్షన్ ఇస్తారా? వ్యాధి వచ్చిన వారికి కంటిన్యుయేస్ ట్రీట్‌మెంట్‌కు ఏదయినా కార్డు విధానం పెట్టి, ప్రతి నెలా టాబ్లెట్స్ ఇప్పిస్తారా?

శ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరము) : కృష్ణా జిల్లాలో కూడా పెడనలో కొందరికి వ్యాధి ఉన్నట్లు చెప్పారు. ఈ మధ్యన పెడనకు మంత్రిగారు కూడా వచ్చారు. హ్యాండ్లూమ్ శాఖ మంత్రి భూమన్నగారు కూడా వచ్చారు. మేము కొన్ని ప్రాంతాలలో విజిట్ చేశాము. ఈ వ్యాధి స్త్రీలలో ఎక్కువగా ఉంది. పెడన వరకూ వ్యాపించింది. కృష్ణా జిల్లా పరిసర ప్రాంతాలకు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారా? మచిలీపట్నంలో పెద్ద హాస్పటల్ రు. 9.5 కోట్లతో కట్టారు. అక్కడ ఒక సెంటర్‌ను పెట్టి వైద్య నిపుణులను పెట్టి, వైద్య సదుపాయాలు అందించే అవకాశం ఉందా?

శ్రీమతి ఎస్. అరుణః గణపతిరావుగారు అడిగారు. ఏ విధంగా కంట్రోల్ చేస్తారని అడిగారు. క్యూలెక్స్ మస్కిటో వల్ల వస్తుందని, దానిని కంట్రోల్ చేయడం వల్ల ప్రివెంట్ చెయ్యవచ్చనే ఉద్దేశంతో చర్యలు తీసుకుంటున్నాము. ఈ మస్కిటోస్ ముఖ్యంగా మురికి నీటిలో గుడ్లు పెడతాయి. అటువంటి నీరు నిలువ గల పిట్స్‌లో, డ్రెయిన్స్‌లో 'పెటెక్స్' వంటి రసాయనిక పదార్థాల ద్వారా వాడి శుద్ధి చెయ్యడం, మెలోథియాన్, పెరిత్రోన్ వంటివి స్ప్రే చెయ్యడం వల్ల ఈ మస్కిటోస్‌ను నాశనం చెయ్యడం జరుగుతోంది. కేవలం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ బాధ్యతే కాకుండా మునిసిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు కూడా బాధ్యత వహించి, మూడు శాఖల సమన్వయ కృషి వల్ల చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దాని తరువాత ఒక వారం పాటు డ్రైవ్ చేసి, జపాన్ ఎన్సిఫిలెసెస్ వల్ల సంభవించే 203 డెత్స్ నుంచి 72 డెత్స్‌కు డిక్రీజ్ చేశాము. అదే రకంగా మైక్రోఫైలేరియాను కూడా మూడు డిపార్ట్‌మెంట్స్ కలిపి వర్క్ చేస్తే, హైజిన్ ఇంప్రూవ్ చేస్తే, తప్పకుండా ఈ వ్యాధిని చాలా వరకూ కంట్రోల్ చెయ్యవచ్చును. ప్రతి ఒక్కరూ, ప్రజాప్రతినిధులు అంతా కూడా వారి వారి నియోజక వర్గాలలో మురికి వాడలను కంట్రోల్

చేసి, పారిశుద్ధ్యాన్ని పెంచితే నూటికి నూరు శాతం దీనికి అరికట్టవచ్చును. కాగిత వెంకట రావుగారు అడిగారు. పెడన గురించి చెప్పారు. వెంటనే అక్కడ సర్వే చేయించాము. నైట్ బ్లడ్ శాంపిల్స్ తీయడం జరిగింది. 318 మందికి ట్రీట్‌మెంట్ ఇప్పించాము. ముఖ్యంగా స్త్రీలు ఈ వ్యాధికి ఎక్కువగా గురి అవుతున్నారు. అక్కడ మేల్ డాక్టర్స్ వల్ల ఇబ్బందిగా ఉంటే, వెంటనే లేడీ డాక్టర్‌ను పోస్ట్ చేశారు. ఆల్‌రెడీ ఆమె వర్క్ చేస్తున్నారు. పెళ్లి కాని అమ్మాయిలకు ఈ వ్యాధి వస్తే ఇబ్బంది అనీ, వారికి స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇప్పించాలని జగన్మోహన్ రావుగారు అడిగారు. లెప్రసీని ఏ విధంగా కంట్రోల్ చేస్తారో, అదే విధంగా దీనిని కూడా చెయ్యడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉంది. జన్మభూమి కార్యక్రమం ప్రతి కార్నర్‌కు ఎంటర్ అవుతుంది కనుక తప్పకుండా రాబోయే కాలంలో ముఖ్యంగా 14 జిల్లాలలో కంట్రోల్ చెయ్యడానికి ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుంది.

శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజరి) : చిత్తూరు జిల్లాలో కూడా ఉంది. నాకు అవకాశం ఇవ్వండి మేడమ్.

మేడమ్ స్పీకర్: డిమాండ్స్‌లో చెప్పండి.

## హనుమకొండ వద్ద ప్రభుత్వ భూమికి రక్షణ

L.A.Q.NO.117 (2082 )

SARVASRI N.NARASIMHAIAH (Nakrekal) AND S.RAJAIAH (Bhadrachalam) : Will the Minister fir Revenue be pleased to state

a) Whether it is a fact that about 22 acres of Government land in Sy.No.1066 was illegally occupied by certain unscrupulous elements near Hanmakonda in Warangal District;

b) Whether it is also a fact that the High Court of A.P. has earlier declared this land as Government land in 1990 itself in W.P.Nos.7272/90, 7449/90 and 10358/90 and;

c) If so, the steps taken by the Government to protect the valuable public property?

MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU):

a) Yes, Madam. Smt. T.Venkatanarasamma, W/o late Hayagrivachary, Sri K.Singarachary and Smt. B.Raghavaratnamma encroached the Government land to an extent of Acres 17.29 guntas in Sy.No.1066 situated at Balasamudram of Hanumakonda (Village & Mandal), Warangal District. But it is not 22 acres. Cases have been filed before the Special Court (Land Grabbing), Hyderabad against the land grabbers vide 63/89, 64/89 and 75/89 respectively. The Special Court (Land Grabbing), Hyderabad delivered judgement on 8-5-1990 in favour of Government. Accordingly, the possession of the land to an extent of Acres 11.24 guntas has been taken over by the Government on 26-5-1990 and erected the fencing around the land. The remaining area of Acres 6.00 could not be taken over by the Government since the land is covered by residential buildings, Roads etc.

b) The said (3) encroachers have filed Writ Petitions No.7472/90, 7469/90 and 10358/90 in the High Court of Andhra Pradesh against the orders dated 8-5-1990 of the Special Court (Land Grabbing),Hyderabad. The Government have filed stay vacation petition in W.V.M.P. No.1059/90 on the interim orders of the High Court in W.P.M.P. No.9419/90. The High Court of Andhra Pradesh in its common order dated 12-7-1990 in W.P.M.P. NO.9422/90 in W.V.M.P.No.934/90 in W.P.NO.7472/90 and in W.P.M.P. No.9419/90 in W.V.M.P.NO.1059/90 in W.P.N.7469/90 have passed orders that the petitioners possession of residential houses, servants quarters and cattle sheds shall not be disturbed and same shall not be demolished. With regard to the land, which was taken possession, interfere with the possession of the Government. Further, the Government shall not make any assignment in favour

of third parties pending disposal of writ petitions. The counters have already been filed in the writ petitions. The writ petition may be heard by the Hon'ble High Court in the first week of march, 2001.

c) The land to an extent of Acres 11.24 guntas is in the possession of Government and fencing has been erected around the land.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ఈ భూ కబ్జాకు సంబంధించి 8.5.90న వరంగల్ జిల్లాకు సంబంధించిన కోర్టు ఒక డెసిషన్ ఇచ్చింది. ఆ జడ్జిమెంట్ రాగానే వెంటనే ఆ ల్యాండ్‌ను గవర్నమెంట్ ఎందుకు హ్యాండోవర్ చేసుకోలేదు? కారణం ఏమిటి? జాప్యం జరగడానికి దీని వెనుక గల కారకులు ఎవరు? మరొక విషయం. ఈ కేసుకు ముందు మొత్తం రెవెన్యూ అధికారులంతా కూడా పిటిషనర్‌కు అనుకూలంగా లోయర్ కోర్టులో సాక్ష్యం చెప్పడం, డాక్యుమెంట్స్‌ను ట్యాంపర్ చెయ్యడం ద్వారా పిటిషినర్‌కు లాభం జరిగిందా, లేదా? ఆ రెవెన్యూ అధికారుల మీద ఏం చర్య తీసుకున్నారు? కోర్టు స్పెసిఫిక్‌గా చెప్పింది. అంతకుముందు అక్కడున్న కట్టడాలను కూల్చే ప్రయత్నం చెయ్యలేదు. అదే సమయంలో చిన్న చిన్న గుడిసెలు వేసుకున్నవారు ఉంటే వాటిని మాత్రం సునాయాసంగా పీకిపడేశారు. ఈ చిత్రం ఏమిటో రెవెన్యూ మినిస్టర్‌కు తెలిస్తే చెప్పాలి. ఈ రిట్ పిటిషన్స్ 1990కి సంబంధించినవి. నేను కోరేది ప్రయారిటీ బేసిస్‌లో పెండింగ్ డిస్పోజల్ కోసం హైకోర్టు కొన్ని కేసులను ప్రత్యేకించి డిస్‌పోజ్ చేస్తుంది. దీని విషయంలో మన గవర్నమెంట్ సైడ్ నుంచి మన గవర్నమెంట్ ప్లీడర్స్ స్పీడప్ చెయ్యడానికి ఏం చర్యలు తీసుకున్నారు? దీనికి సంబంధించినంత వరకూ ఆ జిల్లాకు చెందిన మంత్రి శ్రీహరి గారు కోట్ల రూపాయల ఆస్థి పోతుందని తాపత్రయపడినారు. దురదృష్టవశాత్తు అంతకు ముందు గల పాలకులు దాదాపు 10,15 సంవత్సరాలయినా చర్య తీసుకోలేదు. ఇది పేదలకు ఉపయోగంగా లేదు. దీనిని కబ్జా నుండి తొలగించడంలో ప్రభుత్వం డిలే చేసిందనే నమ్మకం ప్రజలలో ఉండడం నిజమా, కాదా? ఇది తల్లే విషం పెట్టినట్లుగా ఉంది. ప్రభుత్వ ఆస్థులను రక్షించుకోవడంలో వైఫల్యం ఉందా, లేదా?

శ్రీ డి. నాగేందర్ః వరంగల్‌కు చెందిన సర్వే నెం. 1066 గురించి చర్చకు వచ్చింది. అటువంటి సిమిలర్ కేస్ ఒకటి మంత్రిగారి దృష్టికి వస్తున్నాను. సర్వే నెం. 191, గుడిమల్కాపూర్‌లో సుమారు 30 ఎకరాలు, హార్ట్ ఆఫ్ ది సిటీలో ఉన్నది......

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) ః సంబంధం లేకుండా అడిగితే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ః నేను మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. 30,40 ఎకరాలకు సంబంధించింది. కోజేటి గార్డెన్స్, క్రిస్టల్ గార్డెన్స్, క్రిస్టల్ క్లబ్ అని గ్యాబ్లింగ్ క్లబ్ , మరొక 10 గార్డెన్స్ ఉన్నాయి. మంత్రుల పేర్లు పెట్టి ఇనాగ్యురేషన్ చేసినట్లుగా బోర్డు పెట్టారు. అశోక్‌గజపతి రాజు, ఫరూక్ గారి పేర్లతో ఉన్నాయి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః ప్రశ్న హనుమకొండకి సంబంధించినది. డిమాండ్స్‌లో చెప్పండి లేదా మరొక ప్రశ్న వెయ్యండి. వివరాలు మంత్రిగారికి పంపండి.

శ్రీ డి. నాగేందర్ః మంత్రులు పోకపోయినా వారి పేర్లను మిస్‌యూజ్ చేశారు. వారి మీద యాక్షన్ తీసుకోవాలి.

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. మీరు చెప్పింది రికార్డ్ అయింది.

ఉ.9.30

శ్రీ ఎం. ధర్మారావు (హనుమకొండ) : హనుమకొండలో నడి నగరంలో సర్వే నెం.166 భూమి విషయంలో ల్యాండ్ గ్రాబింగ్ క్రింద కొందరు నాయకుల మీద కేసు పెట్టారు. కోర్టు వరకూ ఈ వ్యవహారం పోయింది. చాలా ముఖ్యమైన ల్యాండ్. కోట్లాది రూపాయల విలువ చేస్తుంది. అన్యాక్రాంతం అవుతోందని వివిధ రాజకీయ పార్టీల వారు, నాయకులు ఉద్యమం చేశారు. ఆ భూమిని రక్షించే విషయంలో అప్పటి ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభించడం వల్ల, ఈ నాడు మంత్రి శ్రీహరి గారి నాయకత్వంలో దానిని రక్షించడానికి, భూమిని రక్షించి, దానిలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడానికి, పెద్ద యెత్తున ఉద్యమం చెయ్యడం జరిగింది. 6 ఎకరాల 16 గుంటలలో ఇప్పటికే ప్రయివేటు ఇళ్లు నిర్మించడం జరిగింది. చాలా మంది పేదలు, మధ్య తరగతి వారు ఇళ్లను నిర్మించుకున్నారు. కోర్టు యొక్క ఉత్తర్వుల మేరకు రెగ్యులరైజ్ చెయ్యడానికి మార్కెట్ వాల్యుని ఫిక్స్ చేసి, వారికి న్యాయం చెయ్యాలి.

శ్రీ ఇ. దయాకర రావు: ఇది చాలా ముఖ్యమైన ల్యాండ్. గవర్నమెంట్ ఆఫీసులు కట్టుకుంటే సెంటర్‌లో ఉండి వీలుగా ఉంటుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అప్పటి మంత్రి హయగ్రీవాచారిగారు దానిని ఆక్రమించుకున్నారు. ప్రస్తుతం మంత్రి శ్రీహరిగారు దానిని రక్షించడం కోసం యాక్షన్ కమిటీకి కన్వీనర్‌గా ఉంటే, సి.పి.ఐ, సి.పి.ఎం, బి.జె.పి వారంతా కలసి కోర్టుకు వెళ్లి గవర్నమెంట్ ల్యాండ్ అని రుజువు చేశారు. మళ్లీ లిటిగేషన్ రావడం వల్ల ఆగింది. ఆ ల్యాండ్‌ను వెంటనే టేకప్ చెయ్యాలని రెవెన్యూ మంత్రిగారికి కోరుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the Advocate General is handling the matter on behalf of the Government. The Court's decision is awaited. This is protracted litigation. According to the files, the first action was taken in the year 1974. According to records this is a land handed over to the Municipality in 1946. It has a strange history. There is very protracted litigation. Sri Narsimhaiah has mentioned about tampering of records. But law will take its own course.

Madam, with regard to S.No.191, I think it is a separate question. If the Hon'ble Member puts that question and if you are kind enough to admit it, I will definitely answer.

SRI D.NAGENDER: Is it not your responsibility to take action?

SRI P.ASHOK GAJAPATHI RAJU: What is my responbsibility? You may kindly enlighten me as to what my responsibility is. If a member thinks that it is his responsibility to filibuster only to divert the House, I have nothing to say.

Madam, there is no doubt that this is prime land. There is no doubt that this is prime urban land today and the Government is definitely going to protect it.

SRI D.NAGENDER: Have you gone to inaugurate that building or not?

MADAM SPEAKER: Now onwards single supplementaries.

## అనంతపురంలోని ఎస్.కె. యూనివర్సిటీలో ఉద్యోగాలను భర్తీ చేయుట

ప్రశ్న నెం.118 (957 )

సర్వశ్రీ ఎం.వి. మైసూరా రెడ్డి (కమలాపురం) , జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) , శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) ః- గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ ) అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర సిబ్బందికి సబంధించి ఎస్.సిలు, ఎస్.టిలు, ఒ.సిల పదవులను భర్తీ చెయ్యని మాట నిజమేనా?
ఆ ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?
సి ) ఈ పదవులను ఎప్పుడు భర్తీ చేస్తారు?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు )**

అ, ఆ) లేదండీ. 1997వ సంవత్సరంలో ఎస్.సి, ఎస్.టి, బి.సిలు మరియు ఒ.సిల రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి 44 బోధన, 18 బోధనేతర పదవులను భర్తీ చెయ్యడం కోసం విశ్వవిద్యాలయం ఒక ప్రకటన చేసింది. 1998 జులైలో హైకోర్టు కేసును పరిష్కరించిన తరువాత 21 బోధన పదవులను భర్తీ చెయ్యడం జరిగింది. ఎస్.సి,ఎస్.టిలకు రిజర్వ్ చేసిన 20 బ్యాక్‌లాగ్ బోధన పదవులను భర్తీ చెయ్యడానికి 26-5-99వ తేదీన విశ్వవిద్యాలయం మరొక ప్రకటన చేసింది. ఏడుగురు అభ్యర్థులకు నియామకపు ఉత్తరువులను జారీచేయడమయినది. అయితే ఇద్దరు అభ్యర్థులు పదవులలో చేరలేదు. ఆ సమయంలో అర్హులయిన అభ్యర్థులు లభించనందున మిగిలిన 15 బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చెయ్యడానికి వీలు కలుగలేదు. ఎస్.సి, ఎస్.టిల బ్యాక్‌లాగ్ ఖాళీలతో సహా 18 బోధనేతర పదవులకు గాను 3 పదవులను భర్తీచెయ్యడమయింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినందున మిగిలిన 15 పదవులను భర్తీ చెయ్యడానికి వీలు కలుగలేదు.
ఇ) బోధన, బోధనేతర పదవులను భర్తీ చెయ్యడానికి త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడమవుతుంది.
ఉ. 9.40

డా.ఎం.వి.మైసూరారెడ్డి : మేడమ్ స్పీకర్, నా దురదృష్టం ఏమిటో నా ప్రశ్నలు ఎప్పుడూ ఆఖరున వస్తున్నాయి.

MADAM SPEAKER : Anyhow, you are getting the opportunity to ask.

డా.ఎం.వి.మైసూరారెడ్డి: సింగిల్ సప్లిమెంటరీస్ ఇస్తున్నారు కదా!

మేడమ్ స్పీకర్ : మీకు అదయినా వస్తున్నది, మిగతా మెంబర్స్‌కు అది కూడ రావడం లేదు కదా!

డా.ఎం.వి.మైసూరారెడ్డి: మంత్రిగారు ఇచ్చిన జవాబులోనే ఉంది. ఎప్పుడో 1997 సంవత్సరం నుండి ఈ సమస్య నానుతూ ఉంది ఖాళీ పోస్టుల భర్తీ గురించి. కాని 1999లో కొన్ని పోస్టులు ఫిల్ అప్ చేశామన్నారు. అయితే అర్హులైన అభ్యర్థులు దొరకని కారణంగా 15 బ్యాక్‌లాగ్ వేకన్సీలను ఫిల్ అప్ చేయలేకపోయామన్నారు. ఇది 1999లో జరిగింది. ఇప్పటికి, రెండు, మూడు సంవత్సరాలవుతూ ఉంది, ఎందుకు ఆ బ్యాక్‌లాగ్ వేకన్సీలను ఫిల్ అప్ చేయలేదు. ఫిల్ అప్ చేసే దానికి ప్రయత్నం

చేయలేదా అని మంత్రిగారిని అడుగుతూ, దానికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. అలాగే నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి సంబంధించి, ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన 18 పదవులకు గాను మూడింటిని ఫిల్ అప్ చేసి మిగతా 15 పోస్టులను హైకోర్టు ఇంటెరిమ్ డైరక్షన్స్ వల్ల ఫిల్ అప్ చేయలేదన్నారు. ఏమిటా ఇంటెరిమ్ డైరక్షన్స్? కేవలం ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ వేకన్సీల గురించే ఆ డైరక్షన్స్ ఇవ్వబడ్డాయా లేక ఇతర కులాలకు సంబంధించి కూడ ఇచ్చారా? డిస్‌ప్యూట్ ఏమైన ఉందా? డిస్‌ప్యూట్ లేకపోతే ఎందుకు ఫిల్ అప్ చేయలేదు? అదే విధంగా 'సెట్ ' 'స్లెట్ ' అర్హత విషయంలో కొన్ని రిలాక్సేషన్స్ ఇచ్చి ఫిల్ అప్ చేయవచ్చునని ఉంది. అట్లాగే ఎస్.సి, ఎస్.టి.ల్లో మెన్ దొరక్కపోతే, వుమెన్, వుమెన్ దొరక్కపోతే మెన్ కూడ తీసుకోవచ్చు. కాబట్టి ఈ విధంగా గైడ్‌లైన్స్‌ను లిబరలైజ్ చేసి బ్యాక్‌లాగ్ వేకన్సీలను వెంటనే భర్తీ చేస్తారా? ఇది ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు సంబంధించిన సమస్య. ఒకవైపు ఉద్యోగాలు లేవని బాధపడుతున్న సమయంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడం చాల అన్యాయం . కాబట్టి దీనికి ఒక టైమ్ ఫ్రేమ్ సెట్ చేసి, ఎప్పటిలోగా ఈ ఖాళీలను ఫిల్ అప్ చేస్తారు?

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, ఎస్.కె.యూనివర్సిటిలో మొత్తం 44 టీచింగ్ పోస్టులున్నాయి. అందులో 21 పోస్టులను ఫిల్ అప్ చేయడం జరిగింది. అయితే ఎస్.సి., ఎస్.టి. లకు సంబంధించి 20 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కొరకు 26-5-1999వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడమయింది. దాని ప్రకారం 7 మంది సెలక్టు కాగా, అందులో ఇద్దరు జాయిన్ కాలేదు. అందువల్ల 5 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయి. దాని తరువాత మళ్లీ కొంత సమయం ఇస్తే, అర్హులైన అభ్యర్థులు వస్తారేమో అనే ఉద్దేశ్యంతో ఆపి ఉంచడం జరిగింది. నెక్స్ట్ అకడమిక్ ఇయర్‌లో అంటే జూన్ లోపల మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి, అర్హులైన ఎస్.సి., ఎస్.టి అభ్యర్థులతో ఫిల్ అప్ చేయడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకొంటాం .

డా.ఎం.వి.మైసూరారెడ్డి: మూడు సంవత్సరాలైనా అర్హులైన అభ్యర్థులు దొరకలేదా? తొందరగా నోటిఫికేషన్ ఇవ్వవచ్చు కదా!

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, ఈ జూన్ లోపల నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. నెక్స్ట్ అకడమిక్ ఇయర్‌లో ఫిల్ అప్ చేయడానికి ప్రయత్నం చేస్తాం .

## తాండూరులో కంది పరిశోధన కేంద్రాన్ని స్థాపించుట

ప్రశ్న నంబరు 119(1378)

శ్రీ పి.మహేందర్‌రెడ్డి (తాండూరు) : గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) ఆంధ్రప్రదేశ్‌లో కందిపప్పును ఉత్పత్తి చేయడం, సరఫరా చేయడంలో ప్రాముఖ్యం కలిగి ఉన్న తాండూరు నియోజకవర్గంలో కందిపప్పు కోసం ఒక పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా?
(ఆ) అయితే, ప్రస్తుతం ఆ ప్రతిపాదనలు ఏ దశలో ఉన్నాయి?
(ఇ) ఎప్పటిలోగా ఆ పనిని ప్రారంభించి, పూర్తి చేస్తారు?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వి.శోభనాద్రీశ్వరరావు):**

(అ) లేదండి.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ పి. మహేందర్‌రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలోనే తాండూరులో కందిపప్పును ఎక్కువగా పండిస్తారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలకు కూడ తాండూరు నుండి కందిపప్పును సరఫరా చేయడం జరుగుతుంది. నంద్యాల, గుంటూరుల్లో ఏ విధంగా అయితే కంది పంట పరిశోధనా కేంద్రాలున్నాయో, అదే విధంగా తాండూరులో కూడ అటువంటి పరిశోధనా కేంద్ర ఏర్పాటు అవసరం ఉంది. ఇక్కడి రైతులు 40 వేల ఎకరాల్లో కంది పంట పండిస్తున్నారు. కాబట్టి పరిశోధనా కేంద్రం తప్పనిసరి . అదే విధంగా కల్తీ విత్తనాలను సరఫరా చేయడం వల్ల కంది పంట దిగుబడి తగ్గిపోతున్నది . అందువల్ల గవర్నమెంటే విత్తనాలను అక్కడ సరఫరా చేస్తే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి.శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు మనవి చేసినట్లుగా, తాండూరు ప్రాంతంలో రెడ్‌గ్రామ్‌ను ఎక్కువగా పండిస్తూ ఉంటారు. అక్కడి సాయిల్ హెవీ సాయిల్. కంది పంటకు అనుకూలమైనది. అక్కడ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విద్యాలయానికి చెందిన ఒక రీసెర్చ్ స్టేషన్ ఉంది. అక్కడ సోర్గమ్, సన్‌ఫ్లవర్ పంటల గురించి ప్రధానంగా పరిశోధనలు చేస్తూ ఉంటారు. అదే విధంగా పల్సెసెస్,ఆయిల్ సీడ్స్ గురించి పరిశోధనలు జరుపుతూ ఉంటారు. ముఖ్యంగా రెడ్‌గ్రామ్‌కు సంబంధించి ఆ ప్రాంతంలో అక్కడ ఉన్నటువంటి భూమిలో ఏయే రకాల విత్తనాలు అత్యధికమైనటువంటి దిగుబడులు ఇస్తాయి, అందుకు అనుసరించవలసిన వ్యవసాయ పద్ధతులేమిటో కూడ పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రత్యేక్యంగా కొన్ని తెగుళ్లు వల్ల మూడేళ్లుగా అక్కడ కంది పంట దిగుబడి తగ్గుతూ వస్తున్నది. ఇప్పుడు దాదాపు 500 కిలోలు పర్ హెక్టార్ పంట దిగుబడి వస్తున్నది. ఈ తెగుళ్ల నివారణకు గాను ముఖ్యంగా అక్కడ కొన్ని యాంత్రీకరణ పద్ధతుల ద్వారా పురుగు మందులు చల్లడానికి ట్రాక్టెడ్ మౌంటెడ్ స్ప్రేయర్‌ను ఉపయోగించవలసిన అవసరం ఉంది. దానికి సంబంధించిన ప్రదర్శనశాలను ఏర్పాటు చేయాలనుకొంటున్నాం. గౌరవ సభ్యులు విత్తనాల సరఫరా గురించి చెప్పారు. చాల మంచి వెరైటీస్ సరఫరా చేస్తున్నాం. ఆశ, లక్ష్మి, దుర్గ, ప్రగతి, మారుతి, పల్నాడు వంటి మంచి విత్తనాలను సరఫరా చేస్తున్నాం . విత్తనాల నాణ్యతలో ఏ మాత్రం లోపం లేని మంచి విత్తనాలను అక్కడ పంపిణీ జరిగేటట్లు చర్యలు తీసుకొంటున్నాం . ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని కార్యక్రమాల మూలంగా ఇటీవల రెడ్‌గ్రామ్ పంట విస్తీర్ణం పెరుగుతున్నది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, అందుకు అవసరమైన కార్యక్రమాలు అక్కడ జరిగేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

MADAM SPEAKER: Question No. 120 (1644-I **)** is postponed at the request of the Member.

MADAM SPEAKER: Question No.120-A and 120-B are postponed at the request of the Members concerned.

## జీరో అవర్

డా.ఎం.వి.మైసూరారెడ్డి: నిన్న నేను కామినేని హాస్పిటల్‌కు సంబంధించి ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను.

MADAM SPEAKER: I will have a look into it. I will examine it. Now let us go to Zero Hour.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: ఎగ్జామిన్ అంటే ఎట్లా మేడమ్?

MADAM SPEAKER: I will examine and let you know.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: ఎగ్జామిన్ చేస్తామని అంటారేమిటి మేడమ్?

స్పీకర్ : –ఐ వాంట్ టు ఎగ్జామిన్....

DR.Y.S.RAJASEKHARA REDDY: Will you examine by tomorrow?

MADAM SPEAKER: Let me examine it.

డా.ఎం.వి.మైసూరారెడ్డి: అంటే లీవ్ గ్రాంట్ చేసే దానికి ఎగ్జామిన్ చేస్తామంటున్నారా?

మేడమ్ స్పీకర్ : లెట్ మీ ఎగ్జామిన్. మీరు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. దానిని నేను ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ పి. సాంబశివరాజు (సతివాడ) : అధ్యక్షా, ఇది రెవెన్యూ మంత్రిగారికి సంబంధించినది. ఇటీవల ఎస్.సి. కమిటీ విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చినపుడు, నెల్లిమర్ల మండలంలోని పెదకరిమి గ్రామానికి చెందిన ఎస్.సి.లు తమ భూములను నాన్ ఎస్.సి. వాళ్లు ఆక్రమించుకొన్నారని, కాబట్టి తమ భూములను తమకు స్వాధీనం అయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా కమిటీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దాంతో ఆ వినతిపత్రాన్ని కలెక్టరుగారు జాయింట్ కలెక్టరుకు ఇవ్వగా, ఆయన 14వ తారీఖున ఆ గ్రామానికి వెళ్లి విషయాన్ని పరిశీలించేటప్పుడు ఆ నాన్ ఎస్.సి. వాళ్లు జాయింట్ కలెక్టరును ఇన్సల్ట్‌గా మాట్లాడటం జరిగింది. గత పది సంవత్సరాల నుండి ఆ భూములన్నీ ఎస్.సి. రైతుల స్వాధీనంలో ఉన్నాయి, అయితే నాన్ ఎస్.సి.లు ఆ భూములను గ్రాబ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది పోరంబోకు ల్యాండ్. కాబట్టి దీనిని రెవెన్యూ శాఖ మంత్రిగారు పరిశీలించి, ఎస్.సి.లకు చెందిన భూములను ఎస్.సి.లకే చెందేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని రెవెన్యూ మినిస్టర్‌గారి దృష్టికి తీసుకొనివెళ్లతాను.
ఉ. 9.50

**شری پریم سنگھ راتھوڑ-** ادھیکش مہادیو ہندی ہماری راشٹر ایہ بھاشا ہے- ہندی کے پرتی سبھی لوگوں کو آدر ہے- اس سدن میں تلگو میں بات کرتا ہوں تو کئی ساتھی ودھایک لوگ کہتے ہیں کہ راتھوڑ تم ہندی میں بات کرو - ادھیکش مہادیو ہندی اکیڈمی کو یہاں پر آندھرا پردیش سرکار دوارا سری انجیاجی کے مکھیا منتری رہنے کے وقت اسکو استھاپت کیا گیا تھا- آج اسکی پر ستھتی اتنی خراب ہے ادھیکش جی کے وہاں پر تنخواہ دینے کے لئے بھی نہیں ہے- ہندی اکیڈمی کے نام پر اگر تنخواہ دینے کے لئے بھی وہ ستھا نہیں ہے تو یہ ڈر گیا پور ہے بول کر کہ میں کہتا ہوں- ہندی بھی اردو کی طرح، تلگو کی طرح ایک سانت بھاشا ہے، جو وشو کہ قریب قریبSouth Asia کے کئی شہروں میں ماریشس میں، فوجی میں، سرینم میں، تیبڈانٹ میں، تباکو میں اور کئی دیشوں کے اندر ہندی کہ پرتی پریم ہے- میں یہ نہیں کہتا کہ ہندی کو زیادہ کرنا چاہئے اور ہندی کو اوپر ہونا چاہیئے دوسری بھاشاؤں کو نہیں- سبھی بھاشاؤں کو اوپر ہونا چاہیئے- اردو اکیڈمی کو، تلگو اکیڈمی کو دھن دیا جاتا ہے تو ہندی اکیڈمی کہ پرتی پریم ہونا چاہیئے- آپ کو پتہ ہے ادھیکش جی ہمارے سورگیہ مکھیا منتری شری این ٹی راما راؤ جی کو ہندی کہ پرتی کافی پریم تھا- انہوں نے ٹیچر رکھے تھے اور ہمارے ابھی کہ مکھیا منتری چندرا بابو نائیڈو جی بہت ہی جوان ہے، ٹھیک ہے، یوا ہے ان کو بھی اگر بھوش میں دیش کے پردھان منتری بننے کا اگر اوسر ملتا ہے تو ہندی جانکاری کی کافی ضرورت ہوتی ہے- میں آپ کو دھنیوا د دیتا ہوں ا دھیکش جی مکھیا منتری ٹھیک ہے، آیو ہے ابھی50 سال کی عمر ہے ان کا بھوش میں سارے بھارت ورش میں ان کا نام ہو سکتا ہے- میں آپ کے دورا پرارتھنا کرتا ہوں کہ ہندی اکیڈمی کو دھن دیجئے اور ایک ایسے آدمی کو ہندی اکیڈمی کا چیرمین بنایئے جو ہندی کے پرتی پریم رکھتا ہو- اگر دھن کا ابھوت ہو تو بھی کہیں نہ کہیں سے وہ ستھا کر کہ ہندی کے پرتی کچھ اور زیادہ کر کہ رکھے گا- اور ادھیکش جی آپ کو ایک چھوٹی سی جانکاری دینا چاہتا ہوں بھارت کے راشٹر ایہ پتی کے آر نارائین جی نے پچاسویں سوریہ جینتی کہ اوسر پر ہندی بھاشا کہ پرتی اپنی شردھا ویکت کئے - کے- وینکٹیش راؤ جو آندھرا پردیش پریس اکیڈمی کہ چیرمین ہے انہوں نے بھی کہا ہے ہندی ایک ایسی بھاشا ہے جس کہ مادھیم سے اور پریم شردھا بڑھ سکے- اتنا ہی نہیں ادھیکش جی ایک چھوٹی ونتی آپ سے کرنا چاہتا ہوں، بقر عید کا مہینہ ہے بقر عید کو تھوڑے ہی دن، چار پانچ دن بچے ہیں ہزاروں گائیوں کو لے جا کر کہ کاٹ دیا جاتا ہے- جبکہ ایکٹ ہے 1977 آندھرا پردیش پروھبیشن آف کاؤ سیل ایکٹ ہے- اس کے تحت اس بار پوری طریقے سے اس پر سختی لانا چاہئے- نر دوش گائیوں کالا کر نہیں کاٹنا چاہیئے ایسا میں سرکار کو آپ کے پرتی کہتے ہوئے دھنیوا د دیتا ہوں-

**کے وجئے راما راؤ-** ادھیکش صاحب جو مسلئے راتھوڑ صاحب نے لائے ہیں وہ ایجوکیشن منسٹر صاحب کو بتاؤنگا میں نوٹ کر لیا ہوں-

---

SRI ASADUDDIN OWAISI (Charminar) : This issue which I am now going to raise had been raised by me earlier numerous number of times in this august House. I have got the same answer every time that it would be examined and action would be taken. This issue was also raised by me in DDRC meeting of Hyderabad Collector. This issue pertains to my Constituency Charminar. The concerned Minister for Hyderabad ie., Miniter for Roads & Buildings knows very well what I would raise

now. This is with regards issuance of pattas to the residents of Fathima Nagar and Farooq Nagar situated adjacent to Falaknuma Palace. In 1995 the then Hon'ble Chief Minister late Sri N.T.Rama Rao had given pattas to the residents of these areas. When Sri Chandrababu Naidu became Chief Minister, he issued another 500 pattas to these residents. The Police Department is still claiming that this land belongs to Police Department. It is a fact that a GO was issued in 1993 where an area is earmarked for Police Department. It is the responsibility of the Revenue Department to ensure before issue of pattas. The pattas were issued to the people living there. Despite the same, the police people are going and harassing them. Numerous number of times I have raised this issue. I have got the same answer. I would like to know from the concerned Minister whether he is going to give the same answswer or is he going to take action. Many a time Janma Bhoomi and Grama Sabhas were conducted in these areas. The residents gave complaints that they were being harassed by the Police authorities.

I request the Hon'ble Minister to kindly convene a meeting with the Revenue Department, Police Department along with me to solve the problem once and for all.

SRI K. VIJAYARAMA RAO: The issue raised by the Hon'ble Member relates to issue of pattas to the persons who are residing nearer to Faluknuma Palace. This relates to Revenue Minister. I will once again bring it to his notice. He will do all that he can do to solve this problem.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, రాజ్యాంగంలో పనిచేసుకునే హక్కు ఉంది. బ్రతికే హక్కు ఉంది. హైదరాబాదులో ఉన్న లక్షలాది దళిత, అణగారిన, ఆర్థికంగా వెనకబడిన కుటుంబాల వారు చేతి వృత్తులు చేసుకోడానికి పని లేక రిక్షాలు లాక్కుంటూ, చిన్న చిన్న తోపుడు బండ్లు నడుపుకుంటున్నారు. కాని ఇటువంటి స్లో మూవింగ్ వెహికిల్సుపై సిటీ పోలీసు కమీషనరు గారు ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షల వల్ల వీరంతా ఎంతో ఆందోళనతో ఉన్నారు. అర్థాకలితో మ్రగ్గుతున్నారు. పని చేస్తున్న గంటలలో మాత్రం బయటకు వెళ్లవద్దని అంటే ఎలా? పని గంటలలో బయటకు వెళ్లకపోతే పని దొరకదు. ఈ స్లో మూవింగ్ వెహికిల్సుకి గొడ్డోగొప్పో పని దొరుకుతుందని అనుకుంటే వారిని ఆ టైములో బయటకు వెళ్ల వద్దని అంటే, నేను అడిగేది, సిటీ పోలీసు కమీషనరు గారికి రోడ్డు క్లియర్‌గా ఉంచవలసిన బాధ్యత వారికుంది, కాదనడం లేదు. పేదవాడిని బ్రతకనిచ్చే బాధ్యత కూడా వారి కుంది. వాటిని బందు చేయించి, మార్చి 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చేలా పెట్టారు. ఆందోళనతో, అర్థాకలితో పస్తులుంటున్నారు వారు. ఇప్పటికైనా సిటీ పోలీసు కమిషనరు గారు ఈ ఉత్తర్వులన్నింటినీ తొలగించవలసిన అవసరం ఉంది. రోడ్డు క్లియరెన్సు కావాలంటే, దానికి ప్రత్యామ్నాయం చూపించమంటున్నాం. ప్రత్యామ్నాయాన్ని ప్రభుత్వం ప్రొవైడ్ చేయాలి. రిక్షాలు, చిన్న బండ్లు లాగి బ్రతికే వారిని బ్రతకనీయకుండా ఇలా అవాంతరాలు కల్పిస్తే ఏం న్యాయం? హైదరాబాదులో పేద వాళ్లను 'నందనవనం' లోకి పంపిస్తే వాళ్లు అక్కడ ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఈ పేదవారిని బయటకు రానీయకుండా, బిజీ అవర్స్ అని చెప్పి లోపల వేసి తాళం వేస్తే, రాజ్యాంగ వ్యతిరేకం కాదా? పేదవారిని బ్రతకనీయకుండా చేస్తున్నాడు. చేతి వృత్తులు లేక కూలీలుగా మారి, చిన్న చిన్న తోపుడు బండ్లు నడిపే వారికి వేరే ప్రత్యామ్నాయం చూపించి రోడ్డు క్లియరెన్సు చేపట్టాల్సింది. వాళ్ల బ్రతుకుల మీద దెబ్బ కొట్టవద్దు. ఇప్పటికైనా సరే. ఈ ప్రభుత్వం ఆందోళనకు గురవుతున్న లక్షలాది కుటుంబాల గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. భాగ్యనగర్ బడుగుజీవులు ఉరి వేసుకునే పరిస్థితి రాకూడదని కోరుతున్నాను.

ఉ. 10 . 00

హోంమంత్రిగారు లేరు . ఇది పూర్తిగా హోంమంత్రిగారికి సంబంధించిన అంశం . దీనిని ఎవరూ రాసుకున్నట్లు కూడా లేదు . రాసుకోకుండా ఎట్లా ? హోం మంత్రిగారు లేకుండా .......

SRI ASADUDDIN OWAISI: It is a very important issue. It pertains to the lives of poor people.

శ్రీ నోముల నర్సింహయ్య : లక్షలాది కుటుంబాల పొట్ట కొడుతున్నారు . ఇది సిటి పోలీసు కమీషనర్‌గారు కావాలని చేస్తున్న చర్య . హోంమంత్రిగారికి దగ్గరకు నిన్న వెళితే నా దృష్టికి రాలేదని అన్నారు . లక్ష కుటుంబాలు . క్లింటన్ గారు వచ్చినప్పుడు బిచ్చగాళ్లను తొలగించారు . వీళ్లను తీసుకుని జనాభా తక్కువ ఉన్న బయట దేశాలలో పెట్టండి . వారు వారంరోజుల నుండి ఆందోళన చేస్తున్న సమస్య . హోంమంత్రిగారు ఉంటేగాని ఉపయోగం జరగదు . ఇది వారికి సంబంధించింది . వారు ఏదయితే ఆర్డరు ఇచ్చారో దానిని తీసివే యాల్సిన అవసరం ఉంది, ఆ బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . హోంమంత్రిగారు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది . వారు వురివేసుకుని భాగ్యనగరంలో చచ్చే పరిస్థితి రావద్దని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ కె . విజయ రామారావు : అధ్యక్షా, గౌరవసభ్యులు ఎన్‌క్రోచ్‌మెంట్‌లో ఇండ్లు తీసివేసిన వారి గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . మీ ఆందోళన అర్థం చేసుకున్నాను . హోంమంత్రిగారు లేరు . వారు చెప్పిన విషయం వెంటనే పోలీసుశాఖ దృష్టికి తేవడం జరుగుతుంది . హోంమంత్రిగారి దృష్టికి తేవడం జరుగుతుంది . వారు తగినచర్య తీసుకుంటారు .

శ్రీమతి జె . దుర్గాంబ (మాచెర్ల) : అధ్యక్షా, గుంటూరు జిల్లా మాచెర్ల నియోజకవర్గంలో విజయపురి సౌత్‌లో ఎటువంటి స్థానిక పరిపాలన లేదు . అక్కడ ఉద్యోగస్థులే కాకుండా నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం సమయంలో అనేక కారణాల వలన అక్కడకు వచ్చి స్థిరపడిన ప్రజలు మొత్తం 10 వేల మంది జనాభా ఉన్నారు . జన్మభూమి కార్యక్రమాలలో అక్కడకు వెళ్లినప్పుడు రెవిన్యూ, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన అనేక సమస్యలు చెబుతున్నారు . వారిని పరిశీలించాలని ప్రయత్నం చెసినపుడు ఏ డిపార్ట్‌మెంట్‌కు ఆ డిపార్ట్‌మెంట్ మాకు సంబంధం లేదని చెబుతున్నారు . అక్కడ ఎటువంటి స్థానిక పరిపాలన లేకుండా ప్రజలకు బాధ్యత వహించి సౌకర్యాలు కలుగజేయడానికి అవకాశం లేకుండా వుంది కనుక ఈ విషయాన్ని గుంటూరు జిల్లా కలక్టరుగారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది . దీనికి ప్రభుత్వం వెంటనే స్పందించి అక్కడ స్థానిక పరిపాలన విధానం ఏర్పాటుచేస్తే బాగుంటుంది . కరంటు డొమెస్టిక్ క్యాటగరీ కూడా రు 7 వేస్తునారు . ఎటువంటి స్లాబ్ సిస్టం లేదు . ఇది కాక బెస్తవారికి చెందిన 400 ఇండ్లు కేటాయించినా వారు అవి నిర్మించుకోడానికి నీటి వసతిలేక చాలా దురప్రాంతం నుండి నీరు మోసుకుని తెచ్చుకుని బేస్‌మట్టం వరకు పూర్తిచేసుకోవడం జరిగింది . వారికి మంచినీటి సౌకర్యం వెంటనే కలిగించాలని కోరుతున్నాను . విజయపురి సౌత్ ఆటస్థలం కూడా ఆక్రమణకు గురయింది . వీటన్నింటిని పరిష్కరించేందుకు వెంటనే ప్రభుత్వం స్పందించి ముందుకు రావాలని మీద్వారా కోరుతున్నాను .

SRI Y. RAMAKRISHNUDU: The issues have been noted down. We will do whatever possible.

శ్రీ పి . రాములు : అధ్యక్షా, ఇది మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన అక్రమ ఇసుక తరలింపు నివారించడానికి ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . మా జిల్లాలో వర్షపాతం చాలా తక్కువ, కరువు కాటకాలకు నిలయమై రోజురోజుకు భూగర్భజలాలు తగ్గిపోతున్న ఈ తరుణంలో అక్రమ ఇసుక రవాణా చేసి వ్యవసాయదారులకు ఏంతో కష్టం కలిగించడం

జరుగుతోంది . ఈ జిల్లాను కరువు బారినుండి కాపాడడానికి ముఖ్యమంత్రిగారు వాటర్‌షెడ్ కార్యక్రమాలు అమలుచేసి దానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న పరిస్థితిలో అక్రమ ఇసుక రవాణా వలన భూగర్భజలాలు ఇంకిపోయి ఫలితాలు రైతులకు అందడంలేదు . దయచేసి దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . జిల్లా రైతాంగం పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు ఆందోళన చేసున్న ఈ పరిస్థితిలో దీనివలన ఉన్న భూగర్భజలాలు ఇంకిపోయి రైతులు చాలా దీనావస్థలో వున్న విషయం ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . విషయం డిడిఆర్‌సి జిల్లా మీటింగ్‌లో కూడా చాలాసార్లు జిల్లా అధికారుల దృష్టికి తేవడం జరిగింది . ముఖ్యంగా అచ్చంపేట నియోజకవర్గం దుంధుబి నది డిండివాగు దగ్గర డిండి చింతపల్లి, సుద్దకల్లు, రఘుపతిపేట, తిరుమలాపూరు, సదగోడు, మొలగర ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను తరలించడం జరుగుతోంది . దీనివలన ప్రభుత్వానికి ఎటువంటి సిల్టరైజేషన్ ట్యాక్స్‌గానీ, రాయల్టీగానీ రావడంలేదు . భూగర్భజలాలు ఇంకిపోవడం వలన రైతుల పంపుసెట్లు పనిచేయడంలేదు . అందువలన పోలీసు, రెవిన్యూ శాఖల సహకారంలో ఈ అక్రమ ఇసుక రవాణాను అరిక ట్టి, భూగర్భ జలాలను కాపాడడమే కాకుండా ఆ ప్రాంత రైతులను ఆదుకోవడానికి వెంటనే అన్ని చర్యలు చేపట్టవలసిందిగా మీద్వారా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు వారు కూడా రైతు కాబట్టి దీనిని వెంటనే అరికట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీద్వా రా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : గౌరవసభ్యులు రాములుగారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది . తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది .

Dr. M.V.MYSOORA REDDY: Before going to the petitions, I am on a point of order. మన శాసనసభలో జరిగే చర్చలు మనం సమగ్రంగా ఏమి చేస్తున్నాము అనేది ప్రజానీకానికి తెలియవలసి ఉంది . కమ్యూనికేషన్ సిస్టం లేకపోతే మనకు పత్రికలే ఆధారంగా వుండేవి . చర్చ చేసినవి పదిమందీ పత్రికలలో చదివేవారు . ఈనాడు కమ్యూనికేషన్ పెరిగి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది . మనం ఏమి చర్చ చేస్తున్నామో పదిమంది ప్రజానీకానికి తెలియాల్సిన అవసరం ఉంది . ముఖ్యమంత్రిగారు పారదర్శకత అంటారు, జవాబుదారీ తనం ఉండాలంటారు . ఈ విషయంలో నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నా ను . కాని దురదృష్టం ఏమిటోగానీ ఈరోజు విద్యుత్‌మీద ఒక 304 నిబంధనపై అత్యంత కీలకమైన మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి సంబంధించిన ఇటువంటి సమస్యమీద ఈరోజు టెలికాస్ట్‌ను తొలగించివేశారు . ఇది శోచనీయమైన విషయం . వెంటనే రెస్టోర్ చేయించాలని కోరుతున్నాను .

SRI Y. RAMAKRISHNUDU: I am not aware of what the Hon'ble Member has said now. Anyway it is left to the Hon'ble Speaker as to the live telecast. In fact we don't have any idea from the Government side. It has to be verified by the Assembly Secretariat and set right. From the beginning we have been saying that there should be telecast of not only particular incident but through-out the Session. That is our request. If any such withdrawal is there, that can be rectified.
ఉ.10.10

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఇన్‌ఫర్మేషన్ మినిస్టర్‌గారు వెళ్లి చూసి వచ్చారు. లైవ్ టెలికాస్ట్ లేదిప్పుడు. మనం ఏమి చేస్తున్నామో ప్రజలకు తెలియాలి కదా? అందులోనూ ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తోనూ, పేద ప్రజానీకంతోనూ ముడిపడి వున్న సమస్య. ఈ రోజు మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఈ సమస్య మీదనే ఆధారపడి వున్నది. ఇది ప్రజలందరికీ సంబంధించింది. అటువంటిది, ఇది లైవ్ టెలికాస్ట్ కాకపోతే ఏమి ఉపయోగం, ప్రజలందరూ చూడవలసిందే.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి ః  అధ్యక్షా, లెజిస్లేచర్ ప్రెమిసెస్ అంతా స్పీకర్‌గారి కంట్రోల్‌లోనే వుంటుంది. రూల్స్, రెగ్యులేషన్స్, సిస్టమ్స్, అన్నీ స్పీకర్‌గారి ఆదేశాల ప్రకారమే జరగాలి. ట్రాన్స్‌పరెన్సీ వుండాలనే ఉద్దేశ్యంతో, ఈ రాష్ట్ర ప్రజలు ఇక్కడ ఏమి జరుగుతుందో చూడాలనే ఉద్దేశ్యంతో, స్పీకర్‌గారు లైవ్ టెలికాస్ట్ ఫెసిలిటీ క్రియేట్ చేసారు. ఈ ఫెసిలిటీని క్రియేట్ చేయడానికి కారణం, what all the proceedings should be totally transparent and be made available to the people ఈ రోజు ........... some subjects which are to be discussed, they should come up very shortly. అనే ఉద్దేశ్యంతో, దానిని బ్లాక్ అవుట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇలా చేసారు. The Government claims the ignorance of the whole thing. What we would request is that let the live telecast be restored ఇక రెండవది, ఈ ఇన్‌సిడెంట్ ఏ విధంగా జరిగిందనేదానిని దయచేసి ఎంక్వైరీ చేయించండి. so that such type of occurances will not recur again. ఇటువంటి సంఘటనలు తిరిగి జరగకుండా వుండడానికి తమరు ఎంక్వైరీ వేయించండి. If you can give us tea break for some time and then the whole thing be restored and the House proceedings can be taken up again.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, the people of the state have the right to know as to what is happening in this august House. In fact, probably, we are the first state in India to have gone for the public through live telecast. There is no editing. There is no expunging and there is no way of hiding the facts. Live telecasing is important because the people have every right to know what their representatives are doing and how they are responding to their problems. In fact, in procedures, there is a whole paragraph on telecast. I request the Chair to find out what it is and if any such a thing is happened, please take strictest possible action. But, the problem is about an allegation and a slide remark against the Chair. Kindly expunge those remarks from the records of the House and take necessary action after ascertaining the facts.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I want to clarify that from the beginning this Government is for live telecast of the House proceedings. Even before beginning of this session, we have requested the Hon'ble Speaker to give permission to whoever wants to go for live telecast and to fix the equipment for releasing the proceedings of the House. ఆ విధంగానే నేను పర్సనల్‌గా స్పీకర్ గారిని కూడా రిక్వెస్ట్ చేసాను. ఈ రోజు బహుశా టెక్నికల్ ప్రాబ్లమ్ వుందేమో. నాకు వచ్చిన సమాచారం ప్రకారం, ఆ టెక్నికల్ ఫాల్ట్‌ను రెక్టిఫై చేయమని స్పీకర్‌గారు ఆర్డర్ వేసారట. Because these premises are under the absolute control of the Hon'ble Speaker. On behalf of the Speaker, I cannot give assurance. Just now, I cam to know that the Speaker has already ordered the concerned authorities to rectify the technical defect.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఛైర్మన్ ః టెక్నికల్ ప్రాబ్లమ్స్ వున్నాయట, వాటిని రెక్టిఫై చేయమని స్పీకర్‌గారు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. They are looking into it. Madam Speaker is coming and She will tell more about it.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః ఐ విల్ టెల్ యు. సర్, ఉదయం ప్రెస్‌లో కొంతమంది మిత్రులు నాకు చెప్పారు. గవర్నమెంట్ నుంచి ఇన్‌ఫర్మేషన్ మినిస్టర్‌గారి ఆదేశాలతో ఇక్కడ లైవ్ టెలికాస్ట్ లేకుండా చేస్తున్నారు అనేది మాకు ముందరే తెలిసింది. అయినా ఊహాజనితంగా ఎందుకు చెప్పాలని నేను చెప్పలేదు. నేను ముందరే చెప్పాను, ఇది చాలా ముఖ్యమైన సమస్య. పారదర్శకత మీద చాలా నమ్మకం వున్నవారు కాబట్టి .............

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్రమైన అంతరాయం)

ఎందుకు మీరలా భుజాలు తడుముకుంటున్నారు? మీ బండారం బట్టబయలు అవుతుందనే ఉద్దేశ్యంతో మీరు లైవ్ టెలికాస్ట్ లేకుండా చేయడం ఎంతవరకు న్యాయం? లైవ్ టెలికాస్ట్‌ను రెస్టోర్ చేయండి, 304 ను టేకప్ చేయండి.

CHAIRMAN: Let the Finance Minister say.

(INTERRUPTIONS)

I have called the Finance Minister to explain.

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, గవర్నమెంట్ తరపు నుంచి, మొదటి నుంచీ చాలా క్యాటగరికల్‌గా చెప్పడం జరిగింది. ఆ రోజు నేను వున్నపుడు కూడా లైవ్ టెలికాస్ట్ ప్రవేశపెట్టాము. అసలు, the people are supposed to know the proceedings of the House and that is the concept of the Government. We want to be more transparant. అందుచేత కావాలని పెట్టించాము. ఎవరికి కావాలంటే వారికి, ట్రాన్స్‌పరెంట్‌గా ప్రొసీడింగ్స్ షూట్ చేసుకోవడానికి వీలుగా అవకాశం కల్పించడం జరిగింది. There is no editing and there is no interference by the Government as these premises are under the control of the Hon'ble Speaker. ప్రొబ్లమ్ వుంటే, స్పీకర్‌గారు దానిని రెక్టిఫై చేయిస్తున్నారని మెసేజ్ వచ్చింది. ఆ విధంగా చెబితే, ఇన్‌ఫర్మేషన్ మినిస్టర్‌గారు కట్ చేసారు, ఇంకొక మినిస్టర్‌గారు కట్ చేసారు అని చెప్పడం కరెక్ట్ కాదు. We have nothing to do with all those things.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, ఈ పర్టిక్యులర్ ఇస్యూ వచ్చినపుడు, ఆ ఇస్యూ చర్చకు రాకముందే ఎవరికి వారు, ఒకరి మీద మరొకరు దుమ్మెత్తి పోసుకోవడానికే కాలయాపన చేయడానికి ప్రయత్నిస్తున్నారు. నా సజెషన్ ఏమిటంటే, ఇది లైవ్ టెలికాస్ట్ కావాలనే ఉద్దేశ్యంలో వున్నపుడు, దీనిని మీరు పోస్ట్‌పోన్ చేయండి, లైవ్ టెలికాస్ట్ వచ్చినప్పుడు చర్చకు తీసుకోండి. ఈ రోజు అగ్రికల్చర్ డిమాండ్స్ మీద మాట్లాడుకుందాము. నా సజెషన్ అయితే ఇదే.

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

మేడమ్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. లైవ్ టెలికాస్ట్‌కు నేనే పర్మిషన్ ఇవ్వడం జరిగింది. నేను లోపలికి వెళ్లేసరికి, లైవ్ టెలికాస్ట్ రాలేదని ఇన్‌ఫర్మేషన్ వచ్చిన వెంటనే, I have called those people తేజా టి.వి. వారికి రాలేదని చెబితే, మీకు లైవ్ టెలికాస్ట్ రాలేదా అని నేనే వారిని అడగడం జరిగింది. దానిపైన నేను ఎంక్వైరీకి ఆర్డర్ వేయడం జరిగింది. I have already ordered for an inquiry and after receipt of the inquiry report, I will take necessary action against the concerned people who are responsible for such things.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, మా మలక్‌పేట నియోజక వర్గంలో ఒక 'డెఫ్ అండ్ డెమ్' స్కూల్ వుంది. ఆ స్కూల్ బిల్డింగ్‌ను వెకేట్ చేయించమని చెబుతున్నారు. తరువాత వారికి ట్రాన్స్‌లేటర్ లేడు. ఆ రెండింటికి సంబంధించి, ఆ అసోసియేషన్ వారు ఇచ్చిన రిప్రజంటేషన్‌ను తమకు పంపుతున్నాను, దీనిని పిటిషన్స్ కమిటీకి పంపించి పరిశీలింప చేయవలసిందిగా కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటీషన్ సమర్పించారు )

శ్రీ ఎం.హనుమంత రావు (మంగళగిరి) : అధ్యక్షా, ఇది మంగళగిరి మునిసిపాలిటీకి సంబంధించిన విషయం. అది తర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీ. వారు కరెంట్ బిల్లులు చెల్లించలేని పరిస్థితులలో బకాయిలు పడ్డ విషయం వాస్తవం. ఈ రోజు స్ట్రీట్ లైట్స్‌కు విద్యుత్ కట్ చేసారు. ప్రజలందరూ కూడా చీకట్లో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, అప్రజాస్వామిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ విధంగా బకాయిలు పడడానికి ప్రజలు మాత్రం బాధ్యులు కాదు. దయచేసి దానిపై చర్య తీసుకోవలసిందిగా కోరుతూ పిటిషన్‌ను పంపిస్తున్నాను.

( గౌరవ సభాపతికి పిటీషన్ సమర్పించారు )

శ్రీ జె.బాబాజీ రావు (గోపాలపురం) : అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి. కులాల వారు ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన సొమ్మును కొంతమంది అధికారులు వారి వారి బ్యాంకులలో వేసుకుని, వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. తమకు ఈ పిటిషన్‌ను పంపిస్తున్నాను, వారికి న్యాయం చేయండి.

( గౌరవ సభాపతికి పిటీషన్ సమర్పించారు )

ఉ 10 . 20

శ్రీ జి ఎస్ రావు (కొవ్వూరు) : అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో సమారు 35 సంవత్సరాల నుండి 145 మంది పోరంబోకు భూమిని అనుభవిస్తున్నారు . వారిని ఆర్‌డివో ఎవిక్షన్ చేయించడం జరిగింది .

( గౌరవ సభాపతికి పిటీషన్ సమర్పించారు )

డా . జి చిన్నారెడ్డి (వనపర్తి) : మహబూబ్‌నగర్ జిల్లాలో 13 ప్రాధమిక పాఠశాలలు 1994 నుండి ప్రభుత్వ గుర్తింపు పొందినా గ్రాంట్ ఇన్ ఎయిడ్ రావడంలేదు . వారు చాలా కష్టాలలో ఉన్నారు . వెంటనే వారికి గ్రాట్ ఇన్ ఎయిడ్ మంజూరు చేయాలని కోరుతున్నాను .

(గౌరవ సభాపతికి పిటీషన్ సమర్పించారు )

MADAM SPEAKER: Now, I request the Minister for Finance on behalf of the Minister for Home to move The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2001 and the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill 2001.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : మేడమ్, ఇప్పుడు కూడా చెకప్ చేశాము . తేజ రెస్టోర్ కాలేదు .

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2001, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్) (సవరణ) బిల్లు

SRI Y. RAMAKRISHNUDU:(Deputising the Minister for Home): Madam Speaker, with your permission, I rise to move:

"That leave be granted to introduce the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2001"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2001".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2001, ఆంధ్రప్రదేశ్ బొర్స్టల్ పాఠశాలల (సవరణ) బిల్లు

SRI Y. RAMAKRISHNUDU (Deputising the Minister for Home): Madam Speaker, with your permission, I rise to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER:Now, let us go to the under Rule 304, to raise the matter regarding losses suffered by APGENCO and APTRANSCO due to purchase of power at higher cost from Naptha based I.P.Ps in the state.

(INTERRUPTIONS)

Tea break for ten minutes.

(The House then adjourned at 10.24 a.m. for tea break)

----

**(The House re-assembled at 10.38 a.m. after the tea break with the Hon'ble Speaker in the Chair)**

MADAM SPEAKER: Now let us take up the first matter posted under Rule 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్రంలో నాఫ్తా ఆధారిత ఐ.పి.పిల నుండి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసినందు వల్ల ఎపిజెన్‌కో ఎ.పి. ట్రాన్స్‌కోలకు వచ్చిన నష్టాలను గురించి

DR.Y.S.RAJASEKHARA REDDY: Madam Speaker, thanks for allowing the discussion under Rule 304 with regard to the losses suffered by A.P.GENCO and A.P.TRANSCO due to purchase of power at higher cost from Naptha based IPPS in the State. అధ్యక్షా, గడచిన 5,6 సంవత్సరాలలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుచ్ఛక్తి బోర్డు ఇబ్బందికర పరిణామంగా ఉంది. ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ వల్ల విద్యుచ్ఛక్తి బోర్డుకి కనీ, విని ఎరుగని భయంకరమైన నష్టాలు ఏర్పడుతున్నాయి.

ఉ.10.40

ప్రసారానికి సంబంధించి, డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి వున్న నష్టాలు యివి. మిగిలిన రాష్ట్రాలకంటే చాలా ఎక్కువగా ఈ నష్టాలు వుంటున్నాయి. వీటిని తగ్గించడానికి ప్రపంచ బ్యాంకు నుంచి రుణాలు తీసుకు వస్తున్నారు. ఇప్పుడు తగ్గుతాయి, అప్పుడు తగ్గుతాయని గడచిన 3, 4 సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మనకు తెలుపు తున్నది. ఎంత మేరకు ఈ నష్టాలు వస్తున్నాయి? నష్టాలు తగ్గించాలంటే మొత్తం ఎలక్ట్రిసిటీ బోర్డును డీబండలింగ్, ఎ.పి జన్‌కో, ఎ.పి ట్రాన్స్‌కో సెపరేట్ కంపెనీలు చేయడానికి, ఆఖరుకు డిస్ట్రిబ్యూషన్ కూడా 6 కంపెనీలకు సబ్ డివైడ్ చేసి మొత్తం ఎలక్ట్రిసిటీ బోర్డ్ రీస్ట్రక్చరింగ్ చేసి, డీ బండలింగ్ చేస్తే తప్ప ఈ వ్యవస్థ ముందుకు పోదని, నష్టాలలో నడుస్తున్న దానిని మళ్లీ లాభాలలో పడేలా నడిపించడానికి యిది తప్ప మరొక మార్గం లేదు. ఎలక్ట్రిసిటీ బోర్డు డీ బండలింగ్ తోబాటు, రీస్ట్రక్చరింగ్ తోబాటు ప్రైవేటైజ్ చేయవలసిన అవసరం ఎంతైనా వుందని రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా, కొన్ని సంవత్సరాలుగా చాలా గట్టిగా చెపుతున్నది . There is a proverb in English. "Call a dog mad before you kill it." ముందు ఒక కుక్కను పిచ్చిదని చెప్పారు. ఆ తరువాత కొట్టి చంపారు. అందుచేత ఎలక్ట్రిసిటీ బోర్డ్ కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నంత వరకు మామూలుగా వుంది. 1993-94 వరకు కూడా 3 శాతం రిటర్న్ ఆన్ ఈక్విటీ వుంది. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లాభాలు ఎక్కడికి పోతున్నాయో

తెలియదు? లాభాలు కాదు కదా, సంవత్సరానికి రూ.వందల కోట్ల నుంచి వేల కోట్ల నష్టాలలోకి బోర్డ్ పోయింది. రూ. 3,600 కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డ్‌కు నష్టం వచ్చింది. రాష్ట్రం పూర్తిగా నష్టాల ఊబిలో కూరుకు పోయింది. అందువల్ల బోర్డును ప్రైవెటైజ్ చేయడం తప్ప వేరే మార్గం లేదని ప్రభుత్వం ఉవాచ.

నేను మనవి చేసేదేమంటే, యిది వరకు కూడా ఈ విధంగా చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డుకు యింత పెద్ద ఎత్తున నష్టాలు రావడానికి ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ముఖ్యమైన కారణమయినా, అంతకన్నా ముఖ్యమైన కారణం ఈ ప్రభుత్వానికి సంబంధించిన ఎలక్ట్రిసిటీ జనరేషన్ పాలసీ. ఈ విషయంలో దయచేసి గమనించండి, ఎలక్ట్రిసిటీ జనరేషన్ అంతకు ముందు వున్న ఉత్పత్తిని మనం చూసుకుంటే హైడ్రోపవర్ ప్రాజెక్ట్ ద్వారా ఎలక్ట్రిసిటీ బోర్డ్‌కు సంబంధించిన లేక ఎలక్ట్రి సిటీ జనరేషన్ ప్లాంట్స్‌లో గానీ, కోల్ బేస్డ్ జనరేషన్ ప్లాంట్స్‌లోగానీ ఏ యిబ్బందులూ లేవా? 80 శాతం, 90 శాతం కాదు 96 శాతం వరకు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ ఎస్టాబ్లిష్ చేసుకున్నాము. సింగరేణి హై యాష్ కంటెంట్‌కు సంబంధించిన బొగ్గును ప్రాసెస్ చేయడం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేయడం చాలా చక్కగా చేశాయి. మనకు సంబంధించిన ఈ జనరేషన్ ప్లాంట్స్ ముఖ్యంగా బి.హెచ్.ఇ.ఎల్.కు సంబంధించిన మెషినరీ చాలా చక్కగా పనిచేశాయి. మొత్తం భారత దేశంలోని జనరేషన్ ప్లాంట్స్ కొండపల్లి వి.టి.పి.ఎస్., అనంతపురం జిల్లాకు సంబంధించి ఆర్.టి.పి.పి., తర్వాత కె.టి.పి.ఎస్. చాలా బాగా పని చేశాయి. దయచేసి ఒకటి గమనించవలసిందిగా నేను కోరుతున్నాను.

1994 వరకు చాలా చక్కగా పనిచేసిన మన ఎలక్ట్రిసిటీ బోర్డ్, 1994 వ సంవత్సరం, డిసెంబరు నెలలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎందుకు యిన్ని రకాల యిబ్బందుల పాలయిందో దయచేసి ఒక్క క్షణం వెనక్కు తిరిగి ఆలోచించండి. మీరు అధికారం లోకి వచ్చినపుడు, అప్పటికే 4 ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్, 2 ప్రైవేట్ పవర్ ప్రొడ్యూసర్స్, ఒకటి కృష్ణపట్టణములోని జి.వి.కె, బి.బి.కె., మరొక రెండు హిందుజాకు సంబంధించినవి విశాఖపట్టణంలోను, బి.పి.ఎల్.కు సంబంధిచినది రామగుండంలోను వున్నాయి. ఈ 4 ప్రైవేట్ పవర్ ప్రొడ్యూసర్స్‌తో అంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నపుడు 1993-94 సంవత్సరాలలో ఇండిపెండెంటు పవర్ ప్రొడ్యూసర్స్ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ఎంటర్ కావడం జరిగింది. వాటికి they have given a go ahead signal. మరి ముఖ్యంగా హిందుజాస్‌కు సంబంధించిన విశాఖ పట్టణంలో అయితే this is supposed to produce 100 MW of power. దానికి సంబంధించి 1000 మెగావాట్స్, దాదాపు 800 మిలియన్ యూనిట్స్ పవర్ జనరేట్ చేసే కెపాసిటీ వుంది. Cost of generation per mega watt was Rs.2.5 crores. ఆ రోజులలో దీనికి పర్మిషను యిచ్చిన రోజులలో దానికి సంబంధించి ల్యాండు ఎక్వైర్ చేయడం జరిగింది. కోల్ లింకేజ్ యివ్వడం జరిగింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారటీ క్లియరెన్స్ యివ్వడం జరిగింది. సెంట్రల్ గవర్నమెంట్ లోన్ రీ పే మెంట్ కౌంటర్ గ్యారంటీ కూడా యివ్వడం జరిగింది. ఈవిధంగా అన్ని విధాలుగా హిందుజాస్‌కి సంబంధించిన పవర్ ప్రాజెక్ట్‌కు అన్ని విధాలా క్లియరెన్స్ వచ్చినా, టి.డి.పి అధికారంలోకి వచ్చిన గడచిన 6 సంవత్సరాలుగా ఈ ఐ.పి.పి నుంచి పవర్ ప్రొడ్యూస్ చేసే కార్యక్రమం కాకుండా వాళ్లకు 13 సార్లు ఎక్స్‌టెన్షన్ యివ్వడం మాత్రమే జరిగింది రూ. రెండున్నర కోట్లు పెర్ మెగావాట్ ప్రొడ్యూస్ చేస్తామని అన్న వారల్లా రూ. 6 కోట్లు అడుగుతున్నారు. దీనికి కూడా ప్రభుత్వం తల ఊపుతోంది.

దయచేసి గమనించండి, యిదే పరిస్థితి రామగుండంలోను, ఇతర చోట్ల కూడా వుంది . 1994 వ సంవత్సరంలో అగ్రిమెంట్ ఎంటర్ అయితే దానిని ఎక్స్‌టెన్షన్ చేసుకుంటూ, చేసుకుంటూ పోతున్నారు తప్ప , కోల్ ద్వారా తయారయ్యే చీప్ పవర్‌ను ఏ మాత్రం తయారు చేయలేదని తెలియజేస్తున్నాను. కృష్ణపట్టణానికి సంబంధించిన రెండు, ఐ.పి.పికి సంబంధించిన వ్యవహారం కూడా యిదే పద్ధతిలో కొనసాగుతున్నది.

నిజంగా ప్రభుత్వం తప్పని సరిగా ఆలోచించి 4 కోల్‌బేస్డ్ పవర్ ప్రాజెక్టులతోనూ పవర్ ప్రొడ్యూస్ చేయించి వుంటే, లేదా రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టును గానీ, రామగుండం , విశాఖపట్టణము, విజయవాడల వద్ద గల కె.టి.పి.ఎస్, వి.టి.పి.ఎస్‌లలో వెంటనే ఆధునిక కెపాసిటీని క్రియేట్ చేయగలిగి వుంటే ఈ 6 సంవత్సరాలనుంచీ మనం ఈ రోజు వరకూ యిన్ని రకాల యిబ్బందులకు గురయ్యేవారం కాదు. అలాగే ఆర్థిక వ్యవస్థకు యిన్ని రకాల యిబ్బందులు కలిగేది కాదు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఈ గతి పట్టేది కాదు.

SRI J.R.PUSHPARAJ (Tadikonda) : I am on a point of order.

MADAM SPEAKER: What is your point of order?

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- ఈవేళ 304 వచ్చింది to discuss with regard to losses suffered by A.P.GENCO and A.P.TRANSCO due to purchase of power at higher cost from Naptha based IPPs in the State. విద్యుత్ మీద చర్చ గతంలో ఈ శాసన సభలో జరిగింది. సమయాన్ని వృధాచేయకుండా ఈ 304 కు కట్టుబడి వుండి మాట్లాడితే బాగుంటుంది. నేను సూచన చేస్తున్నాను.Let him confine to 304.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- Thanks. పుష్పరాజు చెబితే మాటలు నేర్చుకునే పరిస్థితి, అవసరం నాకు రాలేదు. అవసరమైన మేరకు , ఏ మేరకు పూర్వాపరాలు చెప్పాలన్నది నేను తప్పనిసరిగా పాటిస్తాను. I will definitely limit myself. ఏ మేరకు మాట్లాడాలో ఆ మేరకే నేను మాట్లాడుతాను. నేను ఏ మాత్రం యిబ్బంది పెట్టను. అధ్యక్షా, టి.డి.పి అధికారంలోకి వచ్చింది. అది అధికారంలోకి 1994 డిసెంబరులో వచ్చినా, 1995 జూన్‌లో అప్పటికే చాలా ఎక్కువగా పవర్ షార్టేజెస్ వున్నాయి ఈ రాష్ట్రానికి సంబంధించిన షార్టేజెస్ లైక్ ఎ మ్యాజిక్ వాండ్.
ఉ.10.50

మాదగ్గర మ్యాజిక్ వ్యాండ్ ఏదో వుంది. షార్టు జస్టేషన్ పవర్ ప్రాజెక్ట్సు అడిషనల్ గా 13 నెలలో పవర్ పర్చేజ్ చేస్తాము. రాష్ట్రంలో ఉన్న కరెంట్ కోతను 13 నెలలో తీర్చివేస్తామని లేకపోతే 18 నెలలో తీర్చివేస్తామని చెప్పారు. This they advertised in June, 1995 short gestation power projects.దాదాపు 1700 మెగావాట్లు షార్టు గెస్టేషన్ ప్రాజెక్ట్సు మేము ఇవ్వపోతున్నామని గ్లోబుల్ కాంపిటేటివ్ బిడ్సు పిలచారు. ఒక 5,6 కంపెనీలు షార్టు లిస్టులో వేయడం జరిగింది బై అగష్టు 1995. అగష్టు 1995లో జరిగిన పరిస్థితి కూడా మనకు తెలుసు. మన కొత్త ముఖ్యమంత్రిగారు సెప్టెంబరు ఒకటవ తారీఖన వచ్చారు. అగష్టులో షార్టు లిస్టు అయిన ఈ కంపెనీలకు సంబంధించి పిపిఎలు దాదాపు సంవత్సరంన్నర వరకు ఎంటర్‌కాలేదు. షార్టు జస్టేషన్ పవర్ ప్రాజెక్ట్సు 18 నెలల లోపల ప్రొడక్షన్‌లో రావాలి. దీనికి సంబంధించి పిపిఎలు సంతకాలు పెట్టడానికి సంవత్సరంన్నర పట్టింది ప్రొడక్షన్ సంగతి కాదు సుమా నేను చెప్పడం . పిపిఎస్‌లో 31-3-1997 నాడు సంతకం చేశారు.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, రూలు 304లో సబ్ రూలుNot more than two such matters shall be raised at the same sitting.ఇక్కడ వారు ఇచ్చిన నోటీస్ చూసినట్లయితే ఒకేఒక ఇష్యూ ఉంది. The losses suffered by AP GENCO and AP TRANSCO due to purchase of power at higher cost from Naptha based IPPs in the State. జన్‌కో కాని ట్రాన్సుకో కాని నాప్తా యూనిట్స్ హైకాస్టుకు పర్చేజ్ చేశారు అనేది ఇష్యూ అయితే బాగా వైడన్ చేశారు. రాజశేఖరరెడ్డిగారు వేరే నోటీస్ ఇచ్చి లేకపోతే డిమాండ్‌లో చాలా వివరంగా మాట్లాడుకోవడానికి అవకాశం ఉంది , బడ్జెట్‌లో మాట్లాడడానికి అవకాశం వుంది, అప్రాప్రియేషన్ బిల్లులో మాట్లాడడానికి అవకాశం వుంది. 304 మనం కన్‌ఫైన్ కానట్లైతే టైము

కన్‌స్ట్రైన్ వస్తుంది. దీని తరువాత అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నది. ఈ సందర్భంగా మనవిచేసేది రాజశేఖరరెడ్డిగారికి ఏ సబ్జెక్టు ఇచ్చారో ఆ సబ్జెక్టుకు కన్‌ఫైన్ అయి మాట్లాడండి ప్రభుత్వం దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా వుంది. వారు వైడన్ చేసి మాట్లాడితే టైమ్ అంతా ఒక్క 304 మీద ఒకే మెంబరు మాట్లాడితే ఈ హౌస్‌లో మిగతా మెంబర్సు ఉండేటటువంటి హక్కులు కోల్పోయే ప్రమాదం వున్నది. మిగతా బిజినెస్ 3 రోజుల నుంచి రావడం లేదు మాకు ఏమీ అభ్యంతరం లేదు. మీరు ఎన్ని నోటీసులు అయినా ఇవ్వండి ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా వుంది. కాని నోటీస్ ఒకటి సబ్జెక్టు ఇంకొకటి చెప్పితే ఆ విధంగా సభా సమయాన్ని వృధా చేయడం మంచిది కాదు. It is not a new subject. I request Rajasekhara Reddy garu to confine to the subject for which we are prepared to answer.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు కూడా పుష్పరాజు గారు ఇదే మాట చెప్పారు. మళ్లీ ఆయన పాడిందేపాడరా అని మళ్లీ మొదలు పెట్టారు. మేము దీనికి సంబంధించి పూర్వపరాలు చెప్పవలసిన అవసరం ఉందా? లేదా? పూర్వపరాలు లేకుండా చెప్పండి అంటే రాష్ట్ర ప్రజలు అందరూ చూస్తున్నారు. వాళ్లకి విషయాలు తెలియాలి కదా?

(అంతరాయం)

ఈ ఇంటర్‌ప్షన్సు లేకపోతే నాకు ఇబ్బంది లేదు. ఈ అంతరాయానికి అయ్యే సమయాన్ని తీసివేయండి.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరూ ఎవరు ఏవిధంగా మాట్లాడుతున్నారు? ఎవరు సబ్జెక్టు మీద మాట్లాడుతున్నారు, ఏవిధంగా ప్రవర్తిస్తున్నారు చూడడానికే లైవ్‌టెలికాస్టు పెట్టాము. భారత దేశంలో ఇప్పటికి లైవ్ టెలికాస్టు ఎక్కడ పెట్టలేదు . వాళ్ల పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు కూడా లైవ్ టెలికాస్టు పెట్టలేదు. అందుచేత అందరూ చూడాలనేదే మాకోరిక, మీరు ఎలా నడుస్తున్నారు, మేము ఎలా నడుస్తున్నాము మీ ప్రవర్తన ఎట్లావుంది , మాప్రవర్తన ఎట్లా వుంది మీరు సబ్జెక్టు మీద మాట్లాడుతున్నారా? మేము సబ్జెక్టు మీద మాట్లాడుతున్నామా ప్రజలు చూడడానికి లైవ్‌టెలికాస్టు పెట్టడం జరిగింది. సబ్జెక్టు మీద మాట్లాడితే ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నది. అంతేకాదు ఈ సబ్జెక్టు 3,4 సార్లు వచ్చింది. గత శాసన సభలో వచ్చింది. అంతకు ముందు శాసన సభలో వచ్చింది. ఇట్‌ఈజ్ నాట్ న్యూ సబ్జెక్టు. కావాలని టైము వృధా చేయడానికి మళ్లీ బురదచల్లడానికి తీసుకొన్న సబ్జెక్టు తప్ప ఇది కొత్తది కాదు, ప్రజలందరికి తెలుసు. ఈ ఇష్యూ గురించి శాసన సభ్యులు అందరూ విన్నారు. మళ్లీ వీళ్లకి ఏ సబ్జెక్టు దొరకలేదు. ఏమి లెకుండా మళ్లీ ఒకసారి తీసుకొచ్చి ప్రభుత్వం మీద బురద చల్లడం తప్పా మరొక విధానం కాదు. I request the Hon'ble Member through the Hon'ble Speaker to confine to the subject for which we are prepared to answer.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, పారదర్శకత అంటే ఈ ప్రభుత్వానికి ఎ ంత నమ్మకం వుందో ఇవాళ ఈ అసెంబ్లీలో లైవ్ టెలికాస్టు కట్ చేసిన పరిస్థితి గమనిస్తే అందరికి తెలుస్తుంది. దాని మీద స్పీకర్‌గారు ప్రత్యేకంగా .........

మేడమ్ స్పీకర్: అసెంబ్లీకి సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా స్పీకర్ తీసుకోవడం జరుగుతోంది. నేను ఈ హౌస్‌లోనే చెప్పడం జరిగింది. లైవ్ టెలికాస్టు 10వ అసెంబ్లీలో రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు వారు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మిగిలిన దేశాలలో కూడా చూసే దానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఎవరెవరు కావాలన్నా అందరికి అపర్చ్యునిటీ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో లైవ్ టెలికాస్టు ఇవ్వడం జరిగింది. ఎందుకు ఆగింది అనే దానికి నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. నేనే ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తాను, ఎవరైనాసరే తప్పు చేసినట్లయితే ఆ విధంగా ఎందుకు జరిగిందో ఎంక్వైరీ చేసి సంబంధించిన వ్యక్తి పైన వెంటనే యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది అని చెప్పి నేను ఫ్లోర్ ఆఫ్ ది హౌస్ చెప్పడం జరిగింది.

మా సెక్రటరీకి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాను కూడా తిరిగి దానిని రియిటరేట్ చేయడం మంచి పద్ధతి కాదు.Rajasekhara Reddy garu, please carry on.

శ్రీ ఎన్.శివప్రసాద్: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: మీకు సంబంధం లేదు. అసెంబ్లీకి మీకు ఏమి సంబందంYou are in no way concerned. మీరు బాధ్యులు కారు, మీకు సంబందం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను చెప్పినట్టుగా కొత్త ముఖ్యమంత్రిగారు సెప్టెంబరు 1 తారీఖన 1995లో వచ్చిన తరువాత ఒక సంవత్సరం 7 మాసాలు ఈ షార్టు లిస్టు కంపెనీలు మీద కూర్చొని, ఆ కంపెనీలకు సంబంధించిన ఫైళ్లు మీద కూర్చొని వాటికి సంబంధించిన లావాదేవీలు ఏమి జరిగాయో ఆ విషయానికి నేను ఇప్పుడు పోవడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:అధ్యక్షా, మీ అనుమతితో నేను రిక్వెస్టు చేస్తున్నాను. ఈ రోజు నేను ఏమి ఇంటర్‌వీన్ కావడం లేదు. మీరు ఒకసారి ఆలోచిస్తే ఇంతకుమునుపే లెజిస్లేటివ్ ఎఫైర్సు మినిస్టర్ కూడా చెప్పారు. మీరు కూడా కామెంటు చేస్తూ నేను ఏమి చేస్తాను అనే పరిస్థితికి వస్తున్నారు. మిమ్ములను రిక్వెస్టు చేసేది మీకు అందరం కూడా సహకరించాలి, రూల్సు ప్రకారం ఇక్కడ ప్రవర్తించాలి . కాని అందరూ రూల్సుకి అతీతంగా ఉంటాము, ఏమైనా చేస్తాము పరిస్థితి వస్తే ఇది మంచిది కాదు. మళ్లీ మిమ్ములను కోరుతున్నాను. ఆల్‌ది మెంబర్సు ఇన్‌ద హౌస్ ఎవరైనా కావచ్చు మీ ఆధీనంలో ఉన్నాము. మీరు మాహక్కులను ప్రొటక్టు చేయవలసిన అవసరం వుంది . రూల్సు ప్రకారం నడుచుకోవలసిందిగా మరొక్కసారి మిమ్ములను కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: మీ అందరి హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత నాది .ఐ విల్ ప్రొటక్టు

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రత్యేకంగా ప్రతిపక్షపార్టీలకు సంబంధించిన హక్కులను పరిరక్షించడంలో మీరు పూర్తిగా శ్రద్ధ వహిస్తారనే నమ్మకం, విశ్వాసం నాకు వుంది.
ఉ.11-00

అధ్యక్షా, 1వ తేది సెప్టెంబర్, 1995న అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి గారు పూర్తిగా ఒక సంవత్సరం పైన ఏడు నెలలు తీసుకున్నారు ఈ షార్ట్ లిస్ట్ అయినటువంటి ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్‌తో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ కుదుర్చుకోడానికి. ఎందుకింత టైమ్ పట్టిందో వారే చెప్పాలి.అసలు షార్ట్ గెస్టేషన్ పవర్ ప్రాజెక్టుల ఉద్దేశమే ఏణ్ణర్ధంలోనో లేక 18 మాసాల్లో ప్రొడక్షన్ లోకి రావడం . మరి 19 మాసాలు ఎందుకయిందో నాకు అర్థం కావడం లేదు. 19 మాసాల అనంతరం మొత్తం 1753 మెగావాట్ల నాఫ్తా ఆధారిత పవర్ ప్రాజెక్టులకు సంబంధించి పి.పి.ఎ.లు ఎంటర్ కావడం జరిగింది.మా కాంగ్రెస్ పార్టీ తరఫున అప్పటి నుండి కూడా మేము చాలా గట్టిగా చెబుతూనే వచ్చాము. 20 సంవ త్సరాలకు సంబంధించి కాంట్రాక్ట్ ఎంటర్ అవుతున్నారు, నాఫ్తా అనేది చాలా ఖరీదైనటువంటిది, దానివల్ల చాలా ఇబ్బందులు ఎదురవ్వొచ్చు, షార్ట్ గెస్టేషన్ అనేది సంవత్సరంన్నర, రెండు సంవత్సరాల లోపల ప్రొడక్షన్‌లోకి అచ్చే అవకాశముంటుంది పైగా రాష్ట్రంలో కోల్ కూడా అధికంగా లభ్యమవుతుంది, తేడా అల్లా కోల్ బేస్‌డ్ పవర్ ప్రాజెక్టయితే గెస్టేషన్ పీరియడ్ మూడున్నర, నాలుగు సంవత్సరాలు పడుతుంది ఈ షార్ట్ గెస్టేషన్ అయితే ఏణ్ణ ర్ధంలోనే ప్రొడక్షన్‌లోకి పెడతామంటున్నారు కాని సంవత్సరంన్నర, రెండు సంవత్సరాల కాలం గురించి మాత్రమే ఆలోచిస్తే రాబోయే 20 సంవత్సరాల కాలంలో వీటికి సంబంధించిన ఆర్థిక ఇబ్బందులను

ఎదుర్కోవలసివస్తుందని, పునరాలోచన చెయ్యమని చాలాగట్టిగా చెప్పినప్పటికీ ఆ రోజున తెలుగుదేశం పార్టీ వారు తాము చేస్తున్న ప్రయత్నాల వల్ల రాష్ట్రం పవర్ విషయంలో సర్ప్లస్ అవుతుందని దానివల్ల రాబోయే సంవత్సరంన్నర, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవన్న ఈర్ష్యతో కాంగ్రెస్ పార్టీ వారు ఉడికిపోతున్నారని ఆరోపిస్తూ ఏదియేమైనా ఈ షార్ట్ గెస్టేషన్ ప్రాజెక్టులను ముందుకు తీసుకుపోతామని చెప్పారు. ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్ట్సుకు సంబంధించి కేజి బొగ్గు ధర 80 పైసలయితే, దా నికి ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను కలుపుకుంటే రూపాయి నుండి రూపాయి 20 పైసలు అవుతుంది ఒక కేజీ బొగ్గు 5 వేల కిలో కేలరీల హీట్ వాల్యూను ప్రొడ్యూస్ చేస్తుంది. అదేనాఫ్తా కు ఆరోజున్న రేటు ఎనిమిది రూపాయల ప్రకారం ఒక కేజి బొగ్గు 5 వేల కిలో కేలరీలు ప్రొడ్యూస్ చేస్తే.నాఫ్తా కెన్ ప్రొడ్యూస్. But Naptha can prduce about 11,000 kilo colleries. కాని దాని ఖరీదు రూపాయి, దీని ఖరీదు ఎనిమిది రూపాయలు. ఆ రోజున మీరు Cost-benefit analysis చేశారా? మీరు ఏదైనా ఎవాల్యుయేట్ చేసేటప్పుడు బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్ట్స్‌లో ఖరీదు ఎంతవుతుంది, నాఫ్తా ఆధారిత పవర్ ప్రాజెక్ట్స్‌లో ఖరీదు ఎంతవుతుంది అన్న ఆలోచన మీరు చేశారా?

అధ్యక్షా, ఒక కేజి నాఫ్తా ఆధారిత ప్రాజెక్ట్‌కు సంబంధించి heating value can be achieved by 2.25 Kgs of coal.ఆ రోజున మీరన్నారు, మేము చెబితే దాని గురించి పట్టించుకోమన్నారు. అధ్యక్షా, ఒక యూనిట్ పవర్ పర్చేజ్ చెయ్యాలంటే 2205 కిలో కేలరీస్ హీట్ కావాలి. అదే బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ కు అనాడు యూనిట్‌కు కేవలం 50 పైసలయితే ఈ రోజున యూనిట్‌కు రూపాయి 40 పైసలు అయ్యేది. ఎప్పటికైనా ఈ నాఫ్తాకు సంబంధించి ఖరీదులు పెరుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే.ఎందుకుంటే డాలర్ విలువను బట్టి నాఫ్తా విలువ కూడా పెరుగుతుందనిఅందరికీ తెలుసు.డాలర్ విలువపెరిగితే రూపాయి డీవాల్యూ ఐపోయి నాఫ్తా విలువ పెరుగుతుందన్న విషయం కూడా అం దరికీ తెలుసు. ఎప్పుడైతే ఒపెక్ కంట్రీస్‌ఫ్యూయల్‌ను కొంచెం టైటెన్ చేసినా నాఫ్తా విలువ పెరుగుతుందన్నదీ తెలుసు. ఇన్ని తెలిసి కూడా 1753 మెగావాట్లకు సంబంధించిన నాఫ్తా ఆధారిత పవర్ ప్రాజెక్టుల పి.పి.ఏ.ల మీద సంతకాలు చేశారు. ఇన్ని ప్రాజక్టుల్లో కేవలం రెండు మటుకే They are now seeing the light of the day.ఒకటేమో ప్రొడక్షన్‌లోకి వచ్చింది. రెండవది అండర్ కన్‌స్ట్రక్షన్. Per unit the Naptha cost is straight away borne by the Government. ఆరోజే రూపాయి 40 పైసలయితే ఈ రోజున మీరిచ్చిన లెక్క ప్రకారం రెండు రూపాయల 87 పైసలు పర్చేజ్ పర్ యూనిట్ దీనికి తోడు ఫిక్స్‌డ్ కాస్ట్ రూపాయి 23 పైసలు కలిపితే మొత్తం నాలుగు రూపాయల 10 పైసలు అవుతుందన్నమాట. నాఫ్తా కాస్ట్ బాగా ఎక్కువగా ఉంది కాబట్టి మొత్తం ఇప్పుడు పర్చేజ్ చేయడం లేదు, 80 శాతం వారికి ఉన్నప్పుడు అగ్రిమెంట్ ప్రకారం ఈ కంపెనీ దగ్గర తీసుకోవడం లేదు, కేవలం 20 శాతం మాత్రమే తీసుకుంటున్నాము కాబట్టి ఈ ఫిక్స్‌డ్ కాస్ట్ 80 శాతం పవర్ ప్రొడక్షన్ మీద డివైడ్ కావలసిన ఫిక్స్‌డ్ కాస్ట్ కేవలం 20 శాతం మీదనే డివైడ్ కావలసి వస్తుంది కాబట్టి ఇప్పుడు మేము ఈ నాఫ్తా ఆధారిత కొండపల్లి ల్యాంకో పవర్ ప్రాజెక్ట్‌లో తీసుకుంటున్నాము, దాని పవర్ కాస్ట్ ఏడు రూపాయల 92 పైసలు, అంటే దాదాపు ఎనిమిది రూపాయలు. ఈ ఎనిమిది రూపాయలకు పైన టిఅండ్ డి లాసెస్ కనీసం 35 శాతం కలుపుకుంటే దాదాపు 11 రూపాయలు పర్ యూనిట్ అవుతుంది.

(అధికార సభ్యుల నుండి అంతరాయం )

నేను మాట్లాడ్డం పూర్తయ్యాక మీరు మాట్లాడండి

శ్రీ కె.సుబ్బరాయుడుః అధ్యక్షా, గౌ.సభ్యులు రాజశేఖర రెడ్డి గారు చెప్పినట్లు ఈ రోజున ప్రభుత్వం కొండపల్లి పవర్ ప్రాజెక్ట్ వద్ద నుండి యూనిట్‌కు రు.7.92 ప్రకారం తీసుకుంటున్నామన్న మాట అవాస్తవం .మేము ఖచ్చితంగా చెప్పాము యూనిట్‌కు రు.4-10 చొప్పున కొంటున్నాము. ఎ.ఆర్.ఆర్.లో ఫ్యూచర్ గురించి చెప్పిన దానిని ఈరోజున కొనుగోలు చేస్తున్నామని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను

Dr.Y.S. RAJASEKHARA REDDY: Unless I yield how can you give permission to somebody?

MADAM SEAKER: I can give permission to anybody at any time. If the Government want to say I can give permission.

Dr.Y.S. RAJASEKHARA REDDY: Unless it is a point of order it is not correct to give permission.

MADAM SPEAKER: You cannot say like this. I can give permission to you, to a Minister or any Member. You cannot question it.

Dr.Y.S. RAJASEKHARA REDDY: Madam, I am coming to the point. అధ్యక్షా, ఈ 1753 మెగావాట్లకు సంబంధించిన ఏడెనిమిది యూనిట్లు కూడా ప్రొడక్షన్‌లోకి వచ్చివున్నట్లయితే అవి పర్చేజ్ చేయబోయే 11 కోట్ల యూనిట్స్‌కు, అందులో 755 కోట్ల సేలబుల్ యూనిట్స్‌కు 8 వేల కోట్ల రూపాయలు కేవలం వాటికి సంబంధించిన ప్రొడక్షన్ కాస్ట్ అయివుండేది అధ్యక్షా.థ్యాంక్ గాడ్, ఇవన్నీ ప్రొడక్షన్‌లోకి రాలేదు.

మ 11.10

థ్యాంక్స్ గాడ్, ఇవన్నీ ప్రొడక్షన్‌లోకి రాలేదు. ఈరోజు ట్రాన్స్‌కో 2800 కోట్ల యూనిట్లు ప్రొడ్యూస్ చేస్తుంటే, దానికి వచ్చే రియలైజేషన్ రూ. 5600కోట్లు . అధ్యక్షా, భానుప్రసాద్‌గారు ఓ.ఎన్.జిసి కు ఛైర్మన్‌గా దాదాపుగా 1980 సంవత్సరం వరకు వున్నారు. ఆయన 1980లో ఎపిఐడిసి కి ఛైర్మన్ అయ్యారు. మాదగ్గర 7 ఎంసిఎండి( million cubic metres per day) గ్యాస్ మాదగ్గర వుంది, ఈ గ్యాస్ మీద ఎల్లోకేషన్ చేసుకోమని ఎపిఐడిసి రాష్ట్రప్రభుత్వంతో ఆరోజు అంటే, నాగార్జున ఫెర్టిలైజర్స్‌కు, ఎస్.ఆర్.హార్ట్ బ్రకేడ్ ఐ.ఎన్.కు, గణేష్ పెట్రోకు, ఎపిఎస్ఇబికి, ఎన్‌టిపిసి కు ఈ 7 ఎంసిఎండి గ్యాస్‌ను ఎలోకేట్ చేసే వ్యవహారం భానుప్రసాద్‌కు అప్పజెప్పారు. అయితే ఆ తర్వాత ఎపిఎస్ఇబి, ఎన్‌టిపిసి లకు ఎలోకేట్ చేసిన గ్యాస్‌ను జివికె స్పెక్ట్రమ్‌కు మార్చడం జరిగింది. సంవత్సరం రోజులు తిరగకముందే , ఈ యూనిట్స్ ప్రొడక్షన్ మొదలు పెట్టకముందు, ఈ యూనిట్లకు సంబంధించి ఫైనాన్షియల్ క్లోజర్ జరగకముందు, మా దగ్గర 7 ఎంసిఎండి ల గ్యాస్ లేదు, కేవలం 3 ఎంసిఎండిలు మాత్రమే వుంది, మీ రిక్వైర్‌మెంట్ తగ్గించుకోమని మళ్లీ ఓ.ఎన్‌జిసి చెప్పడం జరిగింది. ఇది 1986-87లో జరిగిన విషయం . ఈరోజు అంటే పద్నాలుగా సంవత్సరాల తర్వాత వాళ్లు ప్రొడక్షన్స్, ఎక్స్‌ప్లోరేషన్లు చేస్తున్నపుడు, ప్రస్తుతం వున్న గ్యాస్ కేవలం 4.7 ఎంసిఎండి లని ఓఎన్‌జిసిగాని, గెయిల్ చెబుతోంది. ఇంతమటుకే గ్యాస్ వున్నపుడు దాన్ని ఎవరికి ఇవ్వాలి, ఎడిషనల్‌గా గ్యాస్ వస్తే ఎవరికి ఇవ్వాలనే విషయాన్ని ఆలోచన చేయవలసిన అవసరం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుందా? లేదా? దయచేసి ఒక్క క్షణం ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ నాఫ్తా బేస్డ్ ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్‌కు సంబంధించి ప్రొడక్షన్‌లో ఈ నాఫ్తా ఖర్చును నూటికి నూరు పాళ్లు రాష్ట్ర ప్రభుత్వం భరించుకోవలసివస్తుంది. ఒకటి లేదా అర ఎంసిఎండి ల గ్యాస్ వున్నా కూడా దాన్ని ఈ ఐపిబి కు ఇచ్చి వాటిద్వారా తక్కువ రేటుతో కరెంటు ఇప్పించే కార్యక్రమాలు చేసుకోవాలా? లేకపోతే ప్రొడక్షన్ లోకి ఇంకా రెండు,మూడు సంవత్సరాల్లో వస్తున్న వారికి, లేదా వస్తామని చెప్పుకుంటున్న వారికి ఇవ్వాలో ఒక్క క్షణం ఆలోచించమని కోరుతున్నాను. ఈరోజు నాఫ్తా బేస్డ్ లాంకో కంపెనీ , it needs 1.75 mcmd. కాని ఇంతవరకు ఎలోకేట్ చేసింది కేవలం 1.12ఎంసిఎండి లు మాత్రమే . ఇది not even 80% or 70% of the requirement. మరొక కంపెనీ బిఎస్ఇఎస్ (Bombay Sub-urban Electricity Supply Company,) దానికి సంబంధించి రిక్వైర్‌మెంటు మరొక ఎంసిఎండి. ఈ కంపెనీ కూడా బాగా ముందుకు పోతోంది. అధ్యక్షా, మరొక విషయాన్ని మనవి చేయాలి. నాఫ్తా బేస్డ్ కంటె గ్యాస్ బేస్డ్

ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్‌కు అయ్యే పర్ మెగావాట్ కాస్ట్ తక్కువగా వుంటుంది. ఈ నాఫ్తా బేస్డ్‌కు సంబంధించి పర్ మెగావాట్ కాస్ట్ దాదాపు రూ. 2.70 కోట్లు అయితే, గ్యాస్ బేస్డ్ కు సంబంధించి పర్ మెగావాట్ కాస్ట్ ఎట్టి పరిస్థితుల్లోనూ రూ. 2.25కోట్లు దాటిపోదు. ఈవిషయాన్ని తాము ఎస్టాబ్లిష్ చేసిన కంపెనీ ద్వారా ఎపిజిపిసిఎల్ అనే క్వాసీ గవర్నమెంట్ కంపెనీ నూటికి నూరుపాళ్లు రుజువు చేసింది. కాని ఈరాష్ట్ర ప్రభుత్వం ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్‌కు సంబంధించిన వ్యవహారాల్లో ఎంత క్యాజువల్ వే లో బిహేవ్ చేస్తోందో దయచేసి గమనించాలని కోరుతున్నాను. ఎపిజిపిసిఎల్ కాకుండా గ్యాస్ బేస్డ్‌కు సంబంధించి మరో రెండు ఐపిపి లున్నాయి. జివికె స్పెక్ట్రమ్ ప్రొడ్యూస్ చేసే పవర్‌కు, ఎపిజిపిసిఎల్ ప్రొడ్యూస్ చేసే పవర్‌కు డిఫరెన్స్ ఆఫ్ రేట్ చూసుకుంటే , రాష్ట్రప్రభుత్వం ప్రతి సంవత్సరం కనీసం రూ.200కోట్లు ఎక్సెస్‌గా పే చేస్తోంది . ఇది చాలా తప్పని గడిచిన మూడు సంవత్సరాలుగా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చాలా గట్టిగా చెబుతున్నా, వీటికి సంబంధించిన అగ్రిమెంట్స్‌ను రీనెగోషియేట్ చేయమని చాలా గట్టిగా చెబుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. దీనికి కారణమేమిటో చెప్పాలి. స్పెక్ట్రమ్ వారికి ప్రతి సంవత్సరం రూ. 200కోట్లు ఎక్కువగా ఇస్తున్నారు, దాన్ని తగ్గించమని సుప్రీం కోర్టు జడ్జీ హోదా గల కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం యొక్క లెక్కలు మొత్తం చూడగలిగిన అధికారం వున్న పెద్ద మనిషి గట్టిగా చెబుతూ, రిపోర్టుల మీద రిపోర్టులు వ్రాస్తున్నా, ప్రభుత్వం స్పెక్ట్రమ్‌కు సంబంధించి రేట్లు తగ్గించే పని చేయలేదని మనవి చేస్తున్నాను. స్పెక్ట్రమ్‌కు సంబంధించి ఇదే హౌస్‌లో కూడా చెప్పడం జరిగింది. స్పెక్ట్రమ్ ఎన్నో రకాలైన ఇర్రెగ్యులారిటీస్ చేసింది. కాకినాడలో ఆ కంపెనీని కన్‌స్ట్రక్షన్ చేసే దశలో ఏ కొంచెం కూడా అవసరం లేకున్నా, రూ .40కోట్లు కేవలం ల్యాండ్ లెవెలింగ్‌కు వాడడం జరిగిందని చెప్పారు. ఈ రూ.40కోట్లకు సంబంధించి ఎవరైతే ల్యాండ్ లెవెలింగ్ చేసిన కాంట్రాక్టర్ వున్నారో, ఆ కాంట్రాక్టర్‌కు సంబంధించిన చెక్కులు స్పెక్ట్రమ్ అధినేత ఇంటిలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్స్ రెయిడ్స్‌లో దొరికాయి. దీనికి సంబందించి చాలా ఇర్రెగ్యులారిటీస్ వున్నాయని ఈ హౌస్‌లో చెప్పినా ప్రభుత్వం కొంచెం కూడా చర్యలు తీసుకోలేదు. ఎంత ఎక్కువగా పర్ మెగావాట్ కాస్ట్ అయితే దానిపైన 18శాతం రిటర్న్ ఆ కంపెనీకి ఇప్పించవలసిన అవసరం వుంటుంది. వీరు అన్యాయంగా కాస్ట్ ఇన్‌ఫ్లేషన్ చేశారు, ఈ ఇన్‌ఫ్లేషన్‌ను తగ్గించవలసిన అవసరం వుంది, దీని మీద ఎంక్వైరీ చేయించాలని మేము కోరినా దాన్ని పట్టించుకోలేదు ఈ ప్రభుత్వం . ఈ స్పెక్ట్రమ్ అధినేతకు స్విట్జర్లాండులో దాదాపు రూ.60వేల కోట్లు ఒక చెక్‌తో మిషనరీ సప్లైయర్ పే చేసే ఏర్పాటు చేయడం జరిగిందని చెక్‌తో సహా ఛీఫ్ మినిష్టర్ ముందు వుంచినా పట్టించుకోలేదు. వారికి సంబంధించి ప్రభుత్వం నుంచి పర్ యూనిట్‌కు ఎంత ఎక్కువగా కాస్ట్ ఇవ్వగలిగితే అంత ఎక్కువగా ముఖ్యమంత్రిగారికి మేలు ఉంటుందనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ప్రొడక్షన్‌లోకి వచ్చిన ల్యాంకో పవర్ కంపెనీకి కావలసిన గ్యాస్ ఎలోకేట్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంటే, దాని గురించి ఎందుకు ఇంత ఆలస్యం చేస్తున్నారో చెప్పవలసిన బాధ్యత కేవలం ముఖ్యమంత్రిగారి మీద వుందని మనవి చేస్తున్నాను. ఈ ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్‌కు, ఇంకా పైపులైన్ల దశలోవున్న మిగిలిన పవర్ ప్రొడ్యూసర్స్‌కు ఎంత గ్యాస్ కావాలంటే అంత గ్యాస్ ఇస్తాం, కావలసినంత వుందని అన్నా, ఒకవేళ గ్యాస్ తక్కువ వచ్చిన రోజున దానికి ఎవరు బాధ్యత వహించాల్సి వుంటుందనే విషయాన్ని కూడా గట్టిగా ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. కాస్ట్ బెనిఫిట్ ఎనాలిసిస్ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన బ్యూరో ఆఫ్ ఇండస్ట్రియల్ కాస్ట్స్ అండ్ ప్రైసింగ్ అనే ఒక సంస్థ వుంది, ఆ సంస్థతో ఎప్పుడైనా కూడా అటువంటి ఎనాలిసిస్ చేయించారా? అని అడుగుతున్నాను. ఈ సందర్భంలో మరొక విషయం కూడా చెప్పాలి. రూ.17వేల కోట్లతో ఒక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ టెర్మినల్‌ను కాకినాడలో పెట్టిస్తామని అంటున్నారు. ఎల్ఎన్‌జి కు సంబంధించి దాదాపు –170 డిగ్రీలలో, క్రయోజనిక్ కండిషన్స్‌లో నేచురల్ గ్యాస్‌ను కాంప్రెస్ చేయవలసివస్తుంది, అది యాంబివలెంట్ టెంపరేచర్‌కు వచ్చినపుడు 200 టైమ్స్ పెరుగుతుంది. రూ.17వేల కోట్లతో ఎల్ఎన్‌జి టెర్మినల్‌ను కాకినాడలో ఏర్పాటు చేస్తే, నేచురల్ గ్యాస్‌ను మిడిల్ ఈస్ట్ అమెరికా నుంచి ఇంపోర్టు చేసుకోవాల్సి వుంటుంది, ఆవిధంగా గ్యాస్‌ను క్యారీ చేసే వెజల్ కెపాసిటీ ఏమిటి? ఆ ఎల్ఎన్‌జి ను ఇక్కడ వున్న ప్రాజక్టుల కోసమే తెస్తున్నారా? తదితర విషయాలను కూడా చెప్పవలసిన అవసరం వుంది. ఈ గ్యాస్ ఎలోకేషన్ నిజానికి అనుకున్న మేరకు లేదని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను.

ఉ.11.20

శ్రీ గద్దె బాబురావుః ఏమి మాట్లాడుతున్నారు?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) ః మాట్లాడుతూ ఉంటే ఏమిటి? ఏమి మాట్లాడుతున్నారు?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్, రాజశేఖర్ రెడ్డిగారు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ప్రభుత్వానికి ఒక్కటైనా ఇప్పటికి అర్థం అయిందని అంటున్నారు. వారు ఇచ్చిన నోట్ ప్రకారం నాఫ్తా కాస్ట్ చాలా పెరిగిపోయింది. ఈ ఇండిపెండెంట్ పవర్ ప్రాజెక్ట్సుకు గ్యాస్ ఏర్పాటు చేస్తున్నాము. మేము గొప్ప వారమని చెబుతున్నారు. ల్యాంకో కొండపల్లికి గ్యాస్ అలకేషన్ ఆగస్ట్ 1999లో చేయమని అడిగారు. వారు అడగడమే కాక ఎపి జెన్కో ఎమ్.డి., కుట్టి 16-8-99వ తేదిన లెటర్ వ్రాస్తే దానిని గవర్నమెంట్ టు సెంట్రల్ గవర్నమెంట్ కు రికమెండ్ చేయడానికి పూర్తిగా ఏడు నెలలు ఎందుకు తీసుకున్నారని అడుగుతున్నాను. LANCO Kondapalli was in thick of construction activity. మరొక ఆరు మాసాలలో ప్రొడక్షన్‌లోకి వస్తుందనే విషయం అందరికీ తెలుసు. దానికి సంబంధించి ఏడు మాసాలు ఆలస్యం కావడానికి కారణం, ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కాదా అని అడుగుతున్నాను. ఆ విధంగా ఏడు నెలలు ఆలస్యం అయింది కాబట్టి ఇంత లోపల వారు ప్రొడక్షన్‌లోకి వచ్చారు కాబట్టి ప్రొడక్షన్‌లోకి వచ్చినా, గ్యాస్ అలకేషన్ చేయడమే దాదాపు నాలుగైదు నెలల క్రితం చేశారు కాబట్టి అలకేట్ చేసిన తరువాత సంవత్సరం, సంవత్సరం మూడు నెలలు పడుతుంది. గ్యాస్ పైప్‌లైన్ ద్వారా రావడానికి, పైప్‌లైన్లు వేయడానికి, తీసుకురావడానికి ఇది ఎక్కువగా లేట్ అయింది. కాబట్టి వారు అడిగిన మేరకు థిక్ కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీలో ఉన్న ల్యాంకో కొండపల్లికి అడిగిన దానికి మీ దగ్గరకు ఉన్న గ్యాస్ ఇవ్వమని ఎందుకు రికమెండ్ చేయలేదు. మీరు చేసిన ఆలస్యం వల్ల ల్యాంకో కొండపల్లికి రు.400కోట్లు అదనంగా ఈ రాష్ట్ర ప్రజల డబ్బు చెల్లిస్తున్న విషయం అవాస్తవమా? ఇటీజ్ ఎ క్రిమినల్ వేస్ట్ . మీరు చాలా రకాలైన నష్టాలు రాష్ట్ర ప్రభుత్వానికి చేస్తున్నారు. ఇది చాలా గొప్ప ఉదాహరణ అని తెలియచేస్తున్నాను. ప్రొడక్షన్‌లోకి వచ్చిన ల్యాంకో పవర్‌కు, ప్రొడక్షన్‌కు రాబోయే బిఎస్‌సిఎస్‌కో, ఇప్పటివరకు గ్యాస్ అలకేషన్ చేయలేదు. ల్యాంకో పవర్‌కు 70 శాతం అలకేషన్ చేశారు. బిఎస్‌సిఎస్‌కు ఇంతవరకు 50 శాతం గ్యాస్ అలకేట్ చేశారు. కాని ప్రొడక్షన్‌లోకి రాని పవర్‌కు, ప్రొడక్షన్‌లోకి రాని కంపెనీలకు, ప్రొడక్షన్‌లోకి ఎప్పుడొస్తాయో తెలియని కంపెనీలకు ఎంతో గొప్పగా గ్యాస్ ఎలకేషన్ చేసే కార్యక్రమాల్లో ముందుకు పోయారనే విషయం గమనించాలని కోరుతున్నాను. ఉన్నట్టుండి తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు ఎమ్‌విఎస్‌ఎస్ మూర్తి, ఎమ్‌పిగారికి కోనసీమ పవర్ కార్పోరేషన్ అనే కంపెనీని పర్మిట్ చేశారు, ఞటరుఖుఙ్ఫీఫీ జౌట ుఆఖి ఎటౌఞ౯ాజ ఖిటజీ ౬ుుఖి.ఞ్టుజిడ వీరికి ఎటువంటి లైసెన్సు లేదు. They do not have approved power project. They have never participated in any global competitive bids.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) ః నోటీస్ ఇవ్వాలి మేడమ్.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః నోటీసు ఇచ్చాను. They never participated in global competitive bids.
వారు కేవలం పవర్ ప్రాజెక్టు పెడతామని, డైరెక్ట్ సేల్ టు థర్డ్ పార్టీస్ హిందూస్థాన్ జెన్‌కోకు, నావెల్ డాక్‌యార్డ్‌కు, హిందూస్థాన్ షిప్‌యార్డ్‌కు, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు, ఎన్‌ఎమ్‌డిసిల లాంటి ప్రయివేటు సంస్థలకు కరెంటు అమ్ముకుంటాము కాబట్టి మేము ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసింగ్‌కు ముందుకు వస్తున్నామంటే గ్యాస్ అలకేట్ చేయమంటే 172 మెగావాట్ల గ్యాస్‌ను వెంటనే కేంద్రప్రభుత్వం అలకేట్ చేసింది వారికి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ప్రజలకు కూడా తెలియాలి. అధ్యక్షుల వారు పర్మిషన్ ఇచ్చారు. ఇక్కడ రాజకీయాలు తేవడం చాలా దురదృష్టకరం . ఎందుకంటే నేను తేకూడదని అనుకున్నాను. వారు తెచ్చారు . కాబట్టి కొండపల్లి, కోనసీమ రెండు విషయాలు మాట్లాడుతున్నారు. కోనసీమ తెలుగుదేశం పార్టీ ఎమ్.పి.కి ఇచ్చారని అనడం ఎలిగేషన్ పెట్టినట్లు అవుతుంది. కొండపల్లి ప్రాజెక్టు మాజీ ఎమ్పిదని చెప్పి ప్రజలు అనుకుంటారా? అని అడుగుతున్నాను. కాబట్టి ఒకటే మాట చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ రాజకీయాలు తేవడం లేదు. కొండపల్లి కాని, కోనసీమ కాని , ఎవరైనా కాని, ఏ పార్టీ అయినా, రాష్ట్ర ప్రయోజనాల కోసం చూశాం తప్ప, ఇంకొకటి కాదని వారు గుర్తు పెట్టుకుంటే బాగుంటుంది. వారు బేసిక్గా బిజినెస్ పీపుల్, వ్యాపారం చేసే వారెవరైనా సరే అందరినీ ఒకే విధంగా చూశాము. కాంగ్రెస్ పార్టీని సపోర్ట్ చేస్తాము, తెలుగుదేశం పార్టీని అపోజ్ చేస్తాము, క్రిటిసైజ్ చేస్తామనేది మంచిది కాదని తెలియచేస్తున్నాను. వాస్తవాలకు పోతే చాలా ఉంటాయి. అటువంటి అవాస్తవాలను చెబితే ప్రజలు నమ్మరు, కాని మీకే చెడ్డ పేరు వస్తుందని తెలియచేస్తున్నాను. వాస్తవాలన్నీ ప్రజలకు తెలుసు. మీరు ఎన్ని రోజులు డిస్కస్ చేసినా, రాజశేఖర్ రెడ్డిగారు మాత్రం చెప్పిన మాటలే చెబుతున్నారు. ఇదే హౌస్లో చెప్పిన మాటలు, ఒకసారి రికార్డ్సు చూస్తే తెలుస్తుంది. నాకు చాలా బాధ వేస్తుంది. పదే పదే చెప్పిన మాటలు తప్ప, కొత్త మాట ఒక్కటి కూడా చెప్పడం లేదు. దానినే కావాలని మాట్లాడుతున్నారు. వారు పర్మిషన్ ఇస్తే ఫిగర్స్ కూడా చెబుతాను. రాష్ట్ర ప్రజలను ఎవరు కాపాడారో, వారిది అయిపోయిన తరువాత చెబుతాను. ఏ రాష్ట్రంలో ఎలా వచ్చాయి? అన్నిటి కంటే ఆంధ్ర రాష్ట్రం మెరుగైన పరిస్థితిలో ఉందా, లేదా అనే దాని మీద కూడా డిబేట్ కావాలి. అన్ని రాష్ట్రాలకు విజిట్ చేసి రండి, అప్పుడు నేను ఒప్పుకుంటాను. ఆ విధంగా అన్ని విధాలుగా మంచి అయితే కూడా చెడుగా వక్రీకరించాలని ప్రయత్నం చేస్తున్నారు. మీరు అన్నీ చెప్పారు. ఒక వారం రోజులు అసెంబ్లీ జరగనివ్వకుండా ఇదే మాట చెప్పారు. రిప్లై చెబుతుంటే మీరు వెళ్లిపోయారు. ఇప్పటికైనా రాజకీయాలు వదిలిపెట్టి వాస్తవాలు మాట్లాడండి. మంచి సూచనలు ఇవ్వండి. తప్పకుండా తీసుకుంటాము.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ముఖ్యమంత్రిగారికి ఎలా అనిపిస్తుందో నాకు తెలియదు కాని I never uttered a single word in favour of Kondapalli. On the other hand I am asking the Government. మీరెందుకు కొండపల్లికి రు.400కోట్లు అకారణంగా పే చేస్తున్నారు. పే చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది. మీరుగ్యాస్ అలకేషన్ చేయడంలో లేటు చేయడం తప్పుకాదా అని అడుగుతున్నాను. కొండపల్లి ప్రాజెక్టుకి సపోర్టు చేయవలసిన కర్మ నాకు పట్టలేదు. I am definitely not holding a brief for Kondapalli or for that matter anyone else. No, definitely not. కొండపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్పి అల్లుడికి సంబందించినది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అది కూడా మీరే చెబుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః తప్పే లేదు. కాంగ్రెసు పార్టీ మాజీ ఎమ్పి ఉపేంద్ర స్వంత అల్లుడు రాజగోపాల్, ఛీఫ్ ప్రమోటర్కి సంబంధించింది అని తెలియచేస్తున్నాను. నేను ఏమి అడుగుతున్నాను? కొండపల్లికి రు.400 కోట్లు అదనంగా ఎందుకు చెల్లిస్తున్నారు? ఆ విధంగా చెల్లించవలసిన అవసరం ఎందుకొచ్చింది? ఇది మీ చేతకాని తనం కాదా? మీ తప్పుకాదా? ఇది క్రిమినల్ వేస్ట్ ఆఫ్ మనీ అని అడుగుతున్నాను. ఎందుకెక్కువ చెల్లించవలసి వచ్చిందని నిలదీస్తున్నాను. I am not holding a brief for Kondapalli. ప్రజల డబ్బు ఎందుకు చెల్లిస్తున్నారు?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అన్ని ఊహా జనితాలను అపోజిషన్ లీడర్గా ఎక్సర్సైజ్ ప్రాపర్గా చేసుకుంటే, చాలా వరకు అభినందించేవాడిని. అన్నీ ఊహించిన ఫిగర్సు కాబట్టి ఒక ప్రక్క రు.8వేల కోట్లు, కొండపల్లి ప్రాజెక్టుకి రు.400కోట్లు ఇస్తున్నారంటే, ఊహాజనిత వాస్తవాలు తెలియకుండా మాట్లాడితే నాకు చాలా జాలి వేస్తుంది. అపోజిషన్ పార్టీ లీడర్గా ఉండి

అవాస్తవాలను చెప్పి, ప్రజలను మెప్పించాలని ప్రయత్నం చేస్తున్నారు. అంటే ఇంతకంటే ఇన్ఫర్మేషన్ లేదనుకొంటున్నాను. ఆ విధంగా చెప్పాలంటే అపోజిషన్ పార్టీ లీడర్ ఈ స్థాయిలో ఉంటే నాకు చాలా జాలి వేస్తుంది.
ఉ.11 .30

శ్రీ వై .ఎస్ . రాజశేఖరరెడ్డి : ముఖ్యమంత్రిగారు మా స్థాయి గురించి, మాట్లాడుతున్నారు . ఆయన స్థాయి మాకు లేదు . ఆయన ప్రజలను మోసగించే స్థాయి మాకు లేదు . మాకు రాదు .

(అధికార సభ్యులనుంచి అభ్యంతరం )

కోనసీమ పవ ర్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నప్పుడు .... ప్రాజెక్టు గురించి నేను ఇంతకు ముందు చెప్పినట్లు లైసెన్సు లేకున్నాకూడా, దానికి గ్యాస్ ఎలొకేషన్ వచ్చింది . ఆ గ్యాసు మేము ప్రైవేటు కంపెనీలకు ఇవ్వడానికి – పవర్ ప్రొడ్యూస్ చేయడానికి అంత ఎక్కువ గ్యాసు తెచ్చుకోవడం తప్పు కనీసం వారు ప్రైవేటు ఎస్టాబ్లిష్మెంటు అని మేము పవర్ అమ్ముతున్నామని ఉద్దేశ్యంతో వున్నాం, కొంటారాయని ఎంక్వయిరి చేసిన పాపాన పోలేదు . ఆ విధంగా గ్యాసు తెచ్చుకున్నారు . గ్యాసు తెచుకోవడం కాదు .... ఓక్వెల్ అనే కంపెని కాకినాడ దగ్గర, సముద్రం దగ్గర రెండు గ్యాడ్జెస్, సెపరేట్‌గా 100 మె . వా . కు సంబంధించిన పవర్ ప్రాజెక్ట్సు –– రెండింటికి పర్మిషన్ అడిగితే రాష్ట్రప్రభుత్వం ఇస్తున్నది . అది డీజిల్ టెక్నాలజి .–– డీజిల్ టెక్నాలజి నుంచి గ్యాసు టెక్నాలజిగా మార్చమంటె, దానికి పర్మిషన్ ఇస్తున్నది . ఈ రెండు ప్రాజెక్టులు కలుపుకుంటామంటె, దానికి పర్మిషన్ ఇస్తున్నది . ఈ రెండు ప్రాజెక్టులు – కోనసీమ కలిసి ఒకే కంపెనిగా ఫారమ్ అయితామంటె దానికి కుడా పర్మిషన్ ఇస్తున్నది . 200 మెగావాట్లు వున్న కంపెని 358.9 మె . వా . ఇంకా పెంచుతామంటె కూడా పర్మిషన్ ఇస్తున్నది . ఒక్వెల్ టెండర్సులో పాల్గొన్న కంపెని అయినా, ఆ టెండరు కండిషన్ ప్రకారం ఇన్‌క్రీజ్ ఆర్ డిక్రీజ్ ఆఫ్ కెపాసిటి 5 పర్సెంటు అని వుంది . 200 మె . వా . నుంచి 359 మె . వా . పెంచుకోవడానికి పర్మిషన్ ఇస్తున్నది . దీనికి సంబంధించి ( ఎల్‌డిస్) లిక్విడ్ డామేజ్ కొంచెం కూడా .. .. ఏదో ఆలస్యంగా ప్రొడక్షన్‌లోకి వచ్చినా కూడా ... కోట్లాది రిపాయలు లిక్విడ్ డామేజ్ రావలసిన అవసరం వుంది . వీరు ఆలస్యంగా ప్రొడక్షన్ లేకి రావవడం వల్ల –– 359 కాదు, దాని నుంచి 445 మె . వా . కు కూడా తీసుకుపోవడానికి, పెంచుకోవడానికి మళ్లీ ఒక పర్మిషన్ ఇచ్చింది . దానికి కారణం ఏమి చెప్పుతున్నారు అంటె, ఈ రాష్ట్ర ఎనర్జి సెక్రటరిగారు – సంపత్‌గారు కేంద్ర పెట్రోలు, నేచరల్ గ్యాస్ మంత్రిగారికి లెటర్ వ్రాశారు . ఈ కోనసీమ ఓక్వెల్ పవర్ ప్రాజెక్టుకు టర్బయిన్స్ కొనడానికి ప్రయత్నం చేస్తున్నారని చెప్పుతున్నారు, 350 మె .వా . కెపాసిటిగల టర్బయిన్స్ రాలేదంట, 445 మె . వా . కు సంబంధించిన టర్బయిన్స్ దొరుకుతున్నాయి అట – కాబట్టి 445 మె . వా . కు పెంచుతున్నాము – ఆ పెంచిన కెపాసిటికి కూడా మళ్లీ గ్యాస్ ఇవ్వమంటున్నారు . నాకు అర్థం కావడం లేదు . కేవలం, ఈ కోనసేమ ఒక్‌వెల్ అనేది – మిగితా వారికి ఇవ్వలేని మేలు ఈ కంపెనికి ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? కారణం – ఇది ★★***సంబంధించింది . ఎనర్జిసెక్రటరి గారు–– సంపత్‌గారు లెటర్ వ్రాశారు . దీనిని చూస్తే – ఎనర్జి సెక్రటరిగారి లెటర్ చూస్తే, ఆ టర్బయిన్‌కు సరిపడే గ్యాస్ ఎలొకేట్ చేయమంటె , ఎలా వుందంటె, ఎనర్జి సెక్రటరిగారు రాష్ట్ర ప్రభుత్వానికి సెక్రటరియా, లేక కోనసీమ పవర్ ప్రాజెక్టుకు ఛైర్మనా? దయచేసి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను . అన్నిటికంటె ముఖ్యంగా ....................

---

* Expunged as ordered by the Chair

(అంతరాయం )

MADAM SPEAKER: I am expunging it from the records. I am not allowing.

(Interruptions)

It will not go into the records. I am expunging it from the records.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am on a point of order, Madam.

MADAM SPEAKER: What is your point of order?

SRI P.ASHOK GAJAPATHI RAJU: It might have become a habit for our Leader of the Opposition to cast reflections on the Chair of this House but now he has taken another audocity, a step in a different direction. He is going to the Presiding Officer of another House viz., Loksabha. It is not correct.

MADAM SPEAKER: It is not correct, it is not good. I am expunging it from the records.

SRI P.ASHOK GAJAPATHI RAJU: The expunction it from the records is one angle. A Member who has no respect for any House of any democratic institution, be it any State Legislature or even our Parliament should be admonished.

A notice under rule 304 is given on "Naptha" and discussion is taking place on "Gas". Is it not possible for the Member to talk about the I.P.Ps.? మొన్న కూడా 304లో కూడా ఇలానే ఎక్స్పంజ్ – ఎక్స్పంజ్ – ఎక్స్పంజ్ చేసి అందరి హక్కులను హరిస్తూ వచ్చారు . You should fix a time limit. In the past he has even castigated not only the Chair but even the Chief Minister. A publication that was published in the Statesman has tendered an apology. He is misusing this august House for reaching to the people. If you just look at what was said " our report was source to Tehelca.Com " and this was clearly stated in the story. " We accept that this does not by itself guarantee accuracy and we should have asked our Correspondent for his comments -- Our apologies. " This is what the Statesman has said. ఇవన్నీ – ఇక్కడ టి .వి . తమరి దయవల్ల – అందరికి తెలియాలి . శాసనభలో ఏమి చేస్తున్నారని – టి .వి . ని ఉపయోగించుకుంటూ, దుర్వినియోగం చేస్తూ, దుస్సాహసం చేస్తూ, దౌర్జన్యకాండ చేస్తూ, లోకసభ స్పీకరుపై అబాండాలు వేయడం సిగ్గుచేటుగా, తలవంచుకునేవిధంగా వుంది . He should be admonished, he should apologise unconditionally to this august House and then he should be able to talk.

( "shame .. shame" from treasury benches)

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి: నేను ఇంతవరకు లోకసభ స్పీకరుగారి పేరు ఎక్కడా చెప్పలేదు . నొ ...నొ ... చెక్ ది రికార్డ్స్ ......

( అధికార పక్షం సభ్యుల నుంచి అంతరాయం )

నేను ఇంతవరకు లోకసభ స్పీకరు గురించి మాట్లాడలేదు . ఇక మాట్లాడబోతున్నాను . నేను అయితే ఖచ్చితగా చెప్పుతున్నాను ఇప్పుడు . సంపత్‌గారు వ్రాసిన లెటర్ చూస్తే, నూరుపాళ్లు ఈ ఆంధ్ర రాష్ట్రానికి ఎనర్జీ సెక్రటరీయా – లేక ఒక్వెల్ కంపెనికి .......

(అంతరాయం )

SRI P.ASHOK GAJAPATHI RAJU: The Leader of the Opposition has just now said that he has not said anywhere the name or the office of the Loksabha Speaker. Madam Speaker, please get the records verified. If he has said it, he should tender an uncconditional apology. If he has not said it, I should tender an unconditional apology to this august House for raising a point of order. I am willing to do it. Please verify the records and inform the House.

MADAM SPEAKER: I will get it verified.
ఉ 11.40

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఇంతకు ముందు చెప్పింది లోక్‌సభ స్పీకర్ గారికి ఇచ్చారు అని చెప్పి అనకున్నా కాని ఇప్పుడు చెబుతున్నాను. ఎన్నో కన్సెషన్స్ కేంద్రప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని ఇచ్చింది. మూర్తి అనే ఎమ్‌పి కేవలం ముందు ఉన్న ఫ్రంట్ మ్యాన్. దీని వెనకాల నూటికి నూరు శాతం ★★ ఉన్నారు. ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉన్నారు. ఉన్నారు. ఉన్నారు. అని ఖచ్చితంగా చెబుతున్నాను.

(కాంగ్రెస్ మరియు తెలుగుదేశం పార్టీలకు చెందిన సభ్యులు తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చారు)

MADAM SPEAKER: It is not fair on your part. I am not allowing. I am expunging it from the records. రాజశేఖర రెడ్డి గారు -- ఎందుకండి? ఏమి పద్ధతి? లోక్‌సభ స్పీకర్‌ని అంటారా? మనకు సంప్రదాయాలు ఉన్నాయి. పద్ధతులు ఉన్నాయి. మీకు ఎవరిపైనా గౌరవం లేకపోతే ఎలా? మాకు వ్యాస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఉంది అంటారు. ఇది ఏమి పద్ధతి?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, గౌరవ సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎమ్‌ఎల్‌ఏలు అందరూ ఆలోచించాలి. ఫ్లోర్ ఆఫ్ లీడర్స్ ఆలోచించాలి. మనం అందరమూ కూడా ఆలోచించుకోవాలి. ఈ హౌస్‌లో రాష్ట్రమే కాకుండా --

(అంతరాయం)

నేను తెలుగు దేశం పార్టీ సభ్యులకు అపీల్ చేస్తున్నాను. మన వాళ్లు గమ్మున ఉండాలి. అలాగే కాంగ్రెస్ బెంచెస్‌కు, హౌస్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు మనం చూస్తున్నాము.

అధ్యక్షా, అందరమూ ఉన్నాము. మీరూ ఉన్నారు. ఈ రోజు కూడా 304 తీసుకు వచ్చారు. ప్రతి ఒక్క రోజు ఏదో ఒక ఇష్యూ తీసుకు వచ్చి మమూలు ఎమ్‌ఎల్‌ఏ కాని, ఎమ్‌పి అయినా కాని

(అంతరాయం)

మామూలు ఎమ్‌ఎల్‌ఏ ఎవరైనా చెబితే మా పార్టీ తరఫున లీడర్స్ కంట్రోలు చేసుకుని సభ హుందాగా నడవడానికి ప్రయత్నం చేయాలి. ఒక్క ప్రతిపక్ష నాయకుడే ప్రతి రోజు ఏదో ఒక కాంట్రవర్సీ తెచ్చి, అదే విధంగా ఎవరి పేరో ఒకరి పేరు తీసుకు వచ్చి చెప్పడం, ఈ అసెంబ్లీని జరగనివ్వకుండా చేయడం ఈ కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయింది. ఆ విధంగా ప్రతి రోజు చేస్తున్నారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో కొంతమంది పెద్దమనుషులు ఉన్నారు. మీరు కూడా ఆలోచించండి. అశోక్‌గజపతి రాజు గారు చెప్పినప్పుడు నేను అనలేదు అన్నారు. అప్పుడు అశోక్ గారు చెబుతూ మీరు అనలేదు అంటున్నారు. రికార్డులు చూడండి

రికార్డులలో మీరు అని ఉండకపోతే నేను అపాలజీ చెబుతాను. లేకపోతే మీరు అపాలజీ చెప్పండి అని అంటే అపాలజీ చెప్పకుండా మళ్లీ నేను అనలేదు కాని ఇప్పుడు చెబుతున్నాను అంటూ మళ్లీ అన్నారు.

(అంతరాయం)

ప్లీజ్ మీరు ఉండండి. ప్లీజ్. మీరు ఎంతో గట్టిగా ఆరోపణ చేసినా, లైవ్ టెలికాస్ట్ దీని కోసమే పెట్టుకున్నాము. మీరు ఎంత బుకాయించినా ప్రజలు మీరు చెప్పిన మాటలు కాని, హౌస్‌లో జరిగిన విషయాలు కాని అన్ని ప్రజలకు వెళుతున్నాయి. ప్రజలే నిర్ణయిస్తారు. మీ దౌర్జన్యం ఇక్కడ సాగదు. దయచేసి ఓపిక పట్టండి. తెలుగు దేశంలో ఉండే వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ ఉద్రేకాలు కాకుండా మీరు ఆరోపణలు చేస్తే చేయండి. రూల్స్ ప్రకారం చేసుకోండి. ఫర్వాలేదు. అంతే కాకుండా ఎవరి పైన అంటే వారి పైన ఎన్నోసార్లు మా మీద చెప్పారు. మేము సమాధానం చెబుతున్నాము. మళ్లీ చెబుతున్నారు. మళ్లీ మళ్లీ చెబుతున్నారు. ఎక్కడకు పోయినా ఏదో ఒకటి చెబుతున్నారు. ప్రతి రోజు ఒక నోటీసు నాకు ఇస్తున్నారు.

శ్రీ జలీల్‌ఖాన్ (విజయవాడ-పడమర) :- అయినా మీరు మారడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మేము మారడం కాదు. మీరు మారడం లేదు. మీరు మారే పరిస్థితి వస్తుంది. రేపు మళ్లీ ఎన్నికలకు పోతున్నారు. ఒక వారం రోజులు మీరు కాన్‌స్టిట్యుయన్సీలకు పోతున్నారు. మీ ప్రవర్తన మీ నియోజక వర్గంలో ఉండే వోటర్స్‌ను కనుక్కోండి. వారు సమర్థిస్తే మళ్లీ వచ్చి చెప్పండి. మేము చెబుతాము. ఈ ప్రవర్తన ఎక్కడా ఉండదు.

( శ్రీ జలీల్‌ఖాన్ నుంచి అంతరాయం)

Let him control first. what is this? మర్యాద కూడా లేకుండా బిహేవ్ చేస్తున్నారు. సభ్యత ఉండదా? కనీసం ప్రజలు అనుకుంటారని ఉండదా? ఏదంటే అది మాట్లాడడం, ఎక్కడ అంటే అక్కడ మాట్లాడడం. ఒక పద్ధతి లేదా? This is not the way, I protest it. నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రతి ఒక్కరు ఈ హౌస్‌లో హుందాగా ప్రవర్తించవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఉదయం కూడా మీరు చూస్తున్నారు. క్వశ్చనవర్ నేను వస్తున్నాను. మంత్రులు సమాధానం చెబుతుంటే మంచి క్వశ్చన్ వస్తే మంత్రులు సమాధానం చెప్పలేకపోతే నేను కూడా ఇంటర్వీ న్ అయ్యి సమాధానం చెబుతున్నాను. మంచి సూచనలు వస్తే వాటిని అమలు చేయడానికి 24 గంటలూ ఆలోచిస్తున్నాము. ఈ రోజు లైవ్ గురించి మాట్లాడారు. నాకు ఎంతో గర్వ కారణం. ఆరోజు రామకృష్ణుడు గారు స్పీకర్‌గా ఉండి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ లైవ్ టెలికాస్ట్ పెడదాము అంటే నేను వారికి కూడా చెప్పాను. చాలా సంతోషం. అన్నీ కూడా ఇవ్వండి అని చెప్పాను. ఇటీవల మిమ్ములను మేము అడిగాము. తేజ టివి లైవ్ అడుగుతున్నారు అంటే అవసరం అని అంటే లైవ్ పెట్టాము. ఈరోజు భారత దేశంలో పార్లమెంట్‌లో పెట్టలేదు. ఏ అసెంబ్లీలో పెట్టలేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్టాము. లైవ్ టెలికాస్ట్ పెట్టిన ఘనత కూడా ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే దక్కింది. దీనికంటే ఎక్కువ ట్రాన్స్పరన్సీ అక్కర లేదు. ఈ రోజు టెక్నికల్‌గా జరిగిన దానికి శివప్రసాద్ రావు గారిని మీరు కట్ చేశారు అన్నారు. మీరు విజ్ఞత తెలిసిన వారు. ఈ అసెంబ్లీ అంతా మీ అధీనంలో ఉంది. ముఖ్యమంత్రే కాదు. ఎవరూ కుడా ఇంటర్‌ఫియర్ కాలేరు ఇక్కడ. అలాంటిది కావాలని చెప్పి మాట్లాడడం జరిగింది. ఈ రోజు మీరే చూస్తున్నారు. ఇప్పటికి గంటా ఇరవై నిముషాలు మాట్లాడారు. అది సభ్యతా? ప్రతి రోజు ఈ హౌస్‌లో ఒక్క లీడర్ ఆఫ్ అపోజిషనే మాట్లాడాలి కాంగ్రెస్ పార్టీలో అందరూ జీరోలే ఎవరూ మాట్లాడరు అనుకోవడం ఇది పద్ధతా? ఇదే ప్రజాస్వామ్యమా? ఇదే ప్రజాస్వామ్యం అనుకుంటే ప్రజలు గుణపాఠం చెబుతారు. ఒక్కసారి మీరు రికార్డులు చూడండి ఈ వారం రోజులు జరిగిన అసెంబ్లీలో అన్నీ ఆయనే – అందులో

గంటల తరబడి, దినాల తరబడి, వారాల తరబడి ఆయన చెబితే మేము వింటున్నాము. లేకపోతే ఆయనకు అక్కడ నుంచి మైండ్‌సెట్ ఉంది. పర్టిక్యులర్‌గా ఈయన తప్ప ప్రపంచంలో ఎవరూ చెప్పేవారు లేరు అన్నది రాజశేఖర రెడ్డి గారి మైండ్ సెట్. ఆయనకంటే ఎవరైనా మాట్లాడితే ఇటు నుంచి పుష్పరాజు గారు మాట్లాడితే ఈయన దగ్గర నేను నేర్చుకుంటున్నానా లేకపోతే ఇంకొకరి దగ్గర నేర్చుకుంటున్నానా అలాటివి అలవాటు అయిపోయి మీకు ఈప్రాబ్లమ్స్ వస్తున్నాయి. దయచేసి మీ ప్రవర్తన మార్చుకోండి. అందరి ప్రవర్తనా మార్చుకుందాము. హౌస్‌లో సజావుగా మాట్లాడదాము. అంతే కాని ఇది మంచి పద్ధతి కాదు. బయట ఉండేవారి మీద ఆరోపణలు పెట్టి రాజకీయంగా మీకు వస్తుంది, లేకుంటే మీకు ఢిల్లీలో పరపతి పోతుంది, మమ్ములను తిడితే మీకు పరపతి వస్తుంది అనుకుంటున్నారు. మమ్ములను తిడితే ఉండే పరపతి పోతుంది తప్ప మీకు ఎవరికీ ఏమీ రాదు అని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

(అంతరాయం)

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- స్పీకర్ మేడమ్. ఈ గందర గోళం రాక ముందు లోక్‌సభ స్పీకర్ విషయం వచ్చి అశోక్ గజపతి రాజు గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగారు.

ఉ. 11.50

ఎందుకంటే యిక్కడ హైయ్యస్ట్ అథారిటీ కాబట్టి వారి పేరు ప్రస్తావించడానికి గాని, వారిపై ఎలిగేషన్ చేయడానికి గాని కొన్ని సాంప్రదాయాలు వున్నాయని అభ్యంతరపెట్టారు. మేడమ్ కౌల్ అండ్ షక్‌ధర్ చూడండి. పేజ్ నం . 917లోని సెకండ్ పేరాగ్రాఫ్ చూడండి మేడం . బిఫోర్ గోయింగ్ టు సెకండ్ పేరాగ్రాఫ్ The highest dignatories, for example, President, Vice President, Speaker, Deputy Speaker, Judges of the Supreme Court and High Courts, Comptroller of Auditor General, Chief Election Commissioner etc., మేడం నేను మీకు చెప్పవలసిన అవసరం లేదు. నేను కౌల్ అండ్ షక్‌ధర్ మెన్షన్ చేస్తున్నాను. "A question has arisen from time to time as to the scope of discussion in the House on the conduct of a person in high authority." That means, here, Speaker of Parliament, Madam, which is not connected with the discharge of the duties of the office he is holding. It is important that the discharge of the duties of the office he is holding. ఇప్పుడు వారు రెయిజ్ చేసిన సబ్జెక్ట్ పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించింది తప్ప లోక్‌సభ డిబేట్స్‌కు, లోక్‌సభకు కాని సంబంధించిన విషయం కాదు మేడం . వారు రెయిజ్ చేసింది లోక్‌సభకు సంభంధించిందో, లోక్‌సభ స్పీకర్ గారి చర్యలకు సంబంధించింది అయితే చెప్పకుండా ఏమీ చేయడానికి వీలులేదు. ఇది చాలా వేలిడ్ పాయింట్.

( శ్రీ జి. బుచ్చయ్య చౌదరి నుండి యింటరప్షన్స్)

మేడమ్ స్పీకర్: బుచ్చయ్య చౌదరి గారూ, కూర్చోండి.

డా. యం . వి. మైసూరారెడ్డి: లెట్ మి కంప్లీట్. For example, if before he assumes office or while in office, he has done anything un-connected with the office or in any other form of discussion un-connected with the office, it would be in order to refer it within a debate on any Bill, Motion, Resolution or any other form of discussion. మీరు చెప్పండి మేడం .

మేడమ్ స్పీకర్: మొత్తం చదవండి .

Dr. M.V. MYSOORA REDDY: It is because Kaul and Shakdher యూనియన్ గవర్నమెంట్ అని వస్తుంది. Here, the State Government can give reply. "Provided that the Union Government is primarily responsible for answering such criticism"అనివుంది. అయితే యిక్కడ కౌల్ అండ్ షక్దర్ కాబట్టి, పార్లమెంటరీ ప్రొసీజర్ కాబట్టి యూనియన్ గవర్నమెంట్ అన్నారు. If we intrepret here, the State Government can reply the criticism.

మేడమ్ స్పీకర్: ఐ డోంట్ ఎలౌ.

డా. యం . వి. మైసూరారెడ్డి: పేజ్ నం . 918 చూడండి మేడమ్. లెట్ మి కంప్లీట్.

MADAM SPEAKER: I have to give permission.

డా. యం . వి. మైసూరారెడ్డి: నేను నా స్వంతానికి ఏమీ చెప్పలేదు. మనం రోజూ ఫాలో అవుతున్నదే చెప్పాను. అంతే చెప్పాను, యింటర్‌ప్రెటేషన్ చెప్పాను. కౌల్ అండ్ షక్దర్‌లో యూనియన్ గవర్నమెంట్ గురించి వుంటుంది, స్టేట్ గవర్నమెంట్ గురించి వుండదు. Here we have to intrepret the law. We have to intrepret the proceedings. It would not be right to place an absolute ban on Members making such allegations, as that might stand in the way of their discharging duties as responsible Members. Whle a Member should be given absolute right to bring to the notice of the House any matter which on proper investigation he feels, should be ventilated even though it involves the character or reputation of any person. He should in the interest of the public morality and high Parliamentary decorum inform the Speaker beforehand his intention to do so.

MADAM SPEAKER: You see the below. It says, "At the same time ....

Dr. M.V. MYSOORA REDDY : At the same time, the Speaker will have an opportunity of satisfying himself means that the Member has made reasonable enquiries ...

(INTERRUPTIONS)

మేడమ్ స్పీకర్ : లోక్‌సభ స్పీకర్ గారికి ఎక్కడ వుంది అవకాశం?

డా . యం . వి. మైసూరారెడ్డి: మీకు నోటీసు యిచ్చారు కదా. మీరు డిజ్ఎలౌ చేశామని అన్నారు.

మేడమ్ స్పీకర్: ఐ డోంట్ ఎలౌ అని చెప్పడం జరిగింది. ఐ టోల్డ్ హిం .

డా. యం . వి. మైసూరారెడ్డి: 381 క్రింద నోటీసు యిచ్చారు. చెప్పారో లేదో మెంబర్‌ను అడగండి.

మేడమ్ స్పీకర్: లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్‌గారూ, చెప్పండి.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మేడమ్ స్పీకర్, నాకు అవకాశం కావాలి.

మేడమ్ స్పీకర్: మీకు కూడా అవకాశం యిస్తాను.

శ్రీ పై. రామకృష్ణుడు: మైసూరారెడ్డి గారు కౌల్ అండ్ షక్‌దర్ నుండి రూల్స్ కోట్‌చేసేటప్పుడు యిన్ బిట్వీన్ ది లైన్స్ చదవడం అలవాటు. మనం కాన్సెప్ట్‌ను అర్థం చేసుకోవాలి. మనకు కాన్సెప్ట్, ప్రొసీజర్, ట్రెడిషన్స్ వున్నాయి. సభ్యుడు యిక్కడ లేకుండా, అతనికి సమాధానం చెప్పడానికి అవకాశం లేకుండా వున్నప్పుడు, బయటవారు ఎవరయినా ఆఫీసర్ అయినా, హైయెస్ట్ అథారిటీ అయినా రిప్లయ్ యివ్వడానికి అవకాశం లేనప్పుడు, అటువంటి వారి మీద ఎలిగేషన్ చేయకూడదనేది ఇట్ ఈజ్ నథింగ్, బట్ మోరల్ బైండింగ్. సెల్ఫ్ రిస్ట్రయింట్, మోరల్ బైండింగ్ లేనప్పుడు ఎవరూ ఏమీ చేయలేరు. హైయెస్ట్ అథారిటీస్ గురించి చెప్పారు. కమిటీ స్టడీ చేశారు. అదే 917 పేజ్‌లో వుంది. While proposing this rule, the Rules Committee observed that it was against ... రెండు పేజెస్ చదివారు. సెలెక్టెడ్ ఐటమ్స్ చదువుకొని రావడం జరిగింది.

డా. యం . వి. మైసూరారెడ్డి: మేడం స్పీకర్, it is the courtesy of that Member to tell. అన్‌నెసెసరీ కామెంట్స్ వదలివేసి రూల్స్ చదవమనండి. అధ్యక్షా ..... .

శ్రీ పై. రామకృష్ణుడు: పేజ్ నం . 917లో లాస్ట్ పేరగ్రాఫ్ . . .

(ఇంటరప్షన్స్)

డా. యం . వి. మైసూరారెడ్డి: మేడం స్పీకర్, మీరింత పార్షియల్‌గా వుంటే ఎలా?

మేడమ్ స్పీకర్: ఐ యాం నాట్ పార్షియల్. I am very much impartial. I have given you opportunity. ఏమిటండీ మీరు? ఐయాం నాట్ పార్షియల్. మీరు చెప్పవలసింది మీరు చెప్పడం జరిగింది. లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిష్టర్ గారు మాట్లాడుతున్నారు. లెట్ హిం స్పీక్. మీకు యివ్వలేదా?

(ఇంటరప్షన్స్)

పేజ్ నం . 917 చదివారు, నేను విన్నాను. 918 పేజ్ చదివారు, నేను విన్నాను. లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిష్టర్ గారు క్లారిఫై చేయాలనుకుంటున్నారు. వారు పేజ్ నం . 917 అన్నారు. నేను వాచ్ చేస్తున్నాను.

డా. యం . వి. మైసూరారెడ్డి: మేడం స్పీకర్, నాకు మైకు యివ్వండి. అందుకే పార్షియల్ అంటున్నాను.

( మైక్ రాలేదు)

అందుకే పార్షియల్ అంటున్నాను. మైక్ యివ్వండి.

శ్రీ పై. రామకృష్ణుడు: మైసూరారెడ్డిగారు వారి పాయింట్ ఆఫ్ ఆర్డర్ చదివారు. దాని మీద పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు అవకాశం యిచ్చారు. I may be permitted to read.

డా. యం . వి. మైసూరారెడ్డి: నేను ఎవరినీ కామెంట్ చేయలేదు.  బుక్ నుండి చదివాను. He has commented against me.

శ్రీ వై . రామకృష్ణుడు: ఐ హ్యావ్‌నాట్  కామెంటెడ్. I have said what I mean.  వారు పేరగ్రాఫ్ మొత్తం చదవకుండా మధ్యలో లైన్స్ మిస్ చేసి మరొక లైన్‌కి వెళ్లారు.  మొత్తం అంతా చదివితే What exactly the concept of the Kaul and Shakdhar book we can know.
మ 12.00

అంతే కాని in between lines చూసి I have not gone లో not తీసి వేస్తే I have gone అని వస్తుంది. అందుచేత there is a difference in English language. Therefore, we should be cautious in reading the books. In last paragraph of page 917 - while proposing this rule, the Rules Committee observed that it was against the rules of Parliamentary debate and decorum to make defamatory statements or allegations of incriminatory nature against any person in position as it was rather worse if such allegations were made against persons who were not in a position to defend themselves on the Floor of the House. The House should not be made a Forum where the character and conduct of persons should be brought into dis-repute as persons against whom allegations are made had no remedy against the speech made on the Floor of the House. రూల్స్ కమిటీ చాలా సుస్పష్టంగా ఉంది. ట్రెడిషన్ కూడా చెబుతున్నది. హయ్యర్స్ట్ అథారిటీస్ , బయట పర్సన్స్ గురించి చెప్పకూడదు.  ఒకవేళ హయ్యెస్ట్ పర్సన్స్ గురించి కాని స్పీకర్ గురించి కాని ఎవరైనా రెయిజ్ చేయదలచుకుంటే సబ్‌స్టాన్షియల్ మోషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. మోషన్ మీద డిస్కస్ చేయాలి తప్ప వేరే విధంగా ఎక్కడ పడితే అక్కడ, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ మాట్లాడకూడదు. అందులో హయ్యెస్ట్ ఆఫీసర్స్ దట్ టూ లోక్‌సభ స్పీకర్ మీద రెయిజ్ చేయడం అన్నది సంప్రదాయం కాదు. Moral and self-restraint ఉండాలి. సెల్ఫ్ రిస్ట్రెయింట్ కావాలి. అందుచేత ఏదైనా ఉంటే బయట చెప్పాలి తప్ప హయ్యెస్ట్ అథారిటీని పట్టుకుని చెబితే వారు ఇక్కడ చెప్పుకోవడానికి అవకాశం ఉండదు. బయట ఉన్న వ్యక్తుల మీద చెబితే this is a Rule framed by the Committee of Parliament and not of our House. So, it is categorically said that the persons who have no scope to answer the points raised or allegations made in different House or in the same House cannot be raised. So, my point of order is that whatever the Hon'ble Member Dr. Y.S.Rajasekhar Reddy has raised is against our traditions, against our rules and against our Constitutional concept. That's why he is liable for privilage of the House.

శ్రీ ఎన్. శివప్రసాద్ :- అధ్యక్షా, నా పర్సనల్ ఇమేజ్ దెబ్బ తినే విధంగా వారు మాట్లాడడం జరిగింది.  నాకు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- ఇక్కడకు ఈ ఇస్యూను క్లోజ్ చేద్దాము. లోక్‌సభ స్పీకర్ గారి గురించి ఏదైతే చెప్పారో రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. ఇక్కడికి ఈ విషయం క్లోజ్ చేద్దాము. సబ్జెక్ట్ తీసుకుందాము.

(అంతరాయం)

దయచేసి వినండి. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గారు చెప్పడం జరిగింది. ప్లీజ్ లిజన్ టు మి.

(అంతరాయం)

This is very unfortunate thing. ప్లీజ్. ఈ హౌస్‌లో లేని హయ్యస్ట్ అథారిటీస్ మీద వారు మాట్లాడినవి నేను రికార్డుల నుంచి తొలగిస్తున్నాను. లోక్‌సభ స్పీకర్ గారి పైన చేసిన ఆరోపణలను రికార్డు ల నుంచి తీసి వేస్తున్నాను. ఇక పైన ఆ ఇష్యూపైన నేను ఎలౌ చేయడం లేదు. రెగ్యులర్ అజెండాకు వెళదాము. 304 లోకి వెళదాము. దయచేసి వినండి.

(అంతరాయం)

ఇటీజ్ నాట్ కరక్ట్. లెటజ్ గో టు 304. ప్లీజ్ దయచేసి ఆపండి. ఇటీజ్ నాట్ ఫెయిర్. ఇక ఇంతటితో ఆపేద్దాము. నేను రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. నేను అన్నీ కూడా లోక్‌సభ స్పీకర్ గారి పైన రాజశేఖర రెడ్డి గారు ఏదైతే చెప్పడం జరిగిందో అవన్ని ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. మనం రెగ్యులర్ అజెండాలోకి వెళదాము.

(అంతరాయం)

శ్రీ పై. రామకృష్ణుడు:- ఏదైతే బయట వ్యక్తులపైన మాట్లాడినవి ఎక్స్‌పంజ్ చేస్తాము అంటున్నారు. బాగానే ఉంది దానికి ఫర్వాలేదు. లైవ్ టెలికాస్ట్‌లో ప్రజలకు సమాచారం వెళ్లిపోయింది. పత్రికలకు వెళ్లింది. దానిని మన దగ్గర ఆపు చేసే సిస్టం లేదు. I request the Hon'ble Member who has raised this point through the Chair to apologise to say that it is not his intention.

(అంతరాయం)

డా. పి. శంకర రావు (షాద్‌నగర్) :- భారత దేశంలో ఉన్నత కులంలో ఉండి పవర్‌ని మిస్‌యూజ్ చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- 304 క్రింద ఎలక్ట్రిసిటీ పర్చేజెస్ విషయంలో మనం మాట్లాడుకుంటున్నాము. దానికి సంబంధించిన ప్రైవేట్ జనరేటింగ్ స్టేషన్స్ ఏవైతే ఉన్నాయో వాటి సందర్భంలో మాట్లాడేటప్పుడు రాజశేఖర రెడ్డి గారు ఇంటెన్షన్ లేనట్లుగానే బహుశా వర్డింగ్స్ వచ్చి ఉంటాయి. మొదటి సారిగా స్పీకర్ లోక్‌సభ అన్నప్పుడు, అవతల నుంచి సభ్యులు లేచి చెప్పినప్పుడు నేను అనలేదు అన్నారు. ఆ రకంగా రాలేదు – కంపెనీ పేర్లు మాత్రం తీసుకు వచ్చాను అన్నారు. కానీ ఎందుకో మళ్లీ ప్రొవోక్ అయ్యి నేను అంటాను అని మళ్లీ అనడం అది సరయినదిగా కనిపించడం లేదు. మనం ఒక డెమక్రటిక్ సిస్టంలో ఇక్కడ రాష్ట్రానికి సంబంధించి ఈ హౌస్‌లో ఒక సభ్యునికి ఎవరికైనా సరే ఏ రకమైన ఇబ్బంది ఉన్నా మనం చాలా రూల్స్ ఇవి అన్ని పాటిస్తున్నాము. లోక్‌సభ స్పీకర్ గారి గురించి మనకు చెప్పేటప్పుడు వారి నేమ్ కోట్ చేసినప్పుడు తనంతట దాను రిస్ట్రెయింట్ అయి ఉంటే బాగుండేది. వారంతట వారు ఆ పదం తీసి వేసి మిగతా సబ్జెక్టులోకి పోతే హుందాగా ఉంటుంది అని రాజశేఖర రెడ్డి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:- వన్ పాయింటాఫ్ సబ్మిషన్.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, నాది ఒక చిన్న పాయింటాఫ్ సబ్మిషన్. నేను ఈ సభలో ఉన్న గౌరవ సభ్యులందరికీ కూడా నా పాయింటాఫ్ సబ్మిషన్ వినవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. నేను ఎవరి మీద ఏ రకమైన ఆరోపణ చేయదలచుకోలేదు. ఈసభలో జరుగుతున్న విషయాల పైన సభ్యులు అందరూ ఒకసారి ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది అని మనవి చేస్తున్నాను. 27 న గౌరవ ప్రతిపక్ష నాయకులు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి గారిపైన ఆరోపణ చేశారు. స్టేట్స్‌మెన్‌లో ఒక స్టేట్‌మెంట్ వచ్చింది.

SRI ASASUDDIN OWAISI: How it is relevant now?

శ్రీ కడియం శ్రీహరి:- ముఖ్యమంత్రి గారి పైన కొన్ని ఆరోపణలు స్టేట్స్‌మెన్ పేపర్ ఆధారంగా చేశారు. ఆరోపణలు చేసినప్పుడు మేము అందరమూ అడిగాము. ఇది accuracy కాని authenticity కాని ఏ రకంగా రెస్పాన్స్‌బిలిటీ తీసుకుంటారు అన్నప్పుడు 'Yes. I take the responsibility of the authenticity.' అని ప్రతిపక్ష నాయకులు 27 న ఈ సభలో చెప్పారు. స్టేట్స్‌మెన్‌లో కాని, టెలికామ్‌లో కాని వచ్చిన సమాచారం ఆధారంగా చేసుకుని ముఖ్యమంత్రి గారు ఒక లెటరు వ్రాశారు. దాని పైన స్టేట్స్‌మెన్ వారు వివరణ ఇచ్చారు. ఫస్ట్ మార్చిన వారు స్పష్టంగా అపాలజీ చెప్పారు.
మ. 12.10

ఒక్క విషయం తమ దృష్టికి తెస్తున్నాను. వై. యస్. రాజశేఖరరెడ్డిగారు 'Yes, I will take the responsibility of authenticity' అని ఆరోజు స్పష్టంగా చెప్పారు. రికార్డ్సులో వుంది, పరిశీలించండి. రెండు రకాలైన స్టేట్‌మెంట్స్ వారు యిచ్చారు. ఒకటి బ్యాంక్ రిజాయిండర్, రెండు ముఖ్యమంత్రిగారికి సంబంధించిన రిజాయిండర్. ముఖ్యమంత్రికి సంబంధించిన రిజాయిండర్‌లో our report was sourced to be the "Tehlka" and this was clearly stated in the story. We accept that this does not by itself guarantee the accuracy and we should have asked our correspondents. We appoligize for it. మేడం స్పీకర్, దయచేసి వినాలి. వారు చెప్పింది ఏమిటండీ? I have great respect for Mr. Naidu. అదే విధంగా యింకొక మాట చెప్పారు. The arguements over using the GTB and UTI bank as the Government Banks arise out of the request from the Government, Commercial Taxes Department in addition to the State Bank of Hyderabad. We accept that this was done in good faith and was an advantage to the Government.

(ఇంటరప్షన్స్)

ఈ రెండు స్టేట్‌మెంట్స్ యిచ్చారు. తమద్వారా ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఆరోజు వై.యస్. రాజశేఖరరెడ్డిగారు ఈ సోర్స్‌ను నమ్ముతున్నామని అన్నారు. ఆ సోర్స్ వారే 'మేము తప్పు చేశాము. అపాలజీస్ అడుగుతున్నాము' అని చెప్పారు. ఆసోర్స్ పైన ఆధారపడి ఆరోపణలు చేసినందుకు వారు సభకు అపాలజీ చెప్పవలసిన అవసరం వుంది.

(అధికార పార్టీ నుండి చప్పట్లు)

కారణం, సభ యొక్క అమూల్యమైన సమాయాన్ని వృథా చేస్తూ, సభను తప్పు దోవ పట్టించే విధంగా , రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అనవసరమైన ఆరోపణలు, నిరాధారమైన ఆరోపణలు స్పీకర్ పైన చేసినందుకు, వారు అపాలజీ చెప్పాలి. మనకు ట్రెడిషన్స్ కన్వెన్షన్స్ వున్నాయి. వారికి తెలుసు. నాకంటే ఎక్కువ రాజకీయ చరిత్ర వారికి వుంది. రాష్ట్ర ప్రజలకు వై.యస్. రాజశేఖరరెడ్డి అంటే ఏమిటో తెలుసు. అంతటి పెద్ద ఘనచరిత్ర రాజశేఖరరెడ్డికి వుంది. తాము సమకాలికులమని వారు చెప్పుకుంటూ వుంటారు. సమాకాలీకులలో ఆయన ముఖ్యమంత్రి అయినారే, నేను ముఖ్యమంత్రి కాలేకపోయానే అనే

నిరాశానిస్పృహలతో  ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారేమో నాకు అర్థం కావడంలేదు.  ఈనాడు తెలుగుదేశం పార్టీ ఈ దేశంలో ఒక దళితునికి సముచిత స్థానం కల్పించడానికి అవకాశం  కల్పించింది.

(అధికార పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

లోక్‌సభ  స్పీకర్ శ్రీ జి.యం .సి. బాలయోగి వున్నారు.  రాష్ట్ర శాసనసభలో స్పీకర్‌గా కూడా ఒక దళిత యువతికి అవకాశం కల్పించబడింది.   తెలుగుదేశం పార్టీ లోక్‌సభలో దళితునికి స్పీకర్‌గా అవకాశం యిచ్చింది.  ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాగా దళితుడిని చేసే అవకాశం  తెలుగుదేశం పార్టీ కలిగించింది.  మా నాయకుడు చంద్రబాబునాయుడు కల్పించారని తెలియజేస్తున్నాను.  ఈ రకంగా వరుసగా తప్పులు చేస్తూ  వస్తున్న రాజశేఖరరెడ్డిగారు ఈనాడు మరొకొ తప్పు చేశారు.  సబ్జెక్ట్ వేరు, 304 వేరు.  ట్రెడిషన్స్, కన్వెన్షన్స్ పక్కకు పెట్టి లోక్‌సభ స్పీకర్ పైన ఆరోపణలు చేయడానికి వారు ముందుకు వచ్చారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్  )

పైపెచ్చు ఆయన  అవలేదని ముందు, తరువాత యిప్పుడు అంటున్నాను అని చెప్పడంలో  వై. యస్. రాజశేఖర రెడ్డిగారి పరిపక్వత ఏమిటో వారి ఆలోచనా విధానం ఏమిటో నాకు అర్థం కావడంలేదు.  మీ ద్వారా వై.యస్. రాజశేఖరరెడ్డి గారిని ఒకటి అడుగుతున్నాను.   స్టేట్స్‌మెన్ పత్రిక యొక్క న్యూస్ ఆధారంగా  చేసిన స్టేట్‌మెంట్  వారు విత్‌డ్రా చేసుకుంటే హుందాగా వుంటుంది.  స్టేట్స్‌మెన్ పత్రిక వారు, 'Tehalka'  వారు తమ స్టేట్‌మెంట్స్ తప్పు అని ఒప్పుకున్నారు.  మీరు కూడా తప్పు అని ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.  లోక్‌సభ స్పీకర్ గారి పేరును ట్రెడిషన్స్‌కు విరుద్ధంగా ప్రస్తావించారు.  లోక్‌సభ స్పీకర్‌గారు చాలా హుందాగా ప్రవర్తిస్తూ మంచిపేరు తెచ్చుకుంటూ వుండగా అటువంటి వ్యక్తిని తప్పుపట్టారు.  దానికి కూడా క్షమాపణ చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

డా. పి. శంకరరావు: మాకు అవకాశం యివ్వండి.

( కాంగ్రెస్ సభ్యులు తమ సీట్లను వదలి ముందుకు వచ్చారు)

శ్రీ కడియం శ్రీహరి: మేడం స్పీకర్, ప్రతిపక్షనాయకుడు సమాధానం చెప్పకుండా దయచేసి సభను ముందుకు తీసుకుపోవద్దు.  ముందుగా వారు క్షమాపణ చెప్పాలి.  ఆయనతో క్షమాపణ చెప్పించండి.  అప్పుడే సభను ముందుకు తీసుకువెళ్లండి.  దయచేసి తమరు రూలింగ్ యివ్వండి.

డా . పి. శంకరరావు:అధ్యక్షా, మాకు అవకాశం యివ్వండి.

శ్రీ కడియం శ్రీహరి: దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడండి. You have to protect the rights of the Dalits. దయచేసి తమరు రూలింగ్ యివ్వండి.

MADAM SPEAKER:  I will decide it.

(INTERRUPTIONS)

No, I will not allow anybody.

(INTERRUPTIONS)

ఒకసారి రూలింగ్ రిజర్వ్ చేసిన తరువాత అవకాశం యివ్వను.

(కాంగ్రెస్ సభ్యులందరూ తమ తమ స్థానాలను వదలి ముందుకు వచ్చారు)

No, I will not allow anybody. I will reserve my ruling. ఇలా చేస్తే హౌస్‌ను ఎడ్జర్న్ చేసి పోతాను. నేను రూలింగ్ రిజర్వ్ చేశాను. రూలింగ్ యిస్తానన్నాను కదా.

(At this stage, Members belonged to the Indian National Congress rushed to the Hon'ble Speaker's podium)

(INTERRUPTIONS)

లోక్‌సభ స్పీకర్ పైన మాట్లాడినందుకు వారు చెప్పవలసింది వారు చెప్పారు. దానికి మీరు ఏమి చెబుతారండీ? సపోర్ట్ చేస్తారా?

(INTERRUPTIONS)

Please listen to me. Therefore, I have reserved my ruling.

(INTERRUPTIONS)

ఏమిటండీ పాయింట్ ఆఫ్ ఆర్డర్? సమర్థిస్తారా? సమర్థిస్తారా? సమర్థిస్తారా?

(INTERRUPTIONS)

I reserve my ruling.

( రాజశేఖర రెడ్డి క్షమాపణ చెప్పాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

మిమ్ములను ఎవరు కించపరిచారండీ? దేనికి కించపరచారు ఆయన? శ్రీహరి గారు మిమ్ములను కించపరచలేదు. ఆయన చెప్పింది ఏమంటే లోక్‌సభ స్పీకర్ గురించి చెప్పారు. మిమ్ములను కించపరచలేదు.

శ్రీ పై. రామకృష్ణుడు: వారు వెల్ లోకి రావడానికి నాకు అభ్యంతరం లేదు. వారు మాట్లాడతామంటే అభ్యంతరం లేదు. లోక్‌సభ స్పీకర్ మీద చేసిన ఆరోపణలకు రాజశేఖరరెడ్డి గారు క్షమాపణ చెప్పిన తరువాతే ఏ సబ్జెక్ట్ మీద అయినా మాట్లాడమనండి . మేము సమాధానం చెబుతాము. Our demand is that Dr. Y.S. Rajashekar Reddy should first of all

appologize for having referred to the name of Sri G.M.C. Balayogi, the Hon'ble Speaker of Lok Sabha, without which, I request the Hon'ble Speaker not to take up the other business of this august House.

(INTERRUPTIONS)

ముందు అపాలజీ చెప్పమనండి. తరువాత ఏ సబ్జెక్ట్ మాట్లాడినా అభ్యంతరం లేదు.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: No, I will not allow anybody.

మ.12.20

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు రాజశేఖర్‌రెడ్డి రాజీనామా చేయాలని నినాదాలిచ్చారు)

MADAM SPEAKER: I will not allow anybody.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ శాసనసభలో ......

(అంతరాయం)

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) : మాకు కూడ అవకాశం ఇవ్వండి.

(శ్రీ ఎం .మారెప్ప మరియు డా. జి.కుతూహలమ్మ పోడియం మెట్ల మీద కూర్చొన్నారు)

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : మేము కూడ దళితుల్ని ఛీఫ్ మినిస్టర్స్‌గా చేశాం, ఏఐసిసి ప్రెసిడెంట్‌గా చేశాం .

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఈ విధంగా వ్యవహరించడం మంచిది కాదు. ప్రజలందరూ వాచ్ చేస్తున్నారు. రోజు పోడియం దగ్గర కు రావడం మంచిది కాదు. హౌజ్‌లో బిజెపి, ఎం .ఐ.ఎం, సి.పి.ఐ (ఎం )పార్టీల ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. ఇందులో బి.జె..పి., సి.పి.ఐ.(ఎం ) జాతీయ పార్టీలు . రోజు రాజశేఖర్‌రెడ్డిగారు లేవనెత్తిన అంశం రేయిజ్ చేయాలనుకొంటే, వాళ్ల పార్టీ వాళ్లు పార్లమెంట్‌లో రేయిజ్ చేయాలి. దానికి చాల ఆల్టర్‌నేటివ్స్ ఉన్నాయి. ఇక్కడ కావాలని చెప్పి ఒక వ్యక్తిని అప్రదిష్టపాలు చేయడం కోసం అత్యున్నత స్థానాన్ని కించపరచడం కరెక్టు కాదు. నేను ఆల్ పార్టీస్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను. మీలో కూడ పెద్దలున్నారు, రీజనబుల్‌గా ఉండేవాళ్లు ఉన్నారు. ఇది మీకు సబబేనా, మంచిదేనా, ఇది మీకు హుందాగా ఉందా అని అడుగుతున్నాను. మీరందరూ సహకరించి, హౌజ్‌ను రన్ చేయాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : మాకు కూడ అవకాశం ఇవ్వండి మేము కూడ చెపుతాము.

MADAM SPEAKER: I will not allow anybody.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : పాయింట్ ఆఫ్ ఆర్డర్.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : లోక్‌సభ స్పీకర్‌పైన కామెంట్ చేయవలసి రావడం వల్లనే ఇదంతా వచ్చింది.ఏమి పద్ధతండీ? ఐ విల్ నాట్ అలౌ ఎనీబడీ . ఏమి చెపుతారండీ? వారి పేరు ఎందుకు చెప్పాలండీ .లోక్‌సభ స్పీకర్ గురించి మాట్లాడకూడదన్న అనే దాని మీదే వచ్చింది ఈ గొడవ అంతా.

(కాంగ్రెస్ పార్టీ సభ్యు ల నుండి అంతరాయం )

(At this stage, Sri Asaduddin Owaisi was leaving the House)

Mr. Asaduddin Owaisi, you cannot go like that.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఆర్థిక మంత్రిగారు మాట్లాడారు. మేము మాత్రం మాట్లాడకూడదా?

శ్రీ వై.రామకృష్ణుడు : వెల్ లో ఉన్న సభ్యులందరినీ దయచేసి కూర్చోమనండి. ఆ తరువాత వారిని అపాలజీ చెప్పమనండి. ఆ తరువాతే వారు ఏ సబ్జెక్టు మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. వాళ్లలో శంకర్‌రావుగారిని కానివ్వండి, రెడ్యానాయక్‌గారిని కానివ్వండి మాట్లాడమనండి. అయితే వారు మాట్లాడేముందు మాత్రం వారి లీడర్‌ను అపాలజీ చెప్పమనండి. ఆ తరువాత వేరే ఏ ప్రొసీడింగ్స్ నడిచినప్పటికీ మాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : లోక్‌సభ స్పీకర్ గురించి మాట్లాడవచ్చానండీ?లోక్‌సభ స్పీకర్ అంటే రెస్పెక్ట్ ఉండాలికదండీ . కూర్చోండి.

శ్రీ వనమా వేంకటేశ్వరరావు (కొత్తగూడెం) : పోయినసారి పి.వి.నరసింహారావుగారి గురించి మాట్లాడలేదా?

మేడమ్ స్పీకర్: లోక్‌సభ స్పీకర్, ప్రైమ్ మినిస్టర్ ఇద్దరూ ఒకటేనా?చెప్పండి. There is a plenty of difference between the Lok Sabha Speaker and the Prime Minister.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MADAM SPEAKER: No, I will not allow anybody. This is not correct.

(తీవ్ర అంతరాయం)

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 12.26 p.m. )

===

( సభ తిరిగి మధ్యాహ్నం గం.1.26 లకు సమావేశమైంది.)
(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– అధ్యక్షా, నేను సభలో ...

( 'అపాలజీ చెప్పాలి' అంటూ ట్రెజరీ బెంచీల నుంచి )

మేడమ్ స్పీకర్ః– కూర్చోండి. Let him speak.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– అధ్యక్షా, హౌను అడ్జర్న్ కాక ముందు కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ, ...

( అంతరాయం)

Unless the House is brought to order I will not be able to speak. Please bring the House to order.కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ ఈ సబ్జెక్టుకు సంబంధం లేకుండా 25వ తేదీన జరిగిన విషయం గురించి మాట్లాడేరు.

( అంతరాయం)

అధ్యక్షా, హౌను అడ్జర్న్ కాక ముందు కడియం శ్రీహరి గారు ....

( అంతరాయం)

హౌసును నడుపుకోవలసిన బాధ్యత మీకుంది. రామకృష్ణుడు గారూ, మీరు చేపట్టండి. 25వ తేదీన హౌసులో వచ్చిన విషయం గురించి మాట్లాడుతూ 'స్టేట్స్‌మన్' అపాలజీ చెప్పిందని చెప్పారు. 'స్టేట్స్‌మన్ ' చెప్పింది, 'Our report was source to Tehelca dot com and this was clearly said in the story. We accept that this, by itself, does not guarantee accuracy and we should have asked our Correspondent for his comments.' They only apologised for not having asked their Correspondent for his comments. స్టేట్స్‌మన్ అపాలజీ చెప్పలేదన్న విషయాన్ని మనవి చేస్తూ అధ్యక్షా, దానితోబాటు టెహెల్కా డాట్ కామ్ సి.ఎం. గారిచ్చిన రిబట్టల్ ప్రకటించిందన్నారు.

మ 1 . 30

టెహెలా డాట్‌కాం, చీఫ్ మినిస్టరుగారు ఇచ్చిన రెబెటల్ కూడా ప్రకటించింది అన్నారు . చీఫ్‌మినిస్టరుగారు ఇచ్చిన రెబిటల్ ప్రకటించడం కూడా జర్నలిస్ట్‌కు నార్మల్, ఇందులో ఏమాత్రం తప్పలేదు . ఎవరయినా ప్రకటించుతారు . ఒక ఆర్టికల్ ఒకరిమీద వచ్చినపుడు ఈవిధంగా కాదని రెబటల్ ప్రకటించడం అనేది నార్మల్ . There is noting wrong about it.

( అంతరాయం )

శ్రీ యై. రామకృష్ణుడు : అధ్యక్షా, మేము అపాలజీ చెప్పమన్నది ప్రత్యేకంగా నేనుగానీ, అశోక గజపతి రాజుగారు కానీ డిమాండ్ చేసేది ఒకటే . అపాలజీ చెప్పమన్నది ఏదయితే లోకసభ స్పీకర్‌గారిని రిఫర్‌చేస్తూ, లోకసభ స్పీకర్‌గారి మీద ఎలిగేషన్ పెట్టారో దానిమీద అపాలజీ చెప్పిన తరువాత సబ్జక్టుకు వెళ్లమని చెప్పడం జరిగింది . స్టేట్స్‌మెన్ గురించి అపాలజీ చెప్పడం , చెప్పకపోవడం అనేది వేరే విషయం . లోకసభ స్పీకర్‌గారి మీద మాట్లాడినదానికి అపాలజీ చెప్పిన తరువాత వేరే సబ్జక్టుకు వెళ్లాలి అధ్యక్షా .

( అధికారపక్ష గౌరవసభ్యులు లేచి నిలబడ్డారు ' వియ్ వాంట్‌అపాలజీ ' అని నినాదాలు)

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులందరూ తమస్థానాల నుండి లేచి ' వియ్ వాంట్ జస్టిస్ ' అని నినాదాలు చేయసాగారు)

డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డి : అది కాదమ్మా, బిఏసిలో ఒప్పుకుని వచ్చారు యనమల రామకృష్ణుడు గారు . వారు వారి సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతే మేము చేయగలిగింది ఏమీ లేదు . దయచేసి గమనించాలని కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ హౌస్ సక్రమంగా నడపవలసిన బాధ్యత అధికార పక్షానిదే అని అనడం జరిగింది . కొంచెం వాళ్లు తెలుసుకోవలసిన అవసరం ఉంది . కడియం శ్రీహరిగారు చెప్పిన విషయం .....

(అంతరాయం )

( అధికారపక్ష సభ్యులు నుంచి ' వియ్‌వాంట్ అపాలజీ ' అని నినాదాలు)

శ్రీ యై రామకృష్ణుడు : మేము అపాలజీ చెప్పమన్న సబ్జక్టు వేరే ఉంది . గౌరవసభ్యులు మాట్లాడే సబ్జక్టు వేరు . అపాలజీ చెప్పమన్న విషయం ఏదయితే లోకసభ స్పీకర్ మీద వ్యాఖ్య చేశారో దాని గురించి అపాలజీ చెప్పమని కోరడం జరిగింది . అపాలజీ చెప్పిన తరువాత ఏది కావాలంటే అది మాట్లాడమనండి . వారు మాట్లాడినా, శంకర రావుగారు మాట్లాడినా మేము సిద్ధంగా వున్నాము . లోకసభ స్పీకర్‌గారి మీద కామెంట్ చేయడం మంచిది కాదనే ఉద్దేశ్యంతో ముందు అపాలజీ చెబితే మనం హౌస్‌ను రన్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది . మా సభ్యులను ఎలా కంట్రోల్ చేసుకోవాలో మాకు తెలుసు . మేము కంట్రోల్‌లోనే వుంటాము, మా సభ్యులు కంట్రోల్‌లోనే వుంటారు . మీరు కంట్రోల్ లేకుండా వెళ్లడం వలననే ఈ పరిస్థితి ఏర్పడింది .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : నేను లోకసభ స్పీకర్ గురించి మాట్లాడిన విషయం గురించి అపాలజీ చెప్పమని అడగడం జరిగింది . అంతకుముందు మైసూరా రెడ్డిగారు పేజి నెం 918 లో ఒక పేరాగ్రాఫ్ చదివితే, 917 లో ఆఖరుపేరా యనమల రామకృష్ణుడుగారు చదివారు నేనయితే పూర్తిగా చదువుతాను . 9172వ పేరాగ్రాఫ్ నుండి 918 మొదటి పేరాగ్రాఫ్ వరకు పూర్తిగా చదువుతాను . పూర్తిగా చదివిన తరువాత మీ వి జ్ఞతకే వదిలివేస్తున్నాను నన్ను ఏమి చేయమంటారో .

( అంతరాయం )

You please bring the House to order. I read Kaul and Shakdhar.

మేడమ్ స్పీకర్ : రాజశేఖర రెడ్డిగారూ, ముందు వినండి Please resume your seats.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : పాయింటాఫ్ సజెషన్ మేడమ్ . తమరు రూలింగ్ ఇవ్వండి .

మేడమ్ స్పీకర్ : నేను రూలింగ్ ఇస్తున్నానని చెప్పిన తరువాతనే సభ్యులు పోడియం దగ్గరకు రావడం జరిగింది . ఆ తరువాత నేను హౌస్ ఎడ్జర్న్ చేశాను . నేను రూలింగ్ ఇస్తానని చెప్పిన తరువాతనే ప్రారంభం అయింది . ఇట్లా అయితే ఎట్లాగండీ ? అందరూ సహకరించండి . వినండి .

శ్రీ డి నాగేందర్ : పాయింటాఫ్ సబ్మిషన్ మేడమ్

మేడమ్ స్పీకర్ : రాజశేఖర రెడ్డిగారూ, I will not allow anybody.

( అంతరాయం )

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am submiting to you. My submission is very simple. It is the responsibility of all of us to honour the Chair. It is the responsibility of all of us to honour the sovereignty of other House. We do not trade charges on each other. Unfortunately, in the heat of the moment something has happened and apology has been demanded. We need not stand on prestige. That apology can be given in the house and normalcy restored and any other business can be taken up in the House.

SRI D. NAGENDER: Madam, Point of Submission.

MADAM SPEAKER: What is your point of submission?

శ్రీ డి నాగేందర్ : మేడమ్ స్పీకర్, మేము ఇదే సభలో 10వ శాసనసభలో గానీ , 11వ శాసనసభలో గానీ ఒకటి రిక్వెస్ట్ చేస్తున్నాము . మేము కోరేది ఒకటే . ఫైనాన్స్ మినిస్టరుగారు ఏదయితే చెబుతున్నారో బిఏసి మీటింగ్‌లో క్యాటగరికల్‌గా చెప్పారు . లీడరాఫ్ అపోజిషన్‌కు అవకాశం ఇస్తామని అ న్నారు . Let him express whatever he wants about the conversation that took place in the House. This is unfair. I am very sorry to say that this is very unfair.

( అంతరాయం )

వారు స్పీకర్‌గా వున్నప్పుడు ఇదే హౌస్‌లో చాలాసార్లు ప్రధానమంత్రి గారి గురించి, ఎన్ జనార్ధన రెడ్డిగారి గురించి రెయిజ్ చేసినప్పుడు ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు . Nobody has asked about aplogy. Now, how can they ask our leader to offer apology?

మ.1.40

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, బి.ఎ.సి.లో మాట్లాడినటువంటి విషయాలను మళ్లీ శాసన సభలోకి తీసుకొచ్చి స్పీకరు గారు ఇట్లాగే ఒప్పుకునర్నారని చెప్పడం సమంజసం కాదు. స్పీకర్ గారికి వారు చెప్పింది, మేము ఈ విధంగా చెబుతున్నామని మీకే ఒదిలేసారు. అట్లాగే మా డిమాండ్‌ను మీకు ఒదిలేసాము. అప్పుడు హౌజ్ నడుస్తుంది. దానిని వక్రీకరించి చెప్పడం సమంజసం కాదు. రెండవది, నా టైమ్‌లో వారు అటువంటివి రెయిజ్ చేస్తే కూడా నేను క్లియర్‌కట్‌గా రూలింగ్ ఇవ్వడం జరిగింది. నాన్ మెంబర్స్ గురించి ఎవరూ ఎలిగేషన్ చేయడానికి వీలు లేదని చెప్పడం జరిగింది, ఆ విధంగా రూలింగ్ కూడా ఇచ్చాము. అది రికార్డులలో వుంది, కావాలంటే మెంబర్స్ చూడవచ్చు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MADAM SPEAKER: That is the reason why I wanted to give ruling. నేను రూలింగ్ ఇద్దామనుకుంటుంటే, సభ్యులందరూ పోడియం వద్దకు రావడంవల్ల నేను హౌజ్‌ను ఎడ్జర్న్ చేయవలసి వచ్చింది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, పోయిన అసెంబ్లీలో పి.వి.నరసింహారావు గారు ప్రధానమంత్రిగా వుండగా, పి.వి.నరసింహారావు గారిని, లేకపోతే, రాజీవ్ గాంధీ గారిని, లేకపోతే ఇందిరాగాంధీ గారిని గురించి గౌరవ సభ్యులు మాట్లాడినపుడు ..........

(కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MADAM SPEAKER: No. I am not allowing it. This is not correct.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

ప్లీజ్, కూర్చోండి. ఇది మంచి పద్ధతి కాదు. సబ్జక్ట్‌లోకి వెళ్లకుండా ఏమిటండీ ఇది? ఇదేమి పద్ధతి? మీరు ఇట్లా మాట్లాడితే ఎట్లా? ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడితే ఎట్లా? ఏదో ఒక అండర్‌స్టాండింగ్‌కు రావాలి. This is not correct.

(కాంగ్రెస్ సభ్యులు తమ స్థానాలలో లేచి 'వుయ్ వాంట్ జస్టిస్' అని, తెలుగుదేశం సభ్యులు 'దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి', 'వై.ఎస్.రాజశేఖర రెడ్డి అపాలజీ చెప్పాలి' అని నినాదాలు చేసారు. '1989-94 మధ్య కాలంలో రికార్డులను పరిశీలించాలి' అని వ్రాసిన 'ప్లే కార్డ్'లను కాంగ్రెస్ సభ్యులు ప్రదర్శించారు)

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 1.44 P.M to meet again at 8.30 A.M.on Saturday, the 3rd March, 2001.)

====